గురువులు

జీవిత చరిత్ర

నవయోగులు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు,కనుక వారిని సంప్రదించగలరు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

నవగ్రహదోషనివారణార్థం దర్శించవలసిన

నవయోగులు

(ప్రతి ఒక్కరు దర్శించదగిన వారు)

రచయిత, సంకలనకర్త

ద్విశతాధిక గ్రంథ సంకలనకర్త,జ్యోతిషశిరోమణి :

డా॥ ఆదిపూడి వేంకట-శివ సాయిరామ్

B.Sc.,L.L.B, M.A.(jyothisham) M.Sc., (Psychology)

గుంటూరు



ప్రకాశకులు : ఫోన్ : 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101

కాపీరైట్ 2012 వెల : 100-00

ఇ-బుక్స్ కై వీక్షించండి...

www. mohanpublications.com

నవయోగుల పుణ్య క్షేత్రములు

(నవగ్రహదోష నివారణార్థం దర్శించవలసిన పుణ్యధామములు)

రచన, సంకలన కర్త :

డా॥ ఆదిపూడి వేంకట శివసాయిరామ్

B.Sc.,L.L.B, M.A.(jyothisham), M.Sc., (Psychology)

4-7-84, కొరిటెపాడు, గుంటూరు - 7

ఫోన్ : (0863) 2353321

సెల్ : 9440262421 (6 P.M. to 8 P.M.)

Email: saijyothishavani@gmail.com

Face book : venkatasivasairamadipudi

రచనా సహకారం :

శ్రీమతి ఉప్పలూరి మణిరాఘువేంద్ర, హైదరాబాద్

ప్రకాశకులు

మోహన్ పబ్లికేషన్స్

కోట గుమ్మం - రాజమండ్రి - 533 101

ఉచిత ఇ-బుక్స్ కై వీక్షించండి...

www. mohanpublications.com

e-mail : mohanpublications@gmail.com

ఈ పుస్తకము విడుదల కాగానే దీనిని అనుసరించి అనేక గ్రంథములు రాగలవు దయచేసి ఈ విషయమును గమనించి సహకరించగలరు.

ఈ పుస్తకము ఎక్కువ కాపీలు కావలసినవారు ప్రకాశకులను సంప్రదించ గలరు.

అంకితం



కడపజిల్లా కందిమల్లయ్య పల్లెలో కొలువైయున్న జగద్గురు
శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామివారికి
ఈ గ్రంథమును అంకితము యిస్తూ...

EVERY ONE HAS A REASON TO READ
FROM UN REAL TO REALITY
FROM DARKNESS TO LIGHT
FROM DEATH TO IMMORATLITY

బ్రహ్మం గారి మఠం దర్శించండి సకల అభీష్టాలు
తీరుటయేగాక మోక్షప్రాప్తి పొందుతారు.

రచయిత
డా॥ ఆదిపూడి వెంకట శివసాయిరామ్
(లేఖికా చైతన్య)

భక్తి కెరటం - ఆధ్యాత్మిక సాగరం - దైవకటాక్షం - ముక్తి తీరం
ఆదిపూడి వారి పుస్తకాలు
చదవండి ! చదివించండి !!

కృతజ్ఞతాభి వందనములు



నా జననీ జనకులు గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావు మహరాజ్, శ్రీమతి దుర్గాంబ గార్లకు.

1. నాలో ఆధ్యాత్మిక సంపదను పెంపొందిస్తున్న నా ఇష్టదైవమైన సమర్థ సద్గురు సాయినాథ్ మహరాజ్‌కు....
2. అనుక్షణం నా వెంట నడుస్తూ, నన్ను నా రచనలను ప్రోత్సహిస్తున్న ప్రాణ స్నేహితులకు, సన్నిహితులకు, సహచరులకు, నా కుటుంబ సభ్యులకు....
3. ఇంతకు ముందు ఈ పుస్తకములు నిత్యపూజలు, స్తోత్రములు గ్రంథములకు విజయం చేకూర్చిన పాఠకులకు...
4. శ్రీగణేశారాధన,నవగ్రహారాధన,శివారాధన ,సుబ్రహ్మణ్యారాధన, హనుమదారాధన, శ్రీసాయిఆరాధన,శ్రీలక్ష్మీఆరాధన, నిత్యజీవితములోరుద్రాక్షలు,నిత్యజీవితములో నవగ్రహాలు, నిత్యజీవితములో సాలగ్రామములు, నిత్యజీవితములో నవర్నాతలు, నవగ్రహరెమిడీస్,నవగ్రహదర్శనమ్,గ్రంథములకు అత్యంత విజయాన్ని చేకూర్చిన పాఠకులకు

కృతజ్ఞతాభివందనములతో.....

డా॥ ఆదిపూడి వేంకట శివసాయిరామ్

ఈ గ్రంథంపై తమ అమూల్య అభిప్రాయములు కార్డు ద్వారా వ్రాసి పంప ప్రార్థన

డా॥ ఆదిపూడి వేంకట శివసాయిరామ్
4-7-84, కొరిటెపాడు, గుంటూరు - 7
ఫోన్ : (0863) 2353321 సెల్ : 9440262421


బహూకరణ



శ్రీమతి / శ్రీ ....గారికి

...............సందర్భముగా నవయోగులు అను ఈ పుస్తక రత్నమును బహూకరించడ మైనది.

తేది : .... సంతకం



మా మనవి

ఇది వరకు మేము ప్రచురించిన

శ్రీ గణేశారాధన, నవగ్రహారాధన, శివారాధన, శ్రీలలితారాధన, శ్రీదేవీ ఆరాధన, సుబ్రహ్మణ్యారాధన, హనుమదారాధన, శ్రీసాయిఆరాధన, శ్రీలక్ష్మీ ఆరాధన, నిత్యజీవితములో రుద్రాక్షలు, నిత్యజీవితములో నవగ్రహాలు, నిత్యజీవితములో సాలగ్రహములు, నిత్యజీవితములో నవరత్నాలు, నవగ్రహరెమిడీస్, నవగ్రహ వైభవము, నవగ్రహదర్శనమ్, శ్రీదేవీలీలామృతం

అత్యద్భుతముగా ప్రశంసలు అందుకున్నవి అందుచే


డా॥ ఆదిపూడి వేంకట శివసాయిరామ్ వారిచే

నవ యోగులు

అనే పుస్తక రాజమును కావున ప్రతి ఒక్కరు ఇది చదువదగినది. చదవటానికి ఇచ్చినచో మళ్ళీ ఈ పుస్తకము తిరిగి మీ వద్దకు, రాదు అంతటి అమూల్య గ్రంథము.

MOHAN + ADIPUDI

మా అక్షరం మీ ఆధ్యాత్మికం



స్థాపితం : 1985 (ఏమీ నిన్నుపేక్షింతునా?)

ఓమ్ శ్రీ సాయిరామ్

శ్రీ సాయిబాబా తత్త్వ ప్రచార మాసపత్రిక

డోర్‌నెం. 4-7-84, కొరిటెపాడు, గుంటూరు-522 007

స్థాపితం : 1985
ఓమ్ శ్రీ సాయిరామ్
(ఏమీ నిన్నుపేక్షింతునా?)
శ్రీ సాయిబాబా తత్త్వప్రచార మాసపత్రిక
వ్యవస్థాపకులు :
గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావుమహరాజ్‌గారు
గౌరవ సంపాదకులు :
శ్రీమతి ఆదిపూడి దుర్గాంబ మోహనరావు (గురుపత్ని)
ఉపసంపాదకులు :
శ్రీ ఆదిపూడి ద్వారక శ్రీసాయికృష్ణ, విశాఖ
కార్యదర్శి :
కె. రామకోటేశ్వరరావు

సంవత్సర చందా :	100/-
మూడు సంవత్సరాల చందా :	250 /-
జీవితచందా :	1000/-
(రెండు గ్రంథములు అందించబడును)	
పోషకులు :	1,116/-
(2 జాతకములు పరిశీలించబడుతుంది)	
(నాలుగు గ్రంథములు అందించబడును)	
రాజపోషకులు :	2,116/-
(4 జాతక చక్రములు పరిశీలించబడును)	
(ఆరు గ్రంథములు అందించబడును)	
మహారాజ పోషకులు :	3,116/-
(6 జాతకములు పరిశీలించబడును)	
(ఎనిమిది గ్రంథములు అందించబడును.)	

రచయితల భావములకు పత్రిక బాధ్యత వహించదు
రచనలు, వ్యాఖ్యాలు, పత్రిక అడ్రసుకు పంపండి.

మీ చందాలు, ఎమ్.ఓ. ద్వారా గాని డి.డి.ద్వారాగాని చెక్కు ద్వారాగాని ఆంధ్రాబ్యాంకు అకౌంట్ ద్వారా గాని ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

ఓమ్ శ్రీసాయిరామ్ (ఏమినిన్నుపేక్షింతునా?)
శ్రీసాయిబాబా తత్త్వప్రచార మాసపత్రిక
డోర్‌నెం.4-7-84, 9వ వీధి, కోదండరామాలయం వీధి,
గాంధీబొమ్మ బజారు, కొరిటెపాడు, గుంటూరు -7.

- క్రొత్తగా చందా చేరేవారి క్రొత్తచందా దారుడు అని వ్రాసి పంపవలెను.
- పాత చందా దారులు తమ చందా నెంబరు వేసి చందా పైకము పంపగలరు.
- మాసపత్రిక ప్రతినెల 1వ తేదిగాని 5వ తేదిగాని పోస్టు చేయబడును.
- పత్రిక సకాలములో చేరనిచో పత్రిక కార్యాల యము అడ్రసుకు కార్డు ద్వారా తెలియపరచ గలరు.
- మీ ఇంటి చిరునామా మారినచో వెంటనే పోస్టు కార్డు ద్వారా తెలుపగలరు.

మీ చిరునామాతో కార్యాలయము అడ్రసుకు
ఒక పోస్టుకార్డు వ్రాసిన వారికి
ఓమ్ శ్రీసాయిరామ్ మాసపత్రిక
ఒక నెల కాపీని ఉచితముగా పంపగలవారము

మన మాసపత్రిక ఓం సాయిరామ్ పేరుమీద
ఆంధ్రాబ్యాంకు (0442) పట్నం బజారు బ్రాంచి
గుంటూరు-3, నందు అకౌంటు కలదు.
కరెంటు అకౌంటు నెంబరు /-
0442 111 00 000 609
కావున చందాదారులు చందా పైకము
బ్యాంకు అకౌంటు నందు వేసి కౌంటర్ఫైలుతో మీ
అడ్రసుతో పంపగలరు.

శ్రీ సాయి భక్తులు గురు దక్షిణ పంపగలరు.
గత 25 సం॥ నడుస్తున్న పత్రికకు ఇప్పటికీ ఆర్థిక స్తోమత లేదు. ప్రతినెల ఒక గండము ఈ పత్రిక బాబా నడిపిస్తున్న కార్యము. ఆయనదే భారం, ప్రతినెల పత్రిక ఖచ్చితముగా సరైన సమయములో విడుదల కావాలి. మీరు ఎన్నో దర్మకార్యములు చేసి ఉంటారు. కావున చందాదారులు (చిన్నమొత్తము) చందా పైకము శ్రీ సాయిబాబాకు గురు దక్షిణగా పంపగలరు.
శ్రీసాయి ఆశీస్సులు, అనుగ్రహము పొందగలరు.

"సాయి ద్వారకా"

ద్వారకామాయి సాయి మందిరము

(రెమిడిస్ టెంపుల్)

భవానీపురం, కోరుకొండ రోడ్డు, శానిటోరియం వెనుక, రాజమండ్రి.

ఆంధ్రప్రదేశ్‌లో మరెక్కడా లేని విధముగా మన సమస్యలను నేరుగా శ్రీ సాయిబాబా చెవిలో చెప్పకునే సదావకాశం కలిగిన మందిరము. ఈ ద్వారకా మాయి సాయిమందిరము. "సాయి ద్వారక రెమిడిస్ టెంపుల్" అనగా పాప పరిహార ప్రార్థనా మందిరము. సద్గురు శ్రీ సాయి ద్వారకామాయి విగ్రహము పాదములు మూడుసార్లు వత్తి చేతులు నిమిరి మీ సమస్యలను కుడిచెవిలో విన్నవించుకొని 108మార్లు "ఓమ్ శ్రీసాయిరామ్" నామము స్మరించాలి. మరియు శ్రీ సాయిబాబాకు గురుదక్షిణగా రూ. 11-00 (పదకొండు రూపా యలు) హుండీలో సమర్పించగలరు. ఇంతకు ముందు చాలా మంది శ్రీ సాయి భక్తులు తమ తమ సమస్యలు విన్నవించుకొని సమస్య నివారణ జరిగిన వారు ఉన్నారు. కావున మీ మీ సమస్యలు స్వయముగా బాబా వారికి విన్నవిచుకొని సత్ఫలితములు పొందగలరు.

దాతలారా స్పందించండి చేయూత నివ్వండి...

శ్రీ సాయినాథునికి స్వయముగా గురుదక్షిణ సమర్పించండి, మీ జీవితములో సమస్యలు అధిగమించండి. శ్రీ సాయినాథుడు షిరిడిలోనే కాదు అన్నిచోట్ల ఉన్నారు. కావున శ్రీ సాయి భక్తులు ముందుకు వచ్చి మీకు తోచినంత ధన రూపమున సమర్పించి శ్రీ సాయినాథుని ఆశీస్సులు పొంద గలరు. ఇక్కడ సూచించిన బ్యాంకు నందు అకౌంటులో నగు రూప ముగా జమచేసిన యెడల మీ సేవలు పరిపూర్ణముగా వినియోగించ బడును.

ఓం శ్రీ సాయిరామ్ ఆధ్యాత్మిక చైతన్య కేంద్ర ట్రస్ట్,
రాజమండ్రి, పేరుమీద S.B.A/c. Account No. 10487706142
స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఎ.పి.పి. మిల్స్ బ్రాంచి,
మల్లయ్యపేట, రాజమండ్రి.
సెల్ : 9490132868

ముందుమాట

ఒక్కొక్క ఆరాధన గ్రంథములు విడుదల సందర్భములో ఎంతో మంది పాఠకుల నుండి మంచి ప్రోత్సాహము లభిస్తున్నది. ఈ క్రమములో అన్నివిషయములు కలిపి నవయోగుల మీద ఒక రచన చేయమని పాఠకులు ప్రోత్సాహించి సహకారములు అందించినారు. సుమారు 1సం॥క్రితం ప్రారంభించిన ఈ గ్రంథము పూర్తి చేయుటకు చాలా సమయము వెచ్చించి యున్నాము. నవయోగుల మీద చేయబడిన ఏకైక గ్రంథము. ఇది ఒక అపూర్వ గ్రంథము, ఈ గ్రంథములో అనేక విషయములు, నవయోగుల విశేషములు కలవు . కావున పాఠకులకు ఈ గ్రంథమునకు పరిపూర్ణముగా విజయము చేకూరుస్తారని ఆశిస్తూ

డా॥ ఆదిపూడి

మీ అభిప్రాయములు తెలియజేయగలరు

నవయోగులు గ్రంథమునకు పరిశీలించిన గ్రంథములు

1. ఆంధ్రయోగులు - ఆచార్య బి.రామరాజు(7భాగములు)
2. మంత్రాలయం - శ్రీ పాతూరి సీతారామాంజనేయులు
3. అదోని తిక్కలక్ష్మమ్మ - విద్వాన్ కె.ఎమ్.కరిబసవశాస్త్రులు
4. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-
   1. సంపూర్ణ చరిత్ర - జవంగుల నాగభూషణదాసు
   2. తెలుగు యోగులు - మేడపాటి వెంకటరెడ్డి
   3. స్వామి శ్రీ వీరబ్రహ్మేంద్ర - వి.వి.ఎల్.నరసింహరావు
5. సొరకాయల స్వామి - బి.రామరాజు & బి.రుక్మిణి
6. మిట్టపాళెం నారాయణస్వామి - తెల్లాకుల వేంకటేశ్వరగుప్త
7. గొలగమూడి వెంకయ్యస్వామి :-
   రచన - ఆచార్య ఎక్కిరాల భరద్వాజ
   సేకరణ - పెసల సుబ్బారామయ్య
   అవధూతలీల - పెసల సుబ్బారామయ్య
   చరిత్ర - యాకాని వెంకట్రావు
8. అవధూత కాశిరెడ్డి నాయన :-
   చరిత్ర - పోలు సుబ్బారెడ్డి అయ్యవారు పల్లె
   ముఖాముఖి - పి.చంద్రశేఖరరెడ్డి
9. పాకలపాటి గురువులు - ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ
   - శ్రీ పి.ఎస్.ఎస్.వర్మ
   - వై.వి.రమణ
   - చినబాబు
10. మొగిలిచెర్ల దత్తాత్రేయ స్వామి :-
   చరిత్ర - శ్రీమతి పవని నిర్మల ప్రభావతి
   నవమముద్రణ - శ్రీ పవని శ్రీధరరావు
11. కందిమల్లయ్యపల్లె ఈశ్వరమ్మగారు :
   1. శ్రీ బ్రహ్మంగారి సంతాన చరిత్రము-చాటకొండ సుబ్బయ్య
   2. వార్త దినపత్రిక - కడప ఎడిషన్
      ఎం. రామచంద్ర 13-12-1999
   3. విజ్ఞానసర్వస్వము - కొండూరు వీరరాఘవాచార్యులు
      తెలుగు సంస్కృతి 2వ సంపుటం 1988
12. నారాయణవరం మంగమ్మగారు
   సొరకాయస్వామి చరిత్ర - బి.రామరాజు, బి. రుక్మిణి
   వీరందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.18

====================

నవ యోగుల విషయ సూచిక

====================

ముందుమాట

ఆంధ్రదేశములో ఎంతోమంది యోగులు, అవధూతలు, మహాత్ములు, భక్తులు ఉన్నారు. వాటినన్నటిని ఏడు గ్రంథములలో క్రోడీకరించి ఆచార్య బి. రామరాజు చిక్కడపల్లి హైదరాబాదు వాస్తవ్యులు ఆంధ్రయోగులు అను పేరుతో ఏడు భాగములు అందించియున్నారు. ప్రతి ఒక్కరు చదవదగినవి. ఆంధ్రదేశములో ఎన్నో పుణ్యక్షేత్రములు ఉన్నాయి. ఈ గ్రంథములో ప్రస్తావించబడిన యోగుల మందిరములు పుణ్యక్షేత్రములుగా కీర్తించబడుచున్నవి. ఈ తొమ్మిది యోగుల పుణ్య క్షేత్రములు నేను దర్శించియున్నాను. ప్రతి క్షేత్రములో ఒక్కొక్క అనుభూతి కలిగినది. ఈ యోగుల సమాధి మందిరములు పుణ్యక్షేత్రములుగా రూపొంది భక్తుల కోర్కెలు నెరవేర్చుచున్నారు. ఈ యోగులయొక్క మందిరములు పుణ్య క్షేత్రములువలె భక్తులను ఎంతో మార్గదర్శనము చేయుచూ వారి వారి జీవితములను చరితార్థము చేయుచున్నవి. ఈ నవయోగుల చరిత్రలతో పాటు నారాయణ వనం మంగమ్మగారు సోరకాయల స్వామివారి సమాధి ప్రక్కనే ఉన్న సమాధి మరియు కందిమల్లయ్యపల్లె ఈశ్వరమ్మగార్ల చరిత్ర కూడ చేర్చుట జరిగినది, బ్రహ్మంగారి మఠం ప్రక్కనే ఈశ్వరమ్మగారి మఠం ఉన్నది.

ఈ నవయోగుల క్షేత్రముల దర్శనము చేసిన తరువాత నవగ్రహదోష నివారణార్థం కలుగుతుంది అను అనుభూతి కలిగినది. ముఖ్యముగా కాశిరెడ్డి నాయన అవధూత జ్యోతిపుణ్యక్షేత్రములో అన్నదానము నిరంతరముగా జరుగుతూ ఉంటుంది. కావున జ్యోతి క్షేత్రము చంద్రగ్రహ అనుగ్రహమునకు దర్శించగలరు. అలానే మాలకొండ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రము ప్రక్కనే మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి వారు ఉన్నారు. సామాన్యముగా దశావతారములలో కుజగ్రహమునకు నరసింహస్వామి అధిదేవత ఆరాధిస్తారు. కావున మొగిలిచర్ల దత్తాత్రేయస్వామిని కుజగ్రహ అనుగ్రహమునకు దర్శించగలరు.

తరువాత హనుమంతుడిని ఆరాధిస్తున్న శ్రీ మంత్రాలయ రాఘవేంద్ర స్వామి వారిని మొదటగా సూర్యగ్రహ అనుగ్రహమునకు ఆరాధించగలరు. తరువాత నాగ యజ్ఞముచేసి సర్ప స్తంభము స్థాపించిన మిట్టపాలెం నారాయణస్వామి వారిని రాహుగ్రహ దోషనివారణ కొరకు మరియకు సర్పగ్రహశాంతికి దర్శించగలరు. తరువాత ముఖ్యముగా అడవులలో తిరిగి గిరిజనులను ఉద్ధరించి ఎన్నో ఆలయములు కట్టించిన శ్రీ పాకలపాటి గురువుగారు బుధగ్రహ అనుగ్రహమునకు దర్శించ గలరు. జరగబోయే భవిష్యత్తు కాలజ్ఞానము అందించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారు గురుగ్రహ అనుగ్రహమునకు దర్శించాలి. స్త్రీలయొక్క ఔన్నత్యమును లోకానికి చాటిచెప్పిన ఆధోని తిక్క లక్ష్మమ్మ అమ్మవారు శుక్రగ్రహ శాంతి కొరకు దర్శించగలరు. శనిగ్రహ దోషనివారణ కొరకు నారాయణ వనంలోని కళ్యాణవేంకటేశ్వరస్వామి ఎదురుగా ఉన్న శ్రీ సోరకాయల స్వామివారిని దర్శించ గలరు. ఎల్లప్పుడూ వేదాంతము మాట్లాడే శ్రీ వెంకయ్యస్వామివారు కేతుగ్రహ దోష నివారణకు దర్శించ గలరు. ఇవి అన్నియు నాకు కలిగిన అనుభూతులు మహాత్మ్యములు చదివినవి ప్రస్తావించబడినవి, అనుభవించినవి క్రోడీకరించి ఈ విధముగా నవగ్రహ దోష నివారణార్థముతో రూపకల్పన చేయాలని ఆలోచన చేయుట జరిగినది. ఒక్కసారి నవయోగుల క్షేత్రములను దర్శిచండి. మీ జీవితములో అనేక శుభాలు జరుగుతాయి. ఇంతవరకు నవగ్రహ దోషనివారణకు అనేక దేవీ దేవత పుణ్యక్షేత్రములచే సూచించుట జరిగినది. మొట్ట మొదటి సారిగా నవ యోగుల పుణ్యక్షేత్రాల మందిరములను నవగ్రహదోషనివారణార్థం సూచించుట జరిగినది. (ఇదికేవలము నాఅభిప్రాయం మాత్రమే.)

- ఆదిపూడి

అవధూతల, మహాత్ముల జయంతి, ఆరాధనల వివరములు, తేదీల ప్రకారము

జనవరి

8 కంచి పరమాచార్య చంద్రశేఖర సరస్వతి స్వామిఆరాధన
12 శ్రీ స్వామి వివేకానందజయంతి
15 శ్రీ పిచ్చమ్మ నాయన ఆరాధన (జ్యోతి)
15 **శ్రీ కాశిరెడ్డి నాయన జయంతి** (జ్యోతిక్షేత్రం)
22 శ్రీ కొత్తలంక బాబా ఆరాధన
27 శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా జయంతి (నాగపూర్)

ఫిబ్రవరి

9 శ్రీ దొంతులమ్మ ఆరాధన(బందరు)
9 శ్రీ మాయీ అమ్మఆరాధన (సేలం,కన్యాకుమారి)
12 శ్రీ శివనేశన్ స్వామి ఆరాధన (పింపల్‌గావ్,శిరిడీ)
19 శ్రీ రామకృష్ణ పరమహంసజయంతి

మార్చి

9 శ్రీ గులాబ్‌బాబా ఆరాధన(కాటేల్)
10 శ్రీ కడప అవధూత ఆరాధన
12 శ్రీ భరద్వాజ మాష్టరు ఆరాధన
12 శ్రీ శివనేశన్ స్వామి జయంతి
14 శ్రీ రమణమహర్షి ఆరాధన (తిరువణ్ణామలై)
30 శ్రీ ఆనందమాయి జయంతి (హరిద్వార్)

మే

6 **శ్రీమొగలిచర్ల దత్తాత్రేయస్వామి ఆరాధన**
8 అక్కలకోట మహారాజ్ఆరాధన
15 శ్రీ ఉపాసనీబాబా జయంతి (సాకోరి)
20 శ్రీ కంచిపరమాచార్య చంద్ర శేఖరేంద్రసరస్వతి స్వామిజయంతి

జూన్

8 శ్రీ చివటం అమ్మ ఆరాధన
11 శ్రీ పాకలపాటి గురువుగారి ఆరాధన – నర్సీపట్నం
17 శ్రీనాగమునీంద్ర స్వామి ఆరాధన (అనంతసాగరం)

జూలై

1 గులాబ్‌బాబా జయంతి
4 శ్రీస్వామివివేకానంద ఆరాధన

ఆగస్టు

5 శ్రీ అయోధ్యస్వామి ఆరాధన (75త్యాళ్ళూరు)
8 శ్రీ నిత్యానందస్వామి ఆరాధన
9 సొరకాయల స్వామి ఆరాధన
11 శ్రీ కాలేమసాన్‌స్వామి ఆరాధన
11 శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన
16 శ్రీరామకృష్ణపరమహంస ఆరాధన
17 శ్రీ తాజుద్దీన్ బాబా ఆరాధన
21 శ్రీ సిద్ధారూఢ స్వామి ఆరాధన
24 భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి ఆరాధన (గొలగమూడి)

సెప్టెంబరు

3 శ్రీ చీరాల స్వామివారి ఆరాధన
3 శ్రీ అవధూత కాంతమ్మతల్లి ఆరాధన (నెల్లూరు)

అక్టోబరు

15 శ్రీసాయిబాబా (శిరిడీ) ఆరాధన
22 శ్రీ రంగన్నబాబు (గుంటూరు)ఆరాధన
30 శ్రీ భరద్వాజమాస్టారి జయంతి

నవంబర్

1 శ్రీ పూర్ణానందస్వామి జయంతి
3 శ్రీ పూండీస్వామి ఆరాధన (తిరువణ్ణామలైకు దగ్గర)
6 శ్రీ నాంపల్లి బాబా ఆరాధన (మియాపూర్, హైదరాబాద్)

డిశంబర్

3 శ్రీ ధునీవాలా దాదా ఆరాధన (ఖండ్వా, మధ్యప్రదేశ్)
5 శ్రీ కాశీరెడ్డి నాయన ఆరాధన
24 శ్రీ ఉపాసనీ బాబా ఆరాధన
25 శ్రీ ఏసుప్రభు జన్మదినం
30 శ్రీ రమణ మహర్షి జయంతి

నవగ్రహ దోష నివారణార్థం - దర్శించవలసిన నవయోగులు

1. సూర్య గ్రహదోషనివారణార్థం (గురు, ఆదివారం దర్శించాలి)	రాఘవేంద్రస్వామి
2. చంద్ర గ్రహదోషనివారణార్థం (సోమవారం దర్శించాలి)	కాశిరెడ్డినాయన
3. కుజ గ్రహదోషనివారణార్థం (ఆదిమ,మంగళవారములు)	మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి
4. రాహు గ్రహదోషనివారణార్థం (ఆదివారం దర్శించాలి)	మిట్టపాలెం నారాయణస్వామి
5. బంధ గ్రహదోషనివారణార్థం (గురు, బుధవారములు)	పాకాలపాటి గురువుగారు
6. గురు గ్రహదోషనివారణార్థం (ఆది, గురువారములు)	వీరబ్రహ్మేంద్రస్వామి
7. శుక్ర గ్రహదోషనివారణార్థం (గురు, శుక్రవారములు)	ఆదోని తిక్కలక్ష్మమ్మ
8. శని గ్రహదోషనివారణార్థం (ఆది, శనివారములు)	సొరకాయలస్వామి
9. కేతు గ్రహదోషనివారణార్థం (శని, మంగళవారములు)	వెంకయ్యస్వామి

నవయోగులు

భారతదేశం పుణ్యభూమి, కర్మభూమి, ధన్యభూమి, ఇక్కడ ఎందరో మహానుభావులు జన్మించారు. ఇతిహాసాలుగా చెప్పబడే భారత, రామాయణాలు వంటి పురాణాలు జరిగిన పుణ్యభూమి. ఎందరో నాస్థికులను తన మహిమ వలన ఆస్థికులుగా మార్చినది. ఇక్కడ ఎందరో అవతార పురుషులు జన్మనెత్తారు. శ్రీ మహావిష్ణువు దశావతారాలలో చెప్పబడిన రఘునందనుడు శ్రీరాముడు, యశోదానందనుడు శ్రీకృష్ణుడు ఇక్కడ జన్మించినవారే. కొందరు నాస్థికులు శ్రీరాముడుని, శ్రీకృష్ణుడుని నమ్మకపోయినా బ్రహ్మంగారిని, రాఘవేంద్రస్వామిని, వెంకటయ్యస్వామిని మొదలగు మానవజన్మనెత్తిన అవధూతలను నమ్ముతారు. దీనికి కారణం వారు మానవ సమాజంలో నివసించినవారు. కళ్ళ ముందు జరిగిన దానిని మాత్రమే వీరు నమ్ముతారు. భగవంతుడు కనిపించలేదని బాధపడతారుగాని నిజంగా ఆయనే కళ్ళ ముందు కనబడితే చూడగలిగేవారు ఉన్నారా? అందుకనే భగవంతుడు తన ఉనికి సభ్యసమాజానికి తెలియజేయడానికి కొన్ని అవతారాలను ఎత్త వలసి వస్తుంది. అలా మానవ సమాజంలో జన్మించిన వారిని స్వామిగా (భగవంతునిగా) భావించి పూజలు చేస్తారు. ఈ విధంగా భగవంతుడు మానవులను భక్తి మార్గం వైపు మళ్ళించి వారిని పునీతులను చేస్తున్నారు. మానవులను భక్తిమార్గంవైపు మళ్ళించ గలిగిన మహానుభావులను అవధూతలు అంటారు. వీరు తమ బోధనల ద్వారా భక్తి మార్గంవైపు మళ్ళిస్తారు. అటువంటి అవధూతలు హిమాలయాల నుండి కన్యాకుమారి వరకు ఎందరో ఉన్నారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణ, తుంగభద్ర నదులలో పవిత్రమయిన ఆంధ్రదేశం అవధూతల గురించి తెలుసుకుందాం.



1. మంత్రాలయం- రాఘవేంద్రస్వామి

పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మరతాయచ
భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవే॥

ద్వైత వేదాంతకారునిగా, వేదవేదాంగ శాస్త్ర పండితుడుగా, వైష్ణవభక్తి తపఃశ్శాలిగా, ఆర్తులపాలిట కల్పవృక్షంగా, పురాణపురుషుడుగా శ్రీ మంత్రాలయ రాఘవేంద్రస్వామి భూమిపై అవతరించారు. భక్తులు ఈయనను ప్రహ్లాద, వ్యాసరాయల, ఆనందతీర్థుల అవతారంగా భావించి పూజిస్తారు. రాఘవేంద్ర స్వామి కథనం భక్తిదాయకం, ముక్తిదాయకం.

గానగంధర్వుడు అయిన కృష్ణాచార్యులు విజయనగర ప్రభువు అయిన శ్రీ కృష్ణదేవరాయల వీణాగురువు. ఆయన కుమారుడు కనకాచలభట్టు. ఈయన కుమారుడు తిమ్మణాచార్యులు. ఈయన భార్య గోపమ్మ. భర్త అడుగుజాడలలో నడిచే వ్యక్తి. వీరి ఇష్టదైవము కలియుగదైవము శ్రీ వేంకటేశ్వరుడు. విజయనగరంలో తరతరాలుగా నివాసముంటున్నా తళ్ళికోట యుద్ధానంతరం చోళరాజ్యంలోని కాంచీపురంలో నివాసముండసాగారు. వీరికి వెంకటమ్మ, గురురాజు అనే సంతానం ఉన్నప్పటికీ ఇంకొక కుమారుడు కావాలనే కోరిక కలిగింది. వేంకటేశ్వరస్వామి వీరి భక్తికి మెచ్చి స్వప్నంలో తేజోమండలంగా దర్శనమిచ్చారు. వారి కోరిక తెలిసిన స్వామి అది తీరేటట్లు ఆశీర్వదించారు. ఫలితంగా శాలివాహన శకం 1596 ఫాల్గుణ శుద్ధ సప్తమి గురువారం పుత్రునికి జన్మనిచ్చింది. శిశువు వదనం సూర్య బింబం వలె ప్రకాశిస్తోంది. అతనికి వెంకట నాథుడు అనే పేరు పెట్టారు. మూడవ ఏటనే అక్షరాభ్యాసం చేశారు. ఆ సమయంలో "ఓం"కారాన్ని రాసి తండ్రి దిద్దమన్నాడు. అపుడు వెంకటనాథుడు ఒక్క అక్షరం నారాయణ స్వరూపం ఎలా అవుతుంది భగవంతుడు కల్యాణ

స్వరూపుడు అనంతుడు అని పలికాడు. అతని విజ్ఞానానికి తల్లి తండ్రులు బంధుమిత్రులు పరమానందభరితులు అయినారు. వెంకటమ్మకు మధుర నివాసిఅయిన లక్ష్మీనరసింహాచార్యులతో వివాహం జరిగింది. తరువాత గురు రాజుకు ఉపనయనం చేశారు. అతని ఉపనయనం అయినకొద్ది రోజులకే తిమ్మణాచార్యులు మరణించాడు. గురురాజుపై కుటుంబభారం పడినది. తమ్ముడికి ఉపనయనం చేసి బావ లక్ష్మీనరసింహాచార్యుల వద్దకు విద్యాభ్యాసం కోసం పంపించాడు. సమస్త శాస్త్రాలు నిత్యకర్మానుష్ఠానములు బావగారి వద్ద వెంకటనాథుడు అభ్యసించాడు. వెంకటనాథుడు వీణా వాదనలో ఆరితేరినాడు. పక్క అగ్రహారానికి చెందిన సరస్వతితో గురురాజు వెంకటనాథునికి వివాహం చేశాడు. సరస్వతి సౌందర్యవతే కాక సౌశీల్యవతి కూడ. వెంకటనాథుడికి సరస్వతీకటాక్షము ఉన్నంతగా లక్ష్మీకటాక్షము లేదు. పౌరోహిత్య ముతో పిల్లలకు పాఠాలు చెపుతూ భక్తిని నైవేద్యంగా, మనసు హోమగుండంగా, హరిస్మరణం ఆహారంగా అతికష్టం మీద ఆ దంపతులు కాలం గడుపుతున్నారు. ఇటువంటి సమయంలో వీరికి పుత్రుడు ఉదయించాడు. అతని పేరు లక్ష్మీనారాయణుడు. ఇటువంటి పరిస్థితిలో పక్కవూరి సంస్థానం న్యాయాధికారి ఇంట్లో యజ్ఞ సంతర్పణ చాటింపు విని పుత్ర సమేతంగా దంపతులు భోజనానికి వెళ్ళారు. వెంకటనాథుడు ఒక్కడే పేద బ్రాహ్మణుడు. అందువల్ల అతనికి గంధం అరగదీసే పనిని అప్పగించారు. వెంకటనాథుడు అగ్ని సూక్తం వల్లె వేస్తూ గంధం తీయగా దానిని అందరూ భోజనాలవద్ద రాసుకున్నారు. అలా రాసుకున్నవారందరికి ఒళ్ళంతా మంటలుపట్టి హాహాకారాలు చేయసాగారు. వెంకటనాథుడు చేసిన పొర పాటుకు మన్నించమని కోరుతూ వరుణ సూక్తం పఠిస్తూ మళ్ళీ గంధం తీశాడు. దానిని రాసుకుని అందరూ మంటలు చల్లారి ఉపశమనాన్ని పొందారు. అక్కడి బ్రాహ్మణులు, యజమాని వెంకటనాథుడు మహాత్ముడని సాష్టాంగదండ ప్రమాణాలు ఆచరించారు. కుంభకోణం మధ్వపీఠం– సర్వజ్ఞపీఠంలో జీవితం గడుపుదామని వెంకటనాథుడు అనుకున్నాడు. సుధీంద్రతీర్థులు ఈ పీఠానికి అధిపతి– మధ్వసాంప్రదాయ గ్రంథాధ్యయనం, విద్యాధ్యయనం, శ్రీమూల రామ విగ్రహపూజలో సుదీంద్రుల సన్నిధి లభిస్తుందని వెంకటనాథుడు ఆశించాడు. వెంకటనాథుని కోరిక కుంభ కోణంలో తీరింది. సుధీంద్రతీర్థులు వెంకటనాథునికి వసతిని కల్పించారు.

స్నానసంధ్యలు, గురువుల దర్శనం, మూలరామపూజలో పాల్గొనటం, విద్యార్థులకు బోధించటం దినచర్య అయింది. దీనితోపాటు సుధీంద్రతీర్థుల వద్ద శ్రీమద్వాచార్యుల న్యాయసుధను అధ్యయనం రోజు చేయసాగారు. కఠోరనియమంలో వెంకటనాథుడు గురువుగారి మన్ననలను వాత్సల్యాన్ని పొందాడు. ఒకసారి రాజమన్నారు శ్రీగోపాల స్వామి ఆలయానికి గురువుల వెంట వెళ్ళారు. గురుకులంలో అధ్యయనం చేస్తుండగా మిగిలిన శిష్యులకు తెలియని మహాభాష్యంలోని విషయాలను ఏకబిగిన వెంకటనాథుడు వినిపించాడు. సుధీంద్రతీర్థులు శిష్యుని పాండిత్యానికి సంతసించి మహా భాష్యం వెంకణ్ణాచార్యుడు అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. న్యాయసుధపై సుదీంద్రతీర్థుల వద్ద అద్యయనం చేసి పరిమళ వ్యాఖ్యానం వ్రాసి పరిమళా చార్యుడు అనిపించుకున్నాడు. ఎంతటి పాండిత్యాన్ని సంపాదించినా మఠం నిద్ర సత్రం భోజనంతో కుటుంబంతో పాటు ఉన్నాడు. వెంకణ్ణా చార్యులు సరస్వతి ముచ్చట తీరలేదు. కొడుకుకు పాలైనా పోయలేక పోయేవారు. వెంకణ్ణాచార్యుల కర్తవ్యాన్ని శ్రీరామచంద్రుడు సుధీంద్రతీర్థునికి కలలో కనిపించి బోధించాడు. ఉదయాన గురువుగారి దర్శనానికి వచ్చిన వెంకట నాథునితో ద్వైతమత సంరక్షణభారం, శ్రీమూలరామపూజాబాధ్యత వహించడానికి సన్యసించడం అవసరమని తెలియజేశాడు. ఆ మాటలు విన్న వెంకటనాథుడు ఆందోళన చెందాడు. భార్యను, కొడుకును వదిలివేసే అంతటి త్యాగం చేయలేనని గురువుకు సవినయంగా మనవి చేశాడు. సంసార మాయలోపడవద్దని భగవత్సంకల్పం తెలిసిన సుధీంద్ర తీర్థులు వెంకటనాథునికి కర్తవ్యబోధ చేశారు. అందులో భాగంగానే కుమారునికి ఉపనయనం చేయమని కూడా ఆదేశించాడు. వెంకణ్ణాచార్యులు ఎటు తేల్చుకోలేని ద్వైవభావంతో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆ సమయంలో వాగ్దేవి కలలో దర్శనమిచ్చి శ్రీవిద్య మంత్రంను ఉపదేశించి బాధ్యతను తెలియ జేసింది. వెంకణ్ణాచార్యుని మనస్సు ఐహిక బంధనాల నుండి విడివడటం ప్రారంభించింది. వెంకణ్ణాచార్లుయు సర్వజ్ఞ పీఠంలో కుమారునికి ఉపనయంచేసి తాను సన్యాసాశ్రమాన్ని తంజావూరులో స్వీకరించారు. తల్లికొడుకులను ఊరడించి పట్టణం తీసుకువెళ్ళారు. సుధీంద్రతీర్థులు వెంకణ్ణాచార్యునికి సన్యాసదీక్షను, శ్రీమూలరామ విగ్రహాలు, రాజలాంఛ నాలు పీఠం సర్వస్వంతోపాటు శ్రీరాఘవేంద్రతీర్థులనే నామాన్ని కూడా

ప్రసాదించారు. సుధీంద్రతీర్థులు హంపి వెళ్ళి (ఆనెగొంది సంస్థానం) తుంగభద్ర తీరంలో తపస్సు చేసి భగవంతునిలో ఐక్యమయ్యారు.

రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం స్వీకరించిన తరువాత తీర్థయాత్రలు గ్రంథరచన ముమ్మరం చేశారు. ఉడిపి శ్రీకృష్ణ సన్నిధిలో ఒక ఏడాదిపాటున్నారు. అప్పుడే ఆయన వ్యాసరాయలచంద్రికకు వ్యాఖ్యానం వ్రాశారు. ఆయన చేసే మూల రామపూజ మధ్వాచార్యులను తలపించేదని ఆయన వద్ద ఉన్నట్లు అనిపించేవని భక్తుల అనుభూతి. కృష్ణ, కావేరి, గోదావరి, తుంగభద్రతీరాలలోని పుణ్యక్షేత్రాలను దర్శించారు. కృష్ణతీర పర్యటనలో జయతీర్థులవారి తత్త్వార్థ ప్రకాశికకు వ్యాఖ్యానం, మధ్వాచార్యుల అణు భాష్యానికి తత్త్వమంజరి వ్యాఖ్యానం వ్రాశారు. గోదావరి తీర్థంలో ద్వైతమత స్థాపనం చేశారు. తుంగభద్ర తీరంలో ఎన్నో మహిమలు చూపారు. అనేక పుణ్యక్షేత్రాలలో మృదుమధురశైలిలో లలిత స్తోత్రాలనుపాడి ధర్మ ప్రబోధం చేస్తూ కుంభకోణం చేరారు. ఆ విజయయాత్రలో ఎన్నో మహిమలు చూపారు.

స్వామివారి వంట బ్రాహ్మణుడు వెంకణ్ణ అమాయకుడు. నిరుపేద బుద్ధి మాంద్యమున్నవాడు. అతనికి ఒక రోజున పెళ్ళి చేసుకోవాలని కోరిక పుట్టింది. కాని అతనికి పిల్లనెవరిస్తారు. కొంత మంది అతన్ని ఆట పట్టిద్దామని స్వామి వారిని అడగమన్నారు. అతడు స్వామి వద్దకు వెళ్ళి అడిగితే స్వామి నవ్వి ఆశీర్వదించారు. ఇంకా నిలబడ్డ వెంకన్నతో ఏమి కావాలి అనగానే ఏది ఉంటే అది ఇమ్మని ప్రార్థించాడు. స్వామి అతనికి ఒళ్ళు రుద్దుకునే మట్టి ఇచ్చాడు. అతడు గుడ్డలో కట్టుకుని బయలుదేరాడు. రాత్రికి ఒక బ్రాహ్మణుని ఇంటి అరుగుమీద పడుకున్నాడు. ఆ ఇంటి యజమాని భార్య పురిటినొప్పులు పడుతున్నది. నిద్రపట్టని వెంకణ్ణకు బ్రహ్మరాక్షసి కనపడ్డది. ఆ గుడ్డ మూట పారేయమన్నది. ఆ మూట మూలంగా లోనికి రాలేకపోతున్నానని చెప్పింది. వెంకణ్ణ మూటలో మట్టి గడపమీద చల్లాడు. బ్రహ్మరాక్షసి కాళ్ళబేరానికి వచ్చింది. వెంకణ్ణ బంగారం తెచ్చిమ్మన్నాడు. క్షణంలో తెచ్చి ఇచ్చాడు. పసికందుని తింటానన్నది బ్రహ్మరాక్షసి. వెంకణ్ణలోపల కెడుతున్న ఆ రాక్షసిపై చల్లాడు. ఆ రాక్షసి సద్గతి పొందింది. వెంకణ్ణ అరుగుపై హాయిగా నిద్రపోయాడు. తెల్లవారగానే యజమాని వెంకణ్ణను విచారించాడు. వెంకణ్ణ యధాతథంగా వివరించాడు.

ఇప్పటి వరకు ఆ ఇంట్లో పుట్టిన బిడ్డ మరణించేది. ఆ పీడ వదలిపోయినందుకు సంతోషించి వెంకణ్ణకు తన అన్న కూతురితో వివాహం జరిపించాడు. మట్టికే అంత మహిమ ఉంటే స్వామికెంత మహత్యముందో.

ఒకసారి స్వామివారు ఉడిపి నుంచి కొల్హాపూర్ పండరీపురం వెడుతూ గదగ్‌లో రఘునాథ్‌రావుదేశాయ్ ఇంటిలో భిక్షకు ఏర్పాట్లుచేశారు. స్వామి వారు మూలరామ పూజచేసి తీర్థం ఇస్తుండగా ఒకామె దగ్గరకు వచ్చేసరికి ఒక ఈగ పడింది. స్వామి వెంటనే దేశాయ్ ఇంట అశుచి ఏర్పడింది ఏమిటి కనుక్కోమన్నారు. దేశాయ్ లోపలికి వెళ్ళేసరికి వారి మూడేళ్ళ కొడుకు మామిడిపళ్ళరసం గంగాళంలో పడి మరణించాడు. దేశాయ్ ఈ వార్త స్వామి వారికి చెప్పలేదు. ఎవరో ఈ వార్త స్వామి వారికి తెలిపారు. ఆ పిల్లవాడిని తెప్పించి అభిషేక జలంతో ముఖం, ముక్కు కడగమన్నారు. శిష్యులు ఆ పని చేస్తుండగా స్వామివారు కళ్ళు మూసుకుని ధ్యానంచేసి తెరచి తీర్థం ఆ బాలునిపై చల్లారు. కళ్ళు తుడిచారు. పదినిమిషాలలో ఆ బాలుడు లేచి కూర్చున్నాడు. స్వామివారికి భిక్ష, భోజనాలు, పూజ నిరాటంకంగా సాగాయి.

ఒకసారి స్వామితుంగభద్ర తీరాన వెడుతూ ఊరి బయట వున్న అభయాంజనేయ ఆలయం దగ్గర ఒక పంచముడు దూరాన నుంచి పూజ చూస్తున్నాడు. స్వామి అతన్ని చూసి కనకదాసూ! బాగున్నావా అని పలకరించాడు. స్వామీ మరల కలుసుకున్నాం. ఈ జన్మ చాలు ఇక వెళ్ళిపోవాలి. అన్నాడా పంచముడు గత జన్మలో కృష్ణభక్తుడు కనకదాసుతో వ్యాసరాయ తీర్థులు మళ్ళీ జన్మలో తామిద్దరు కలుసుకుందామన్నారట. ఆ కనకదాసే ఈ పంచముడు స్వామికేమిస్తావు? అతడు ఆవాల పొట్లం ఇచ్చాడు. స్వామి వాటిని వాడమని వంట వానికిచ్చాడు. నాటి నుండి చాతుర్మాస్యంలో ఆవాలు వాడుతున్నారట. ఆ పంచముడు మూలరామపూజ చూస్తూ రాముని కీర్తిస్తూ అక్కడే ప్రాణాలు వదిలాడు. స్వామి నవ్వుతూ ఈ జన్మలో విముక్తుడవైనావన్నారు. ఒకసారి చాతుర్మాస్యంలో ఉత్తరాదిమఠం బిరహళ్ళి శ్రీనివాసాచార్యులు తమ రచనలు స్వామికిస్తే స్వామివారు చదివి సన్మానంచేసి సహపంక్తి భోజనంపెట్టారు. భోజనంలో ఆవాలచారు పోస్తే తినకుండా మంత్రాక్షతలు తీసుకువెళ్ళాడు. ఉత్తరాదిమఠంలో ఈ అనాచారం చెబుతుండగా శ్రీనివాసాచార్యులుకు దుర్భరమైన కడుపునొప్పి వచ్చింది. మంత్రాక్షతలు

నల్లగా అయినాయి. యాదవేంద్రులువారు వెంటనే శ్రీనివాసాచార్యులుతో రాఘవేంద్రస్వామి వద్దకు వెళ్ళి క్షమించమని అడగమని ఆదేశించారు. శ్రీనివాసాచార్యులవారు వెంటనే రాఘవేంద్రస్వామి చెంతకు వెళ్ళారు. ఆవాల చారుతో భోజనం చేశారు. కడుపునొప్పి తగ్గింది. మంత్రాక్షతలు మరల ఎర్రపడ్డాయి. శ్రీనివాసాచార్యుల వారి చాదస్తం పోయింది.

ఒకసారి మఠానికి ముగ్గురు బ్రాహ్మణులు స్వామి వారు మహిమాన్వితులైతే తాము కోరుకున్న విధంగా భోజనం పెడతారని అనుకున్నారు. ఒకరికి పాయసం ఇంకొకరికి చిత్రాన్నం మూడవ ఆయనకు కుడుములతో భోజనం చేయ సంకల్పించుకున్నారు. నదిలో స్నానానికివెళ్ళిన వారికి బట్టలుతుకుచున్న శిష్యుడు కనిపించి మీరు కోరిన భోజనం సిద్ధంగా ఉంది భోజనానికి లేవండి అన్నాడు. మాకోరిక మీకెట్లా తెలిసింది అనగానే మీరెవరో మీ అసలు కోరికేమిటో నాకుతెలియదు పొమ్మన్నాడు. ఇంతలో అంత మార్పేమిటి అనుకొన్న వారికి అది స్వామివారి శాటిక మహత్యమని తెలిసిపోయింది. కోరుకున్న విధంగా భోజనాలుచేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆ ముగ్గురిని స్వామిని తరతరాలుగా మీకిష్టమైన భోజనాలు తింటూ బృందావనానికి పూజారులుగా ఉండమని ఆదేశించారు. ఆ వంశీకులు నేటి పూజారులు.

ఒకసారి రఘునాద నాయకుని కుమారుడు విజయరాఘవనాయకుడు రాజ్యపాలన చేస్తుండగా బ్రహ్మాండమైన కరువువచ్చింది. ఈయన రాఘవేంద్ర స్వామి భక్తుడు ఆయన ప్రజలబాధ చెప్పి రాజధానికాహ్వా నించారు. ఆయన తంజావూరులో కొన్నాళ్ళుండి మూలరామపూజచేసి కుంభవృష్టి కురిపించారు. స్వామివారికి సుదర్శన హోమం చేసినపుడు రాజు రత్నాలహారం సమర్పిస్తే దానిని కూడా హోమంలో వేశారు స్వామివారు. రాజు విలువైన హారం బుగ్గిపాలైనందుకు బాధపడుతుండగా మంచిహారం ఆయనకు బహుమతిగా అందజేశారు స్వామివారు. రాజుగారు సిగ్గుపడినారు.

స్వామివారు హుబ్లీలో ఉండగా ధార్వాడ నవాబు పుత్రుడు విషనాగు కాటువేసిన కారణంగా మరణించాడు. కొడుకును ఖననం చేసి స్వామివారికి ఉద్యానవనంలో స్వాగతం చెప్పారు. వారి దుఃఖ కారణం తెలుసుకుని రాఘవేంద్రుడు ఆ బాలుని గోతినుండి వెలికితీయమన్నాడు. శవాన్ని వెలికి తీశారు. బాలునిలో జీవలక్షణాలులేవు. స్వామి గరుడమంత్రం జపించి

మంత్రజలం బాలుని రొమ్ముపై రుద్ది మంత్రాక్షతలను పాముకాటు వేసిన చోట పెట్టమన్నారు. ఆ విధంగా చేయగానే విషరక్తం కారసాగింది. కదిలే బాలునికి గంధం కట్టు కట్టారు. ముఖంపై నీళ్ళు చిలకరించారు. బాలుడు నిద్రలేచినట్లు లేచి తల్లితండ్రులను పలకరించాడు. నవాబు స్వామికి అగ్రహారం దానం చేశారు. స్వామి వారు ఆ అగ్రహారాన్ని అక్కడికక్కడే బ్రాహ్మణులకు దానం చేశాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కొంత మంది తుంటరులు స్వామికెదురుగా వెళ్ళి తాము మోస్తున్న శవాన్ని చూపి తమ మిత్రుని నవాబుకొడుకు బ్రతికించినట్లు బ్రతికించమని ప్రార్థించారు. దుఃఖం నటించారు. నవాబు కొడుక్కు కొసప్రాణం ఉంది కాబట్టి బ్రతికాడు. ఇతడు పూర్తిగా చనిపోయినందున తానేమీ చేయజాలనని వెళ్ళిపోయినారు. ఆయన స్వామి నిన్ను బ్రతికించలేదురా! లేచిరారా! అని పిలిచిరి. కాని ఆ నటించినవాడు లేవలేదు సరికదా నిజంగా మరణించాడు. ఆ మిత్రులు ఘొల్లుమని ఏడ్చారు.

స్వామివారు 12ఏళ్ళు తంజావూరులో నివసించి ధర్మప్రభోదం చేసి కుంభకోణం తిరిగి వచ్చి అక్కడి భూములు వివిధ మఠాలకప్పగించి మైసూరు వైపు వెళ్ళసాగారు. మరికొంతమంది తిరిగివెళ్ళిపోయారు. తాము వర్ద తీరంలో కల్లడకురుచి అన్న గ్రామంలో భ్రష్టుడు దుర్వ్యసనపరుడైన బ్రాహ్మణుడు బ్రాహ్మణ్యంచేత బహిష్కృతుడై పశ్చాత్తాపంతో స్వామిసన్నిధికి వచ్చాడు. అతడు రాగానే మూలరామపూజకు దగ్గరగా అతనినిస్నానం చేసిరమ్మన్నాడు. అతడు రాగానే మూలరామస్వామి పూజకు కూర్చోబెట్టుకున్నారు. అక్కడి బ్రాహ్మణులు స్వామి వారిని ప్రశ్నిస్తే అతడు చేసిన పాపాలకు శిక్షవిధించుకొని తరువాత పశ్చాత్తాపం గురించి వివరించి అది మనిషిని స్వచ్ఛంధం చేస్తుందని చెప్పారు. ఒక తెల్లని బట్టపై జీడి రుద్దించి దానిపై మూలరామ పాదుకం చల్లారు. ఆ మరకపోయింది. పశ్చాత్తాపంతో భగవన్నామస్మరణ చేసిన పాపాన్ని పోగొడుతుంది అని బోధించారు. రాఘవేంద్రస్వామి చిత్రదుర్గ, హోస్పేటమీదుగా హంపి చేరారు. విరుపాక్షుని, ఉగ్రనారసింహుని, గణపతిని సేవించి తమ గురువులు సుదీంద్రస్వామిని పూజించి ఆదోని చేరారు. ఆదోని నవాబు మసూద్‌ఖాన్ అతని దివాన్ స్వామిని తమదర్బారుకు ఆహ్వానించారు. వెంకణ్ణ నిరక్షరకుక్షి నిరక్షరాస్యుడయిన పసువులకాపరి వెంకణ్ణని ఆదారి గుండా పోతున్న రాఘవేంద్రస్వామి

మూలరామపూజచేసి, తీర్థమిచ్చి నామమంత్రోపదేశం ఇచ్చి వెళ్ళిపోయినాడు. వెంకణ్ణ ఆ మంత్రపునశ్చరణ చేసి మంత్రసిద్ధుడై ఆదోని నవాబుకు కుడిభుజమైనాడు. వెంకణ్ణస్వామి వారిని తమ ఇంట ఉంచుకుని పరిచర్యలు చేసినాడు. ఆయనవల్లనే తానింతవాడనయ్యానని ప్రభువుకు వెంకన్న చెప్పగానే నమ్మలేదు. ఆయనను నవాబు పరీక్షించదలుచుకున్నాడు. దర్బారుకు స్వాగతించి మాంసాహారం నైవేద్యం పెట్టినాడు. స్వామివారు వాటిపై చెయ్యిపెట్టి తీర్థంచల్లి రామపూజచేసి ఆ వస్త్రాలను తీయమన్నాడు. పళ్ళెంలోనివన్నీ శాకాహారం అయినాయి. నవాబు పశ్చాత్తాపుడై ఆయనకు అగ్రహారం దానమిచ్చాడు. ఆయన అడిగిన ప్రదేశం తుంగభద్రా తీరంలోని మందాల ప్రాంతం. ఆ ప్రాంతాన్ని ఇదివరకే ఒక ఫకీరుకు దానమిచ్చాడు. ఆ నవాబు ఆ ఫకీర వద్ద నుండి తీసుకుని రాఘవేంద్రస్వామికి దానమిచ్చాడు. ఫకీరుకు వేరొక చోట స్థలము చూపించారు. మందాల ప్రహ్లాదుడు యజ్ఞం చేసిన చోటు నిత్యం వేదఘోష జరిగేచోటు. అక్కడ ఆయన ఆశ్రమం నిర్మించుకుని ధర్మబోధ చేయసాగాడు. పూర్వాశ్రమంలోని బంధువులు శిష్యులై ఆయనతోపాటే ఉన్నారు. భక్తులు అక్కడికే వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు.

ఒకసారి కేరళ నుండి ముగ్గురు జ్యోతిష్యులువచ్చారు. వారు స్వామివారి జాతకమును చూసి ఒకరు 75, ఇంకొకరు 300 ఏళ్ళు, మరొకరు 700 ఏళ్ళు జీవించిఉంటారని తెలిపారు. స్వామివారు ముగ్గురు చెప్పినది సరైనదే నని, వారిని సత్కరించి పంపివేశారు. 75 సంవత్సరాలు తన జీవితకాలమని, 300 ఏళ్ళు బోధనల రూపంలో ఉండే కాలమని, 700 ఏళ్ళు భక్తులను అనుగ్రహించే కాలమని వ్యాఖ్యానం చెప్పారు. ఒకసారి శిష్యులకు పాఠం చెబుతూ ఉండగా ఆకాశం వైపు చూసి నమస్కరించారు. కొందరు శిష్యులకు మహాతేజశ్శాలి కనిపించి 2 వేళ్ళు చూసి నవ్వుతున్నట్లు కనిపించింది. వేదవ్యాసులవారని తాము భూమిపై సంచరించే కాలం 2 సంవత్సరాల 2 నెలల 2 వారాలని ఆ వేళ్ళ కర్థమని రాఘవేంద్రులవారు వ్యాఖ్యానించారు. కొన్ని మాసాల తరువాత దివాన్ వెంకణ్ణతో తాము మంచాలలో బృందావనం ప్రవేశం చేస్తానని చెప్పారు. అది రాములవారు అరణ్యవాసంలో కూర్చున్న రాతిని చూపించి తమ బృందావనం కోసం అవసరమన్నారు. గరురాజాచార్యుల కొడుకు వెంకణ్ణాచార్యుల వారికి సన్యాసమిచ్చి తన తదనంతర

పీఠాధిపతిగా యోగీంద్రతీర్థులన్న పేరుతో పీఠాధిపతిని చేసినారు. దివాన్ వెంకణ్ణ మాధవరం నుండి స్వామి చెప్పిన రాతిని 700 లక్ష్మీనారాయణ సాలగ్రామాలను తెప్పించి బృందావనమునకు ఏర్పాటు చేశారు.

శ్రీమూలరామపూజ, వేదఘోష తుంగభద్ర తరంగఘోష హరినామ సంకీర్తనం, పారాయణలమధ్య శాలివాహనశకం 1593విరోధికృత సంవత్సరం శ్రావణబహుళ విదియ శుక్రవారం 11-8-1671 న శ్రీరాఘవేంద్రస్వామి బృందావనం ప్రవేశించాడు. రాఘవేంద్రస్తోత్రం చదువుతూ పరుగెత్తుకు వచ్చిన అప్పణ్ణాచార్యులు 32వ శ్లోకం చివర ఆగిపోయింది. సమాధి నుండి స్వామి శ్లోకం పూర్తి చేశారు. ఆనందంలో అప్పణ్ణాచార్యులు సాష్టాంగపడ్డారు. అది సజీవబృందావనం పిలిచినపలికే బృందావనం ఏడిస్తే, కన్నీరుతుడిచే బృందావనం, కొలిస్తే కోరికలు తీర్చే బృందావనం రాఘవేంద్ర స్వామి యోగి తపస్వి సిద్ధ పురుషులే కాక గొప్ప కవి గ్రంథకర్త వ్యాఖ్యాత.

ఒకసారి ఈస్టిండియా కంపెనీ పాలన చేస్తున్న రోజులలో సర్థామస్ మన్రో కన్ను బృందావనంపై పడింది. 1820లో ఆదోని తాలూకా అధికారికి రాఘవేంద్రులవారు దర్శనమిచ్చి ఆయన సందేహంతీర్చినారు. యజమానితో ఆంగ్లంలో మాట్లాడిన తరువాత జాగీర్లు మఠానికే చెందాలని కంపెనీకి రిపోర్టుపంపినాడు. తరువాత స్వల్పకాలంలోనే సంయుక్త రాష్ట్రానికి గవర్నరుగా నియమితుడైనాడు. రాయచూరువాసి మల్లప్పకు ఒకసారి తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. బొంబాయి డాక్టరు దగ్గరకు వెళ్ళాడు. డాక్టరు పెదవి విరిచాడు. మల్లప్ప రాఘవేంద్రుని ప్రార్థించినాడు. ఆయన స్వస్థుడైనాడు. మల్లప్ప బొంబాయి డాక్టరుకు స్వప్న వృత్తాంతం చెప్పాడు. వృద్ధ బ్రాహ్మణుని ఆపరేషన్ విధానం బోధించాడు. ఆపరేషన్ ఎట్లా జరిగిందని అడిగితే మీరే కదా ఆపరేషన్ చేసిందని సహాయకులు ఆశ్చర్యపోయారు. మనస్సులో నమస్కరించారు. మల్లప్పకు స్వామి కలలో కనిపించి బృందావనంపై ఆలయం నిర్మించమని ఆదేశించాడు. ఆయన బృందావనం దర్శించి దేవాలయం నిర్మించాడు. దేశీయులెందరో బృందావనం వచ్చి రాఘవేంద్ర స్వామి తమ కోరికలు తీరిన సందర్భంగా అనేక రకాలైన మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. **కర్నూలు పట్టణము నుండి 90 కి.మీ. దూరములో మంత్రాలయమునకు బస్సు సౌకర్యము కలదు.**

మంత్రాలయం- రాఘవేంద్రస్వామి క్షేత్రమునకు ముఖ్యపట్టణముల నుండి బస్సు మార్గములు

1. హైదరాబాద్ నుండి 250 కి.మీ.
2. కర్నూలు నుండి 90 కి.మీ.
3. చెన్నై నుండి 600 కి.మీ.
4. మంగళూరు నుండి 650 కి.మీ.
5. ముంబాయి నుండి 690 కి.మీ.
6. మహానంది నుండి 139 కి.మీ.
7. అలంపురం నుండి 95 కి.మీ.
8. అహోబిలం నుండి 219 కి.మీ.
9. విజయవాడ నుండి 506 కి.మీ.
10. గుంటూరు నుండి 432 కి.మీ.
11. కడప నుండి 273 కి.మీ.
12. గిద్దలూరు నుండి 196 కి.మీ.
13. ఎమ్మిగనూరు నుండి 20 కి.మీ.

(హైదరాబాదు - తిరుపతి రూటులో ఉన్నది.)

మంత్రాలయం రోడ్డు స్టేషను చేరడానికి రైలుమార్గము

1. హైదరాబాదు - కొల్హాపూర్ (స్పెషల్)
2. యశ్వంత్‌పూర్ స్పెషల్ (యశ్వంత్‌పూర్ అహ్మదాబాద్)
3. లోకమాన్య టిటి ఎక్స్‌ప్రెస్ (వాయంబత్తూరు-లోకమాన్యతిలక్)
4. ముంబాయి మెయిల్ (చెన్నై సెంట్రల్ - ముంబాయి)
5. మధురై ఎక్స్‌ప్రెస్ (లోకమాన్యతిలక్ - మధురై)
6. చెన్నై ఎక్స్‌ప్రెస్ (దాదర్-చెన్నై ఎగ్మోర్)
7. కర్నాటక ఎక్స్‌ప్రెస్ - (ఢిల్లీ-బెంగుళూరు)

రాఘవేంద్ర స్వామి మఠం తెరుచు వేళలు :

ఉదయం 6 గం॥ నుండి 2 గం॥ల వరకు

సాయంత్రం 4 గం॥ నుండి 8 గం॥ ల వరకు

ఇక్కడ నుండి 20 కి.మీ. దూరములో పంచముఖి హనుమాన్ దేవాలయము ఉన్నది. ఇక్కడ శ్రీస్వామివారు 12 సం॥ తపస్సుచేసినారని ప్రతీతి.

శ్రీరామనవమి, మధ్వనవమి, ఆరాధన, ఉత్సవములు జరుగును.

ద్వైతమఠ పీఠాధిపతి శ్రీరాఘవేంద్రస్వామి ఆలయం - మంత్రాలయం

ఆదోని తాలూకాలో పవిత్ర తుంగభద్రానది తీరంలోవున్న మంత్రాలయం గ్రామంలో ద్వైతమఠ పీఠాధిపతి అయిన రాఘవేంద్రస్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచింది. మంత్రాలయాన్ని గొప్ప మహిమాన్విత క్షేత్రంగా పేర్కొంటారు. ఉపనిషత్తులకు ఖండార్థాలు, ఆధ్యాత్మిక గ్రంథాలకు వ్యాఖ్యానాలు వ్రాసి, జ్ఞానశక్తిని బోధించిన సద్గురువు శ్రీ మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఇక్కడ జీవసమాధి పొందారు. ఈ సమాధి మీద వెలసినదే మంత్రాలయ రాఘవేంద్ర బృందావనం.

క్రీ.శ. 1670లో శ్రావణ బహుళ విదియ గురువారంనాడు శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనస్థులైనారు. పన్నెండువేల సాలగ్రామాలతో నిర్మించిన బృందావనం శుద్ధ మృత్తికతో మూయబడి, పవిత్ర స్థానంగా భావించబడుతున్నది. శ్రీరాఘవేంద్రస్వామి బృందావనం దర్శించడానికి ముందు మంచాలమ్మగుడిని సందర్శించి వెళ్ళటం సంప్రదాయం. మంచాలమ్మదేవి సాక్షాత్తు పార్వతీదేవి గనుక భక్తజనావళి మొదట అమ్మవారిని దర్శించుకుని, శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించడానికి వెళతారు. శ్రీరాఘవేంద్రస్వామి ప్రహ్లాదుని అవతారమని ప్రసిద్ధి. క్రీ.శ. 1598లో స్వామివారు కాంచీపురానికి 28మైళ్ళ దూరంలోని భువనగిరి గ్రామంలో జన్మించారు. శ్రీరాఘవేంద్రస్వామి బృందావనానికి ఎదురుగా శ్రీఆంజనేయస్వామి కొద్దిదీరంలో శ్రీ మృత్యుంజయేశ్వర మహాలింగ ఆలయాలు వున్నాయి. బృందావనానికి కుడివైపున శ్రీవాదీంద్ర తీర్థులవారి బృందావనం (సమాధి) ఎడమవైపున శ్రీసుదతేంద్ర, శ్రీసుదతేంద్ర, శ్రీసుధర్మేంద్ర, శ్రీ సుయమేంద్ర, తీర్థులవారి బృందావనాలు వున్నాయి.

ప్రయాణ సౌకర్యాలు :

ఆదోని తాలూకాలో వున్న మంత్రాలయానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి బస్సు సౌకర్యాలున్నాయి. ఇతర రాష్ట్రముల నుంచి టూరిస్టు బస్సులుకూడా వస్తాయి. బొంబాయి, మద్రాసు రైలుమార్గంలో మంత్రాలయంవుంది. మంత్రాలయం రోడ్డు స్టేషనులో దిగి అక్కడి నుంచి 12 కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రాంతానికి బస్సులో రావచ్చు. మంత్రాలయా

నికి మనరాష్ట్రం కంటే, కర్నాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం విశేషం. హుబ్లీ, బెల్గాం, బెంగుళూరు, మైసూరుల నుంచి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. స్వామివారి ఉత్సవాలు భాద్రపద మాసంలో జరుగుతాయి. గురువారాన్ని ఇక్కడ విశేషంగా భావిస్తారు.

శ్రీ గురురాజులు చేసిన సారస్వత సేవ

శ్రీరాయరు తత్వప్రపంచానికి ఇచ్చిన బహుమతి అనన్యసాధారణమైనది. ముముక్షువైన సాధకుడు తత్వమార్గం ద్వారా సాధనచేస్తూ మెట్లెక్కాలంటే శ్రీరాయరగ్రంథముల సమగ్ర పరామర్శ చేయవలసినదే. వారు ప్రస్థాన త్రయముల మీద రచించిన స్వతంత్ర మరియు టిప్పణులు మోక్షమార్గము నకు స్వర్ణసోపానములే అయినాయి.

వేదప్రస్థానంలో	అణుభాష్యటీకాతత్వమంజరీ
వేదత్రయ నివృతి	దశప్రకరణటీకావ్యాఖ్యానములు
(ఋగ్ యజు సామ)	తత్త్వచంద్రికా ప్రకాశము
మంత్రార్థమంజరీ	తర్కతాండవవ్యాఖ్యానము
పంచసూక్త వ్యాఖ్యానము	వాదావళీ వ్యాఖ్యానము
దశోపనిషత్ ఖండార్థములు	ప్రమాణపద్ధతవ్యాఖ్యానము
గీతా ప్రస్థానము	శ్రీరామచారిత్ర్యమంజరీ
గీతా వివృతి	శ్రీకృష్ణచారిత్ర్యమంజరీ
గీతాప్రమేయదీపికావ్యాఖ్యానము	శ్రీమన్మహాభారతతాత్పర్య
గీతాతాత్పర్యటీకావివరణము	నిర్ణయభావసంగ్రహము
సూత్రప్రస్థానము	అణుమధ్వవిజయవ్యాఖ్యానము
తంత్రదీపికా	(పూర్వాశ్రమంలో రచించినది)
న్యాయముక్తావళి	ప్రాతఃసంకల్పగద్యము
బ్రహ్మ సూత్రభాష్య	భాట్టసంగ్రహము
తత్త్వప్రకాశికా భావదీప	ప్రమేయసంగ్రహము

శ్రీగురురాఘవేంద్ర మంగళాష్టకమ్

శ్రీమద్రామపదారవింద మధుపః శ్రీమధ్వవంశాధిపః
సచ్ఛిష్యోడు గణోడుపః శ్రితజగద్గీర్వాణ సత్పాదపః।
అత్యర్థంమనసాకృతాచ్యుత జపః పాపాంధకారాతపః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 1

కర్మందీంద్రసుధీంద్ర సద్గురు కరాంబోజోద్భవః సంతతం
ప్రాజ్యధ్యానవశీకృతాఖిలజగద్వాస్తవ్యలక్ష్మీధవః ।
సచ్ఛాస్త్రాతివిదూషాకాఖిలమృషా వాదీభకంఠీరవః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 2

సాలంకారకకావ్యనాటకకలా కాణాదపాతంజల
త్రైయ్యర్థస్మృతి జైమినీయకవితాసంగీతపారంగతః ।
విప్రక్షత్రవిడంఘ్రిజాతముఖరానేక ప్రజాసేవితః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 3

రంగోత్తుంగతరంగమంగలకర శ్రీతుంగభద్రాతట
ప్రత్యస్థద్విజపుంగవాలయలసన్మంత్రాలయాఖ్యేపురే ।
నవ్యేంద్రోపలనీలభవ్య కరసద్బృందావనాంతర్గతః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 4

విద్వద్రాజశిరః కిరీటఖచితానర్ఘ్యోరురత్న ప్రభా
రాగాఘౌఘహపాదుకద్వయచరః పద్మాక్షమాలాధరః ।
భాస్వద్దండకమండలూజ్జ్వలకరో రక్తాంబరాడంబరః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 5

యద్బృందావనసప్రదక్షిణ నమస్కారాభిషేకస్తుతి
ధ్యానారాధనమృద్విలేపన ముఖా నేకోపచారాన్సదా !
కారంకారమభిప్రయాంతిచతురో లోకాఃపుమర్థాన్సదా
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 6

వేదవ్యాసమునీశమధ్వయతిరాట్టీకార్యవాక్యామృతం
జ్ఞాత్వాద్వైతమతం హలాహలసమం త్యక్త్వాసమాఖ్యాప్తయే !

సంఖ్యావత్సుఖదాం దశోపనిషదాంవ్యాఖ్యాంసమాఖ్యాన్ముదా
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 7

శ్రీమద్వైష్ణవలోకజాలకగురుః శ్రీమత్పరివ్రాడ్గురుః
శాస్త్రేదేవగురుః శ్రితామరతరుః ప్రత్యూహగోత్రస్వరుః।
చేతోతీతశిరుస్తథా జితవరుః సత్సౌఖ్య సంపత్కరుః
శ్రీమత్సద్గురు రాఘవేంద్రయతిరాట్ కుర్యాద్ధ్రువం మంగళమ్ ॥ 8

యః సన్ధ్యాస్వనిశం గురోర్వ్రతిపతేః సన్మంగళస్యాష్టకం
సద్యః పాపహరం స్వసేవి విదుషాం భక్త్యైవ బాభాషితం !
భక్త్యావక్తి సుసంపదం శుభపదం దీర్ఘాయురారోగ్యకం
కీర్తింపుత్రకళత్రబాంధవసుహృన్మూర్తిః ప్రయాతి ధ్రువమ్॥ 9

ఇతి శ్రీమదప్పణాచార్యకృతం గురురాజాష్టకం సంపూర్ణమ్.

శ్రీమదప్పణాచార్యకృత
శ్రీ రాఘవేంద్రస్వామి అష్టోత్తరశతనామావళి

ఓం శ్రీరాఘవేంద్రాయ నమః
ఓం సకలప్రదాత్రే నమః
ఓం క్షమాసురేంద్రాయ నమః
ఓం స్వపాదభక్తపాపాద్రి భేదన దృష్టివజ్రాయ నమః
ఓం హరిపాదపద్మనిషేవణాల్లబ్ధ సర్వసంపదే నమః
ఓం దేవస్వభావాయ నమః
ఓం ఇష్టప్రదాత్రే నమః
ఓం భవ్యస్వరూపాయ నమః
ఓం సుఖధైర్యశాలినేనమః
ఓం దుష్టగ్రహనిగ్రహకర్త్రేనమః
ఓం దుస్తీర్ణోపప్లవసింధుసేతవేనమః
ఓం విద్వత్పరిజ్ఞేయమహా-విశేషాయ నమః
ఓం సంతానప్రదాయనమః
ఓం తాపత్రయవినాశాయ నమః
ఓం చక్షుప్రదాయకాయ నమః
ఓం హరిచరణసరోజరజో-భూషితాయ నమః
ఓం దురితకాననదావనలాయనమః
ఓం సర్వతంత్రస్వతంత్రాయ నమః
ఓం శ్రీమధ్వమతవర్ధనాయ నమః
ఓం సతతసన్నిహితాశేషదేవతా-సముదాయాయ నమః
ఓం శ్రీసుధీంద్రవరపుత్రకాయనమః
ఓం వైష్ణవసిద్ధాంతప్రతిష్ఠాపకాయనమః
ఓం యతికులతిలకాయ నమః
ఓం జ్ఞానభక్త్యాయురారోగ్య-సుపుత్రాదివర్ధనాయ నమః

ఓం ప్రతివాదిమాతంగకంఠీరవాయనమః
ఓం సర్వవిద్యాప్రవీణాయ నమః
ఓం దయాదాక్షిణ్యవైరాగ్యాదిశాలినేనమః
ఓం రామదాసపదాసక్తాయ నమః
ఓం రామకథాసక్తాయ నమః
ఓం దుర్వాదిధ్వాంతరవయే నమః
ఓం వైష్ణవేందీవరేందవే నమః
ఓం శాపానుగ్రహశక్తాయ నమః
ఓం అగమ్యమహిమ్నే నమః
ఓం మహాయశసే నమః
ఓం శ్రీమధ్వమతదుగ్ధాబ్ధిచంద్రమసే నమః
ఓం పదవాక్యప్రమాణ పారావార పారంగతాయ నమః
ఓం యోగీంద్ర గురవే నమః
ఓం మంత్రాలయ నిలయాయ నమః
ఓం పరమహంసపరివ్రాజకాచార్యాయ నమః
ఓం సమగ్రటీకావ్యాఖ్యాకర్త్రే నమః
ఓం చంద్రికాప్రకాశకారిణే నమః
ఓం సత్యాధి రాజాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం ప్రత్యక్షఫలదాయ నమః
ఓం జ్ఞానప్రదాయకాయ నమః
ఓం సర్వపూజ్యాయ నమః
ఓం తర్కతాండవ వ్యాఖ్యాకర్త్రే నమః
ఓం కృష్ణోపాసకాయ నమః
ఓం కృష్ణద్వైపాయనసుహృదే నమః
ఓం ఆర్యానువర్తినే నమః
ఓం నిరస్తదోషాయ నమః
ఓం నిరవద్యవేషాయ నమః
ఓం ప్రత్యర్థిమూకత్వనిదానభాషాయ నమః
ఓం యమనియమాసన ప్రాణాయామ

ప్రత్యాహార ధ్యానధారణసమాధ్యష్టాంగ
యోగానుష్ఠాననిష్ఠాయ నమః
ఓం సాంగామ్నాయకుశలాయ నమః
ఓం జ్ఞానమూర్తయే నమః
ఓం తపోమూర్తయే నమః
ఓం జపప్రఖ్యాతాయ నమః
ఓం దుష్టశిక్షకాయ నమః
ఓం శిష్టరక్షకాయ నమః
ఓం టీకాప్రత్యక్షరార్థ ప్రకాశకాయ నమః
ఓం శైవపాషండమతధ్వాంత భాస్కరాయ నమః
ఓం రామానుజమతమర్దకాయ నమః
ఓం విష్ణు భక్తాగ్రేసురాయ నమః
ఓం సదోపాసితహనుమతే నమః
ఓం పంచభేదప్రత్యక్షస్థాపకాయ నమః
ఓం అద్వైతమూలనికృంతనాయ నమః
ఓం కుష్ఠాదిరోగనాశకాయ నమః
ఓం అగ్ర్యసంపత్ప్రదాత్రే నమః
ఓం బ్రాహ్మణప్రియాయ నమః
ఓం వాసుదేవచలప్రతిమాయ నమః
ఓం కోవిదేశాయ నమః
ఓం బృందావనరూపిణే నమః
ఓం బృందావనాంతర్గతాయ నమః
ఓం చతురూపాశ్రయాయ నమః
ఓం నిరీశ్వరమతనివర్తకాయ నమః
ఓం సంప్రదాయప్రవర్తకాయ నమః
ఓం జయారాజముఖ్యాభిప్రాయవేత్రవే నమః
ఓం భాష్యటీకాద్యవివృద్ధ గ్రథకర్త్రే నమః
ఓం సదాస్వస్థానక్షేమచింతకాయ నమః
ఓం కాషాయచేలభూషితాయ నమః
ఓం దండకమండలుమండితాయ నమః

ఓం చక్రరూపహరినివాసాయ నమః
ఓం లసదూర్ధ్వపుండ్రాయ నమః
ఓం గాత్రధృతవిష్ణుధరాయ నమః
ఓం సర్వసజ్జనవందితాయ నమః
ఓం మాయికర్మందిమతమర్ధకాయ నమః
ఓం వాదవళ్యర్థవాదినే నమః
ఓం సాంశజీవాయ నమః
ఓం మాధ్యమికమదవనకుఠారాయ నమః
ఓం ప్రతిపదంప్రత్యక్షరంభాష్యటీకార్థస్వారస్యగ్రాహిణే నమః
ఓం అమానుషవిగ్రహాయ నమః
ఓం కందర్పవైరిణే నమః
ఓం వైరాగ్యనిధయే నమః
ఓం భాట్టసంగ్రహకర్త్రే నమః
ఓం దూరీకృతారిషడ్వర్గాయ నమః
ఓం భ్రాంతివేషవిదూరాయ నమః
ఓం సర్వపండితసమ్మతాయ నమః
ఓం అనంతబృందావన నిలయాయ నమః
ఓం స్వప్నభావార్థవక్త్రే నమః
ఓం యథార్థవచనాయ నమః
ఓం సర్వగుణసంమృద్ధాయ నమః
ఓం అనాద్యవిచ్ఛిన్నగురుపరంపరోపదేశలబ్ధమంత్రజప్త్రేనమః
ఓం ధృతసర్వవ్రతాయ నమః
ఓం రాజాధిరాజాయ నమః
ఓం గురుసార్వభౌమాయ నమః
ఓం శ్రీమూలరామార్చక శ్రీరాఘవేంద్రాయతీంద్రాయ నమః

ఇతి రాఘవేంద్ర గుర్వష్టోత్తరం సంపూర్ణం

శ్రీకృష్ణార్పణమస్తు

శ్రీ మఠమున సేవాపట్టిక

1.	కనకరథోత్సవసేవ	5000	21.	సామూహిక సత్యనారాయణపూజ (హుణ్ణిమో మాత్ర)	50
2.	కనకవచనసమర్పణసేవ	2500	22.	కార్తికదీపోత్సవ	150
3.	సర్వసమర్పణసేవ	2000	23.	ఘృతనందాదీప	350
4.	రజతరథోత్సవ	1000	24.	తైలనందాదీప	150
5.	అంబారిసేవ	1001	25.	సర్వసిద్ధియంత్ర	25
6.	పూర్ణసేవ	500	26.	సంతానయంత్ర	25
7.	కనకమహాపూజ	500	27.	భీతియంత్ర	25
8.	మహాపూజ	250	28.	నామకరణ	50
9.	సర్వసేవ	200	29.	కర్ణవేధ	50
10.	ఉత్సవరాయరపాదపూజ	200	30.	అన్నప్రాశన	50
11.	పంచామృత	50	31.	జావళ	100
12.	క్షీరాభిషేక	50	32.	అక్షరాభ్యాస	50
13.	ఉత్సవరాయరఫల పంచామృతం	100	33.	ఉపనయన	250
14.	అర్చనసహిత హస్తోదక	30	34.	నాగప్రతిష్ఠ	250
15.	శ్రీవాయుస్తుతిపురశ్చరణ(శుద్ధోదక) భానువారం నుండి శుక్రవారం వరకు	200	35.	ఉద్యాపనె	250
16.	శ్రీవాయుస్తుతి పునశ్చరణ (మధుఅభిషేక) శనివారమాత్రం	500	36.	పరిమళప్రసాదసమర్పణ	15
17.	సేవా సంకల్ప	25	37.	పవమాన హోమం	2500
18.	సత్యనారాయణపూజ	200	38.	ధత్వంతరిహోమ	2500
19.	ఉంజల్‌సేవ	250	39.	నవగ్రహహోమ	2000
20.	ప్రత్యక్షగజవాహనోత్సవ	200	40.	సుదర్శనహోమ	2000
			41.	మృత్యుంజయహోమ	2000
			42.	నక్షత్రశాంతి	2000

శ్రీ హంసనామక పరమాత్ముని సాక్షాత్పరంపరమైన శ్రీమన్మధ్వాచార్యుల మూలమహాసంస్థానమని,విద్యామఠమని ప్రసిద్ధమైన శ్రీరాఘవేంద్రస్వాముల వారి మఠపు గురుపరంపరను సర్వజనుల అవగాహనకై ఇవ్వబడినది.

1. శ్రీహంసనామక పరమాత్మ
2. శ్రీచతుర్ముఖ బ్రహ్మదేవుడు
3. శ్రీసనక తీర్థులు
4. శ్రీ సనందన తీర్థులు
5. శ్రీ సనత్కుమార తీర్థులు
6. శ్రీ సనాతన తీర్థులు
7. శ్రీ దూర్వాస తీర్థులు
8. శ్రీ జ్ఞాననిధి తీర్థులు
9. శ్రీ గరుడవాహన తీర్థులు
10. శ్రీ కైవల్య తీర్థులు
11. శ్రీ జ్ఞానేశ తీర్థులు
12. శ్రీ పర తీర్థులు
13. శ్రీ సత్యప్రజ్ఞ తీర్థులు
14. శ్రీ ప్రాజ్ఞ తీర్థులు
15. శ్రీ అచ్యుత ప్రేక్షాచార్యులు
16. శ్రీ మన్మధ్వాచార్యులు మాఘ శుక్ల 9
17. శ్రీ పద్మనాభతీర్థులు కార్తీక కృష్ణ 14
18. శ్రీ నరహరి తీర్థులు పుష్య కృష్ణ 7
19. శ్రీ మాధవ తీర్థులు భాద్రపద కృష్ణ 30
20. శ్రీ మదక్షోభ్య తీర్థులు మార్గకృష్ణ 5
21. శ్రీ జయ తీర్థులు ఆషాఢ కృష్ణ 5 (శ్రీమట్టీకాచార్యులు)
22. శ్రీ విద్యాధిరాజతీర్థులు వైశాఖ శుక్ల 3
23. శ్రీ కవీంద్ర తీర్థులు చైత్రశుక్ల 9
24. శ్రీ వాగీశ తీర్థులు చైత్ర కృష్ణ 3
25. శ్రీ రామచంద్ర తీర్థులు వైశాఖ శుక్ల 10
26. శ్రీ విభుధేంద్ర తీర్థులు మార్గశుక్ల 6
27. శ్రీ జితామిత్ర తీర్థులు మార్గ కృష్ణ 30
28. శ్రీ రఘునందనతీర్థులు కార్తీక కృష్ణ 8
29. శ్రీ సురేంద్ర తీర్థులు పుష్య శుక్ల 12
30. శ్రీ విజయీంద్ర తీర్థులు జ్యేష్ఠ కృష్ణ 13
31. శ్రీ సుధీంద్ర తీర్థులు ఫాల్గుణ కృష్ణ 2
32. శ్రీ రాఘవేంద్ర తీర్థులు (శ్రీగురుసార్వభౌములు) శ్రావణకృష్ణ 2
33. శ్రీ యోగీంద్రతీర్థులు మాఘ శుక్ల 10
34. శ్రీ సూరీంద్ర తీర్థులు జ్యేష్ఠ శుక్ల 2
35. శ్రీ సుమతీంద్ర తీర్థులు మాఘ శుక్ల10
36. శ్రీ ఉపేంద్రతీర్థులు ఆశ్వయుజకృష్ణ12
37. శ్రీ వాదీంద్ర తీర్థులు జ్యేష్ఠశుక్ల 9
38. శ్రీ వసుధేంద్ర తీర్థులు ఆశ్వ కృష్ణ 7
39. శ్రీ వరదేంద్ర తీర్థులు ఆషాఢ శుక్ల 6
40. శ్రీ ధీరేంద్రతీర్థులు ఫాల్గుణ శుక్ల 13
41. శ్రీ భువనేంద్రతీర్థులు వైశాఖకృష్ణ 7
42. శ్రీ సుబోధేంద్ర తీర్థులు చైత్రకృష్ణ 3
43. శ్రీ సుజనేంద్రతీర్థులు కార్తీక కృష్ణ 8
44. శ్రీ సుజ్ఞానేంద్ర తీర్థులు శ్రావణకృష్ణ4
45. శ్రీ సుధర్మేంద్ర తీర్థులు పుష్య కృ. 5
46. శ్రీ సుగుణేంద్ర తీర్థులు మార్గ శు. 15
47. శ్రీ సుప్రజ్ఞేంద్ర తీర్థులు మాఘ కృ 6
48. శ్రీ సుకృతీంద్ర తీర్థులు ఆశ్వ శు. 10
49. శ్రీ సుశీలేంద్ర తీర్థులు ఆషాఢ శు. 3
50. శ్రీ సువ్రతీంద్ర తీర్థులు వైశాఖ శు 12
51. శ్రీ సుయమీంద్ర తీర్థులు పుష్య శు. 2
52. శ్రీ సుజయీంద్ర తీర్థులు మాఘ శు 4
53. శ్రీ సుకమీంద్ర తీర్థులు చైత్ర కృ. 2

శ్రీ హంసనామక పరమాత్ముని పరంపరలో ప్రస్తుత పీఠాధిపతులు

1008 శ్రీ సుయతీంద్ర తీర్థ శ్రీపాదులవారు

మంత్రాలయము పరిసరంలో ఉండు పవిత్ర స్థలములు

ఇభరామపురం

మహామహితులైన శ్రీకృష్ణాచార్యులు దేవాంశసంభూతులు. వీరు పంచముఖి హనుమదుపాసకులు. ఉన్నచోటె తిరుపతి తిమ్మప్పుని బ్రహ్మోత్సవమును చూపించినారు. వీరికి భక్తులు అప్పావరు అని ప్రీతితో పిలిచి గౌరవిస్తారు. వీరు స్నానం చేసేటప్పుడు విచిత్రమైన దేవలోకమున సుగంధపు సువాసన చుట్టూ వెదజెల్లి ఘుమఘుమాయమానంగా ఉండేదట. వీరుస్నానంచేసిన నీటిని ఒళ్ళుకు రాసుకున్నవారి కుష్టరోగాదులు పరిహారమాయేదట. వీరు శ్రీరాయర అంతరంగభక్తులై ఉండిరి. మంత్రాలయము నుండి 5 కిలోమీటర్ దూరంలో ఇభరామపురము ఉన్నది. శ్రీరాయర ఆరాధనకు 15 దినములు ముందుగా ఇభరామపురంలో అప్పావర ఆరాధన వారి వంశజులు జరుపుతారు.

కొండాపురం

ఇక్కడ శ్రీమఠము యొక్క పరంపరలో వచ్చిన శ్రీభువనేంద్రతీర్థులు ప్రతిష్ఠాపనంచేసిన చిన్న ఆంజనేయవిగ్రహమున్నది. ఇక్కడ చాతుర్మాస్యదీక్ష ముగించిన మంత్రాలయ ప్రస్తుత పీఠాధిపతులు సీమోల్లంఘనకొరకువచ్చి దర్శనము చేయు సంప్రదాయమున్నది. ఇటీవల శ్రీమఠం నుండి బృహత్తరమైన గోశాల ఒకటి ప్రస్తుత పీఠాధిపతులచే నిర్మించబడి వందలాదిగోసంరక్షణఅవిచ్ఛిన్నంగా జరుగుతున్నది. ఇక్కడినుండి వచ్చె గోక్షీరం నుండియే శ్రీరాయర పంచామృతము ప్రతిరోజు జరుగుతుంది. కొండాపురము మంత్రాలయము నుండి 2 కిలోమీటర్ దూరంలో ఉన్నది.

మాధవరమున వాగు యొక్క తీరము

ఇక్కడ త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు అడవిలో సీతను వెతుకుతూ వచ్చినప్పుడు 7 ఘడియలు విశ్రమించినాడట. అదే రాతినుండి ప్రస్తుత బృందావనము శ్రీరాయర ఆజ్ఞతో ఆడవాని యొక్క దివాను వెంకణ్ణపంతు చేపించినాడట. ఇది మంత్రాలయం నుండి 6 కిలోమీటర్ దూరంలో ఉన్నది.

శ్రీపంచముఖీ క్షేత్రము (గాణధాళ)

ఇప్పటికి ఇంచుమించు 350 సంవత్సరముల వెనుక కొండమీద తను శ్రీరాయర తపస్సుకు మెచ్చి సన్నిహితుడై ఉన్నానని పంచముఖిహనుమంతదేవుడు శ్రీ అనంతాచార్యులకు ప్రత్యక్షమై తనుండె చోటును చూపించి ఆ రాతిబండలోనే లీనమైనాడట. ఇలా సదా భక్తులతో పూజాసేవాదులను స్వీకరించి వరము ఇచ్చె పంచముఖిహనుమంతుని జాగ్రతస్థలము గాణధాళ గ్రామం నుండి 2 కిలోమీటర్లదూరంలో ఉన్నది. మంత్రాలయనుండి గాణధాళము పంచముఖీ క్షేత్రము 22 కిలోమీటర్లదూరంలో ఉన్నది.

బిచ్చాలె

శ్రీరాయరస్తోత్ర కర్తృవులైన శ్రీఅప్పణాచార్యులు శ్రీరాయర అంతరంగ భక్తులు, వారు రచించిన ఆ స్తోత్రమునకు శ్రీగురురాజులవారే బృందావనలో నుండి అంగీకారము సూచించినారు. తమ ప్రియశిష్యుని స్థలమైన ప్రకృతి రమ్యమైన నయనమనోహరంగాఉండు మంత్రసిద్ధికి యోగ్యస్థానమైన బిచ్చాల గ్రామంలో శ్రీరాయరు అనేక సంవత్సరములు తపమును ఆచరించియుండిరి. వారు తపస్సు చేసిన స్థలానికి జపదకట్టె అని అందరూ అంటారు. ఈ క్షేత్రం చాలా పురాతనమైనది. ఇక్కడ శ్రీపాదరాజులు స్థాపించిన ఉగ్ర నారసింహ దేవుని సన్నిధానం బహుజాగ్రత్తగా ఉన్నది. దీనికి ముందుగా ఇక్కడ వేలాది నాగరాజ ప్రతీకములను చూస్తె ఇది ఒక పెద్ద నాగక్షేత్రమని ఎలాంటి వారికైన అర్థమౌతున్నది. మంత్రాలయనుండి బిచ్చాల గ్రామం ఇంచుమించు 22 కిలోమీటర్ల దూరంలో వున్నది. మంత్రాలయనుండి గిలెసు గూరుక్యాంప్‌కు వచ్చి అక్కడినుండి బస్సు, ఆటో లేక జీపు మూలకంగా బిచ్చాలయొక్క జపదకట్టెకు సందర్శనానికి పోవచ్చును. ఇటీవల ఇక్కడ ధర్మకర్మములను శ్రీ అప్పణాచార్యుల వంశస్థులైన బాడద రామాచార్యులు నిర్వహించుచున్నారు.

ఆదవాని

ఇక్కడ శ్రీవ్యాసరాజులు ప్రతిష్ఠ చేసిన ప్రాణప్రతీకములున్నాయి. కొండపైన రణమండలప్రాణదేవుడు ఆరుబైట ప్రతిష్ట అయినాడు మరియు కొండ కిందభాగములో శ్రీమంగరాయ అను పేరుతో ప్రసిద్ధిగాంచిన ప్రాణదేవుని సన్నిధానమున్నది. ఈ మంగరాయుని సన్నిధానమందు శ్రీవిజయ

దాసులు శ్రీగోపాలదాసులకు దాసదీక్ష ఇచ్చినస్థలం. ప్రత్యక్షముగా మంగరాయునితో సంభాషణంచేసిన, అపరోక్షజ్ఞానులైన కూడ్లి ఆర్య శ్రీఅక్షోభ్య తీర్థుల పరంపరలో వచ్చిన, అనేకసారి తమ సర్వస్వమును దానంచేసిన, వైరాగ్యశిఖామణులైన శ్రీరఘుప్రేమతీర్థులవారి బృందావనం కూడ ఇదే ఆదవానియొక్క రైల్వేగేటుదగ్గర ఉన్నది. మంగరాయుడు, రణమండల ఆంజనేయుడు, రఘుప్రేమతీర్థుల సన్నిధానములు ఇక్కడచూడదగినవి.

చిప్పగిరి

దాసచతుష్టయుల్లో ఒకరైన సాక్షాత్ పురందరదాసులచే దాసదీక్ష పొందిన భృగుఋషియొక్క అవతారులైన శ్రీ విజయదాసులు తమ జీవితం చివరికాలంలో సాధనము చేసిన స్థలం చిప్పగిరి. ఇక్కడ ఉండు బావిలో రోజూ స్నానానుష్ఠానములను విజయదాసులవారు చేస్తుండిరి. ఆ క్షేత్రమున యజమానికి మన దేవుడు నీ బావిలో ఉన్నాడు అని చెప్పగా అవాక్కైన పొలం యజమాని దేవుడుంటే ఆ పొలమునె మీకు ధారాదత్తం చేస్తాను అని చెప్పెను. ఒక మెట్లును తిప్పి చూడగా కనబడిన శ్రీగోపాలకృష్ణమూర్తితో అవాక్కైన పొలం యజమాని ఆ క్షేత్రమును శ్రీ విజయదాసులకు ధారాదత్తం చేసినాడు. ఇక్కడ శ్రీకృష్ణుని ఉపాసనము చేయుచూ జీవతమున చివరిక్షణం గడపిన శ్రీవిజయదాసులు హరిధ్యానపరాయణులైరి. ఈ క్షేత్రం మంత్రాలయం నుండి ఇంచుమించు 80 కిలోమీటర్ దూరంలో వున్నది. మంత్రాలయం నుండి బీదవానికి వచ్చి గుంతకల్లుకు పోయె బస్సుకు ఎక్కితె ఆలూరు మార్గములంగా చిప్పగిరి చేరువచ్చును. కార్తికశుద్ధ దశమినాడు ఇక్కడ భక్తసమూహము శ్రీవిజయదాసుల ఆరాధనను రంగరంగవైభవంగా గొప్పగా ఆచరిస్తారు.

ఉరుకుంది

ఉరుకుంది ఈరణ్ణ అని ప్రసిద్ధిగాంచిన అశ్వత్థనరసింహుని సన్నిధానం ఇక్కడున్నది. శ్రావణ కార్తీకమాసములలో ఇక్కడ విశేషపూజా ఉత్సవాదులు జరుపుతారు. ఆదవాని నుండి ఉరుకుందికి బస్సు సౌకర్యమున్నది.

బుడుముల దొడ్డి

శ్రీవ్యాసరాజప్రతిష్ఠిత ప్రాణదేవుని జాగ్రతస్థలమిది. ఉరుకుంది నుండి ముందకు ఇంచుమించు 10 కిలోమీటర్ దూరంలో ఈ క్షేత్రమున్నది.

సాక్షాత్తుగా వరమును ఇచ్చు హనుమడని ప్రసిద్ధిగాంచిన ఈ గ్రామమున చుట్టుపక్కన పల్లెటూళ్ళవారు ఇక్కడ వచ్చి మొక్కుకుంటారు.

బసవనదొడ్డి

ఇక్కడ జనమేజయుడు ప్రతిష్ఠాపనంచేసిన ప్రాణదేవుని సన్నిధానమున్నది. ప్రతి సంవత్సరం కార్తీకమాసమున శుద్ధనవమి నుండి పున్నమి వరకు ఇక్కడ ప్రాణదేవునికి లక్షతులసీ అర్చనం జరుపుతారు.

పాండవగల్లు

పాండవులు ప్రతిష్ఠాపనం చేసిన ప్రాణదేవునిసన్నిధానం ఇక్కడ ఉన్నది. ఆదవాని నుండి మంత్రాలయమునకు పోయె మార్గమధ్యంలో ఈ క్షేత్రమున్నది.

మానవి

శ్రీనరసింహోపాసకులై అణుసుధా అని ఖ్యాతిగాంచిన శ్రీహరికథామృతసారమును గ్రథమును రచించిన, రంగవలిద దాసులని ప్రసిద్ధులై శ్రీ జగన్నాథదాసుల సన్నిధానం మానవిలో ఉన్నది. ఇక్కడే హరికథామృతసారమును రచించినారని ఇతిహాసము నుండి తెలుసున్నది. దాసులున్నప్పుడు వారు ఆనుకొని కూర్చొని ఉండె స్తంభానికి ఇప్పుడు నిత్యమూ అలంకారమును పూజలను జరుపుతారు. మంత్రాలయ నుండి మానవి ఇంచుమించు 100 కిలోమీటర్లు దూరంలో ఉన్నది.

నవవృందావనము

శ్రీమదాచార్యుల పరంపరలో వచ్చిన శ్రీపద్మనాభాది యతులు సన్నిహితులైన పుణ్యస్థలము. ఇక్కడ 16 వృందావనములు ఉండెవట కాలక్రమముగా ప్రవాహంలో కొన్ని వృందావనములు తెలిపోయి ఉండవచ్చునని కొందరు చరిత్రకారులు సిద్ధపరిచారు. 9 వృందావనములలో మేము భక్తిచేస్తె నవవిధభక్తి పరమాత్మునిలో అతిశయముగా పెరిగి మోక్షాది పురుషార్థములు కలుగుటలో సందేహము లేదు. దీనికి కాలాద్రి అనిపేరుకూడ ఉన్నది. ఇది మంత్రాలయ నుండి మానవిమార్గంగా గంగావతికి పోయి ఆ మూలకంగా అనేగుందికి వచ్చి తరువాత పడవలో నదీదాటి నవవృందావన గడ్డకు పోవలసి ఉంటుంది.

చీకలపరివి

శ్రీవిజయదాసుల దాసప్ప కూసమ్మల ముద్దుబిడ్డె జన్మించి చాలా బీద తనం అనుభవించి, అదిచాలక పెళ్ళికూడ చేసుకొని కష్టం తట్టుకోలేక కాశీకిపోయి గంగలో దూకడానికి యోచిస్తుండగా శ్రీపురందరదాసులవారు అనుగ్రహం చేసి కలలో వ్యాసకాశికి వారిని తొలుకుపోయి ఉపదేశంచేసి విజయవిఠలాంకితమును ఇచ్చి అనుగ్రహించగా, మహిమోపేతులై శ్రీ విజయదాసులైరి వారు పలుకినదే వేదమాయెను. మరల చీకలపరవికి వచ్చి అశ్వత్థనరసింహుని సన్నిధిలో కాశినుండి తెచ్చిన (సాణేకల్లు) పెట్టిరి. దానిమీద పెట్టిన బియ్యాన్ని స్వీకరించిన భక్తుల సమస్త వ్యాధులూ పటా పంచలై ఆరోగ్యము చేకూరుతుంది. ఇప్పటికీ సానరాతిమీదున్న బియ్యమును అక్కడ అర్చకులు ప్రసాదరూపంగా ఇస్తారు. అది ధన్వంతరివలె సమస్త రోగాలను పరిహరిస్తుంది. ఈ స్థలం మానవినుండి ఇంచుమించు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

కల్లూరు

కొల్లాపూర్ మహాలక్ష్మి సాణరాతిమీద ఉద్భవమైన స్థలం కల్లూరు. ప్రతి సంవత్సరం కొల్లాపురం ఉత్సవానికి పోవు ఆచార్యులకు వృద్ధాప్యకార ణంగా పోవడం సాధ్యంకానప్పుడు కలలో దర్శనమిచ్చిన లక్ష్మీదేవి సానరాతి మీద వెలసినానని ఆనతి ఇచ్చిందట. ఆ దినం నుండి భక్తులు తండోప తండముగా వచ్చి మొక్కుపెట్టి ఇష్టార్థము సిద్ధించిన పిదపవచ్చి నైవేద్యం చేపించే పద్ధతి ఆనవాయితిగా వచ్చింది. ఈ స్థలం రాయచూరు నుండి 25 కిలోమీటరు దూరంలో ఉన్నది.

కొప్పరము

కృష్ణానది ఒడ్డున రావిచెట్టులో వెలసిన నారసింహ క్షేత్రమిది. అశ్వత్థ వృక్షం శ్రీనారసింహ సాలిగ్రామము బైటవచ్చి సాక్షాత్తుగా నరహరి ఉండు టను బయలు చేసెనట. బహుజాగృత స్థలమిది. రాయచూరు నుండి దేవ దుర్గానికి వచ్చాక అక్కడనుండి 5 కిలోమీటరు దూరంలో కొప్పర క్షేత్ర మున్నది. జీపులు దేవదుర్గ నుండి పోవును.

మొసరకల్లు

శ్రీ గోపాలదాసులు పుట్టి పెరిగిన స్థలం మొసరకల్లు. రాయచూరు నుండి ఇక్కడికి బస్సు సౌకర్యమున్నది.

ముడుమాల మరియు గుడేబల్లూరు

శ్రీరాయరు కంటె మొదటే శ్రీసుధీంద్రతీర్థం నుండి సంన్యాసదీక్షను స్వీకరించిన ఆశ్రమజ్యేష్ఠులైన శ్రీయాదవేంద్రతీర్థులవారు శ్రీమూలరాముని సేవను కొన్నిదినములు చేసి పునః సంస్థానమును శ్రీగురురాజులకే ఇచ్చి విరక్తులైన వీరు కృష్ణాతీరమైన ముడుమాలలో తపశ్చర్యచేస్తూ చివరికి అక్కడే వృందావనస్థులైరి. రాయచూరు నుండి హైదరాబాద్‌కు పోయే దారిలో గుడేబల్లూరులో దిగి అక్కడ స్వయంవ్యక్త శ్రీశ్రీనివాస దేవుని దర్శనం చేసుకొని అటునుంచి ఆటోలో 8కిలోమీటర్లు దూరముండె ముడుమాల యొక్క కృష్ణాతీరానికి పోయి శ్రీయాదవేంద్రతీర్థులవారి బృందావనమును దర్శించవచ్చును.

జితామిత్రగడ్డె

శ్రీజితామిత్రతీర్థులు కృష్ణానదియొక్క నడుమ ఉండె గడ్డలో తపస్సు చేస్తూ మరియు తమ శిష్యులకు పాఠప్రవచనముచేస్తూ నివసించిరి. ఒకసారి ప్రవాహం వచ్చినపుడు శిష్యులందరూ ఒడ్డుకు చేరుకున్నా శ్రీపాదులవారు మాత్రం ప్రవాహనీటిలోనె మునిగి ఒకవారం వరకు తపస్సు చేస్తూ ప్రవా హము దిగిన తరువాత బైటవచ్చారట. ఇంకొకసారి ప్రవాహం వచ్చినపుడు నీటిలోనే అదృశ్యులైయ్యారట. శిష్యులందరూ భయంతో ఉండగా వారికలలో దర్శనమిచ్చి ఇక్కడున్న గోనవృక్షంలో సన్నిహితులై ఉన్నాము. దానికి పూజాదులను చేయండి అని అణతి ఇచ్చారు. అలాగే పలుమందికి అనేక నిదర్శనములు కూడా జరిగినవి. ఇది కృష్ణాస్టేషన్ నుండి 7 కిలోమీటర్ల దూరంగా ఉన్నది. నదిఒడ్డు గుంటపోయెద్దైతె 6–7 కిలోమీటర్ నడుచు కుంటూ పోవొచ్చు.

సంకాపురం

శ్రీ గోపాలదాసులు 12 సంవత్సరం శ్రీప్రాణదేవుని సన్నిధిలో 12 సంవత్సరం గాయిత్రీ మంత్రపురశ్చరణం చేసి సిద్ధిపొంది త్రికాలజ్ఞానమును

పొందిన స్థలం. మంత్రాలయం నుండి యరగేర మూలకంగా ఐజకు పోవు దారిలో ఈ క్షేత్రమున్నది.

ఉత్తనూరు

శ్రీగోపాలదాసులు గురువులైన శ్రీవిజయదాసులతో దీక్షపొంది వారి ఆజ్ఞతో ఈ ఉత్తనూరుకు వచ్చి ఇక్కడ శ్రీవెంకటేశ్వరదేవుని ఉపాసనము చేస్తూ తమశేష జీవితము గడపినారట. ఈ క్షేత్రం కూడ ఐజకు పోవుదారి లోనె ఉన్నది.

మొదలకల్లు

దాసపరంపరలో అపరోక్షజ్ఞానులలో చివరిదాసులని ప్రసిద్ధిగాంచిన అర్జునాంశసంభూతులైన శ్రీశేషదాసులు తమ నియతగురువైన శివుణ్ణి ఉపాసన చేసి అపరోక్షము పొందిన స్థలం మొదలకల్లు. ఇక్కడ స్వయంవ్యక్త శ్రీనివాసుని సన్నిధానమున్నది. ఈ సన్నిధానంలో శ్రీశేషదాసుల ప్రార్థన మేరకు శ్రీ వేంకటేశుని పాదసన్నిధిలో గంగాదేవి ప్రత్యక్షురాలైంది. దాని గురుతుగా ఇప్పటికీ గంగాదేవి సన్నిధానముండటం మేము చూడవచ్చును. ఇప్పటికీ శ్రీశేషదాసులను సేవచేసి భక్తులు భూతప్రేతబాధలను పోగొట్టు కుంటున్నారు.

వేణీ సోమపురం

తమకు ఈజన్మలో అపరోక్షము లేదు అనె శ్రీగోపాలదాసుల భవిష్య వాణిని విని ఐజి ఆచార్యులు సంన్యాసాశ్రమం స్వీకరించు మూలకంగా వేరే జన్మముపొంది అపరోక్షులైన మహావిద్వాంసులు శ్రీవ్యాసతత్త్వజ్ఞతీర్థులు ఉండు స్థలం వేణీసోమపురము. వీరు సారస్వత ప్రపంచానికి ప్రాకృతభాషలో సంస్కృతభాషలో బహువిధముగా శ్రీమదాచార్యుల సేవచేసియున్నారు. ఐజనుండి ఇంచుమించు 12 కిలోమీటరు దూరంలో తుంగభద్రానదీ ఒడ్డు మీద వేణీసోమపురం ఉన్నది.

చింతరేవల

శ్రీవ్యాసరాజులచే ప్రతిష్ఠితమైన ప్రాణదేవుని సన్నిధానమున్నది. దేవుడు బహు ఉగ్రంగా ఉండడంవల్ల సేవించువారికి అనుకూలంగా ఉండాలని అక్కడ సేవ చేయుటకు వచ్చి శ్రీ మొదకల్లు శేషదాసులు యంత్రమును

ప్రతీకమున కింద స్థాపించినారట. ఆ దినం నుండి దేవుడు సౌమ్యంగా మారి భక్తుల అభీష్టలను పూరిస్తున్నాడని ప్రతీతి ఉన్నది.

రాజోళి

శ్రీరాయరపరంపరలో వచ్చిన శ్రీభువనేంద్రతీర్థుల వృందావనం తుంగభద్రానదితీరమైన రాజవళ్ళిలో ఉన్నది. వీరు శ్రీవ్యాసతత్త్వజ్ఞ తీర్థులకు యత్యాశ్రమము ఇచ్చిన గురువులు. వీరికాలంలో మఠానికి అనేక మాన్య ములు దొరకి శ్రీమఠము మంచి ఉచ్చస్థితిలో ఉండేది.

బీచపల్లి

శ్రీ వ్యాసరాజప్రతిష్ఠితమైన శ్రీప్రాణదేవుడు కృష్ణానది ఒడ్డైన బీచపల్లిలో ఉన్నది.

శ్రీమద్ రాఘవేంద్ర స్వామివారి సంక్షిప్త జీవన మాహితి

1. మూలరూపం – శంకుకర్ణ
2. అవతారములు – శ్రీప్రహ్లాదరాయలు, శ్రీ బాహ్లీకరాజులు, శ్రీ వ్యాసరాజులు, శ్రీరాఘవేంద్ర స్వాములవారు
3. షాష్టికవంశము – బీగముద్ర ఇంటితనము
4. గోత్రము – గౌతమ
5. ముత్తాత – శ్రీకృష్ణభట్టువారు
6. తాత – శ్రీ కనకాచలభట్టు వారు
7. తండ్రి – శ్రీ తిమ్మణ్ణభట్టు వారు
8. తల్లి – హ॥కుం॥సౌ॥ గోపికాంబ
9. అక్క – హ॥కుం॥సౌ॥ వేంకటాంబ
10. అన్న – శ్రీగురురాజాచార్యులు
11. జననం క్రీ.శ. 1595 శ్రీ మన్మథనామ సంవత్సరం ఫాల్గుణశుక్ల సప్తమి గురువారము
12. జనన నక్షత్రం – మృగశిర, వృషభరాశి
13. జన్మస్థలం – భువనగిరి
14. పూర్వాశ్రమపు పేరు – శ్రీ వేంకటనాథ

15. అక్షరాభ్యాసం – క్రీ.శ. 1597 / 98
శ్రీ హేమలంబి నామ సంవత్సరం
16. ప్రాథమిక గురువులు – బావ శ్రీ లక్ష్మీనరసింహాచార్యులు
17. ఉపనయనం క్రీ.శ. 1602 శ్రీ శుభకృత్ నామ సంవత్సరం
18. ఉన్నతవిద్యాభ్యాసం శ్రీ సుధీంద్రతీర్థ స్వాములవారి యందు (కుంభకోణం)
19. వివాహం క్రీ.శ. 1614 శ్రీ ఆనందనామ సంవత్సరం
20. భార్య సరస్వతీ బాయి
21. పూర్వాశ్రమపు కుమారులు – శ్రీలక్ష్మీనారాయణాచార్యులు
22. సన్యాసం స్వీకరించుటకు సూచనలు స్వప్నంలో విద్యాదేవి అయిన శ్రీ సరస్వతీదేవి
23. సన్యాసం స్వీకారం క్రీ.శ.1621 శ్రీదుర్మతినామ సంవత్సరం ఫాల్గుణ శుక్ల విదియ
24. ఆశ్రమ నామం – శ్రీరాఘవేంద్రతీర్థులు
25. ఆశ్రమం ఇచ్చిన గురువులు – శ్రీ సుధీంద్రతీర్థులు
26. గ్రంథాలు శ్రీ పరిమళ మొదలగు 48 గ్రంథాలు
27. బిరుదులు – మహాభాష్య వేంకటభట్టాచార్యులు, పరిమళాచార్యులు
28. ఆశ్రమ శిష్యులు – శ్రీ యోగీంద్రతీర్థులు
29. బృందావన ప్రవేశం – క్రీ.శ. 1671 శ్రీ విరోధినామ సంవత్సరం శ్రావణ కృష్ణపక్షం విదియ శుక్రవారం
30. బృందావన స్థలం – తుంగభద్ర నదీతీరం మంచాలె (మంత్రాలయం)

పంచముఖి క్షేత్రపరిచయము

ఆధ్యాత్మికంగా ప్రపంచంలోనే విశిష్టస్థానాన్ని పొందిన మన భారత దేశంలో ఎన్నో పుణ్యక్షేత్రాలున్నాయి. ప్రత్యేకంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలేని ఊరంటూ దాదాపు లేవనే చెప్పవచ్చును. (ఇతిహాసాల్లో) త్రేత ద్వాపరయుగాల ప్రతీకలయిన రామాయణ, భారతేతిహాసాల్లో మనకు ముఖ్యకథానాయకునిగా కనిపిస్తూ చిరంజీవిగా, కలియుగంలోనూ ప్రతి ఇంటా ఆరాధ్యదైవమై కొలువబడి, భక్తుల మనోరథాలనీడేరుస్తూ పూజలందు కుంటున్న శ్రీ ఆంజనేయస్వామి పంచముఖావతార ఉద్భవస్థలమే యీ పంచముఖి క్షేత్రము. భక్తులచే నిత్యపూజలందుకొంటున్న ఈ పుణ్యక్షేత్రం. శ్రీరాఘవేంద్ర గురుదేవులు వెలసిన, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయ మునకు ఉత్తరదిక్కున తుంగభద్రానదికి ఆవల కర్ణాటక రాష్ట్రంలో ఉన్నది. గిలెనూగూరు మండల పరిధిలోని గాణధాళ గ్రామానికి 2కిమీ. దూరంలోఉన్న ఈక్షేత్రానికి మంత్రాలయం, ఎమ్మిగనూరు, రాయిచూరు మాన్వి పట్టణాల నుండి బస్సుసౌకర్యం గలదు. ఇక ప్రైవేటు వాహనాల సంగతి సరేసరి. ఈ క్షేత్రానికి దగ్గరలోనే రాజోలిబండ ఎడమకాలువ ఏడాదిలో 11 నెలలపాటు నీటితో నిండివుంటుంది. దక్షిణానగల చేదుడు బావిలో నీరు ఎల్లపుడూ సమృద్ధిగా వుంటాయి. దేవస్థానం దిగువన దాతలు కట్టిం చిన సత్రాలు ఉన్నాయి. శ్రీ పంచముఖాంజనేయుని వ్యవహారికంగా భీమ రాయుడని, ప్రాణేశుడని, ప్రాణదేవుడని, దూళయ్య అని పలురకాల పేర్లతో పిలుస్తారు. 16వ శతాబ్దిలో శ్రీరాఘవేంద్రస్వామి ఈ క్షేత్రంలో 12సం॥ర ములు తపస్సుచేసినట్లు శిలాఫలకంమీద వ్రాయబడివుంది. దానిని బట్టి ఈ క్షేత్రం వెలుగులోనికి వచ్చి దాదాపు 370 సం॥రాలు అయినట్టుగా భావించవచ్చును. ప్రతి శని, మంగళవారాలు, అమావాస్య మొదలైన పర్వదినాలలో ఈ క్షేత్రం క్రిక్కిరిసి యుండును. భక్తులు తమ కొత్తవాహనా లను ఈ క్షేత్రానికి తీసుకువచ్చి పూజలు చేయించుకుని వెళతారు. వైశాఖ, శ్రావణ మాసాల్లో, వివాహ, కేశఖండనాది శుభకార్యాలు జరుగుతాయి. యాత్రికులకు సౌకర్యంగా సత్రాలు, నీటివసతి గలదు. కొండగుట్టలతో నిండిచెట్టు చేమతో క్షేత్రపరిసరాలతో ఆహ్లాదకరంగా వుంటుంది. విశేష మేమంటే కూర్చున్న ఆంజనేయుడు, ఉన్న ఈ క్షేత్రం విశేష మహిమలు గలదిగా పండితులు చెబుతారు. నిలుచున్న గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించే ఆలోచనలో ఉన్నట్లు అర్చకాచార్యులు సెలవిచ్చారు. కూర్చుని దర్శనమిచ్చు ఆంజనేయస్వామి, నిలుచుని ఉన్న గణపతి ఉన్న క్షేత్రాలు అరుదు. అలా వున్న క్షేత్రాలు మహిమాన్విత క్షేత్రాలుగా, సేవించినంత మాత్రాన కోర్కెల నీడేర్చే పుణ్యస్థలాలుగా పండితులు చెబుతారు. అటువంటి మహిమగల

క్షేత్రాలలో ఇది యొకటి. ఈ క్షేత్రజుడైన శ్రీ పంచముఖాంజనేయస్వామి భక్తజన మనోభీష్ట ప్రదాయకుడై అలరారుచున్నాడు. మండలంరోజులు స్వామివారిని సేవిస్తూ దేవాలయపు దక్షిణ భాగముననున్న తులసీకోట వద్ద పవళిస్తే స్వామివారు కలలో కనిపించి, తలచిన కోర్కెలు సిద్ధింపజేస్తా రని అనుభవజ్ఞులు అంటారు. దేవాలయమునకు ఉత్తర దిక్కున కొంత దూరంలో మూడు భారీ ప్రమాణపు శిలలక్రింద క్షేత్రపాలకకురాలైన ఎరుక లాంబగుడి కలదు. శక్తిస్వరూపుణియైన ఈమెకు ప్రతియేట, కొల్లాపూరు, పూనానుండి అనేకమంది భక్తులువచ్చి గాజులు, చీరె సారెలతో, పూజలు చేసుకుని వెళతారు. దేవాలయానికి తూర్పున పాదరక్షలు, ఉట్లస్థంబము, దక్షిణాన ఉట్లస్థంభము, భక్తులు కట్టించిన సత్రాలు, దుకాణములు, మంచి నీటిబావి, కొళాయిలు, పడమటి వైపున నిసర్గ నిర్మిత శిలావిమానము, స్వామి వారు విశ్రమించినట్లు చెప్పబడుచున్నా శిలాపానుపు, బిలమార్గము గలవు.

అమావాస్యరోజు భక్తులు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలనుండి వచ్చి స్వామి వారిని సేవించుకుని వెళతారు. ఆ పర్వదినమున రాత్రంతా భజన, శ్రీరామ నామస్మరణతో గడుపుతారు. ఆరోజు క్షేత్రం క్రిక్కిరిసి, జాతరను తలపింప చేస్తుంది. గుహలో శిలపై వెలసిన స్వామివారు పంచముఖాలు కల్గి యున్నారు. గర్భగుడిలోనే శ్రీవేంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవి, శ్రీహరి కూర్మావ తారములతో పాటు శ్రీరాఘవేంద్రుల బృందావనం, మూల అర్చకులు శ్రీ అనంతాచార్యుల వారు ప్రతిష్టించిన రుద్రదేవతలు గలరు. “ఈశ్వరం సర్వ భూతానాం” అన్నవిధంగా సర్వవ్యాపియైన భగవంతుడు సర్వజీవులందునూ తన, జలచర, భూవనచర, ఉభయచరావతారములజూపి మానవులకు వాటి యెడ ప్రేమకలుగునట్లు, భక్తిజనించునట్లుచేసి, సర్వజీవాత్మయై వెలుగు చున్నాడు. రాయి దైవముగాదు, నమ్మితే రాయిలో హరిలేకపోలేదు. భగవంతు డున్నాడను నమ్మకంతో గొలిచినవారికి వారు ఏ రూపంలో కొలిచినా, అసలు రూపం లేకుండా కొలచినా, వారిభక్తి, నమ్మకం ఆధారంగా వారి అభీష్టాలను తీర్చువాడే భగవంతుడు నమ్మనివారికి దుమ్ముగను, నమ్మిన వారి పాలిట సొమ్ముగాను, నిలిచే శ్రీ పంచముఖ ప్రాణదేవుని క్షేత్రమైన పంచముఖి ప్రాణదేవుని క్షేత్రమైన పంచముఖి పరిసరాల ప్రకృతి చూపరు లకు ఆహ్లాదంగా ధ్యానాసక్తులకు అనుకూలంగా వుంటుంది. ప్రతివారూ జీవితంలో ఒక్కసారైనా దర్శించదగ్గ క్షేత్రం యీ పంచముఖి.

శ్రీ రాఘవేంద్రస్వామి అష్టోత్తర శతనామావళి

ఓం శ్రీ రాఘవేంద్రాయ నమః
ఓం శ్రీ హరిప్రియాయ నమః
ఓం శ్రీ శంఖుకర్ణరూపాయ నమః
ఓం పరబ్రహ్మసేవ్యాయై నమః
ఓం మహాభక్తాయై నమః
ఓం ప్రహ్లాదరూపాయ నమః
ఓం మూలరామసేవకాయై నమః
ఓం రామనామప్రియాయ నమః
ఓం మంత్రాలయ నివాసాయ నమః
ఓం వెంకటేశ్వరవరప్రసాదాయనమః10
ఓం వెంకన్నభట్టు నామాయై నమః
ఓం సర్వహృద్వాసినే నమః
ఓం భూతావాసాయ నమః
ఓం భూత భవిష్యద్భావాయ నమః
ఓం కాలాయ నమః
ఓం కాలాతీతాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం భక్తవరదాయ నమః
ఓం జీవాధారాయ నమః 20
ఓం సర్వాధారాయ నమః
ఓం ముఖ్యప్రాణాయ నమః
ఓం మూలరూపాయ నమః
ఓం మంగళస్వరూపాయ నమః
ఓం బృందావన స్థితాయ నమః
ఓం భక్తరక్షకాయ నమః
ఓం మహాతేజాయ నమః
ఓం మహామహిమాన్వితాయ నమః
ఓం శ్రీ అన్నవస్త్రప్రదాయ నమః
ఓం శ్రీ ఆరోగ్యక్షేమదాయ నమః30
ఓం విత్తమాంగల్యదాయ నమః
ఓం బుద్ధిసిద్ధిదాతయే నమః
ఓం పుత్రమిత్రకళత్రప్రదాయనమః
ఓం యోగక్షేమప్రదాత్రే నమః
ఓం ఆపద్భాంధవాయ నమః
ఓం ఆనందాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః
ఓం పరమహంసాయ నమః 40
ఓం వ్యాసాయ నమః
ఓం వ్యాసరాజాయ నమః
ఓం వాయు,భీమరూపాయనమః
ఓం హయగ్రీవాయ నమః
ఓం హరిభక్తప్రియాయ నమః
ఓం ప్రియభక్త సేవితాయ నమః
ఓం భక్తాభయప్రదాయ నమః
ఓం శరణాగతవత్సలాయ నమః
ఓం ఆర్తత్రాణపరాయణాయ నమః
ఓం అనాథనాథదీనబంధువేనమః50
ఓం జ్ఞానస్వరూపిణీ నమః
ఓం జగత్పిత్రే నమః
ఓం భక్తి శక్తిప్రదాయ నమః
ఓం జ్ఞానవైరాగ్యదాయ నమః
ఓం కర్మధ్వంసినే నమః
ఓం మంత్రసిద్ధిప్రదాయ నమః
ఓం పంచముఖహనుమత్ప్రియాయనమః
ఓం జగన్మాతృవే నమః
ఓం దుర్గాయ నమః

ఓం దుఃఖహంత్రే నమః 60
ఓం సర్వకష్ట నివారిణే నమః
ఓం సర్వశక్తిమూర్తయే నమః
ఓం జగత్కల్యాణకారకాయ నమః
ఓం సర్వభక్తజనప్రియాయ నమః
ఓం రామాయ నమః
ఓం రాజాధిరాజాయ నమః
ఓం రాజీవలోచనాయ నమః
ఓం కృష్ణాయ నమః
ఓం కృష్ణప్రియాయ నమః
ఓం ధర్మిణే నమః 70
ఓం ధర్మరూపాయ నమః
ఓం ధర్మరక్షకాయ నమః
ఓం యజ్ఞప్రియాయ నమః
ఓం యజ్ఞ రూపాయ నమః
ఓం అగ్నియే నమః
ఓం అగ్నిప్రియాయ నమః
ఓం అగ్నిరక్షకాయ నమః
ఓం అసహాయ సహాయ నమః
ఓం నామప్రియాయ నమః
ఓం నారాయణాయ నమః 80
ఓం సుధీంద్రప్రియశిష్యాయై నమః
ఓం పండిత ప్రియాయై నమః
ఓం గురవే నమః
ఓం గురురూపాయ నమః
ఓం గురుసేవామూర్తయే నమః
ఓం గురునాథాయ నమః
ఓం దాసపోషకాయ నమః
ఓం తీర్థాయ నమః
ఓం సర్వదేవతా స్వరూపాయ నమః
ఓం సర్వాంతర్యామినే నమః 90
ఓం సర్వమంగళదాయ నమః
ఓం పావనాయ నమః
ఓం పావన స్వరూపాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం సిద్ధి సంకల్పాయ నమః
ఓం యోగీశ్వరాయ నమః
ఓం యోగిప్రియాయ నమః
ఓం యోగమూర్తయే నమః
ఓం "శ్రీ"యై నమః
ఓం అనంతవిద్యారూపాయనమః100
ఓం అనంతవిద్యాలక్ష్మికటాక్షాయైనమః
ఓం పరమానుగ్రహాయై నమః
ఓం అజ్ఞానధ్వంసినే నమః
ఓం దుష్టకర్మనివారిణే నమః
ఓం మతాతీతాయై నమః
ఓం జ్ఞానమూర్తయే నమః
ఓం సమ సర్వమతసమ్మతాయనమః
ఓం సచ్చిదాత్మానేనమః 108
ఓం సమర్థసద్గురురాఘవేంద్రాయనమః

2. కాశిరెడ్డినాయన

దేశంలో జరిగే అధర్మాన్ని రూపుమాపటానికి భగవంతుడే మానవ రూపంలో అవతారాలుఎత్తి తన మహిమను చాటుతాడని ధర్మాన్ని కాపాడుతారని ఎన్నోపురాణాలలో తెలుసుకున్నాము. అలా అవతారాలు ఎత్తిన పుణ్యపురుషులు భారతావనిలో ఎందరో వున్నారు. షిర్డిసాయినాథుడు, పుట్టపర్తి సాయిబాబా, జిల్లేలమూడి అమ్మ ఈ విధంగా కోకొల్లలు. ఈ విధంగా నెల్లూరు జిల్లాకు చెందిన కాశిరెడ్డి నాయన గారు కూడా ఒకరు. నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా సీతారామపురం మండలం భైరవుని కొండ దక్షిణభాగంలో రామగిరి కొండను ఆనుకొని పడమట బెడుసుపల్లె గ్రామంలో మున్నెల్లి అన్నయ్యరెడ్డి కుమారుడు సోమిరెడ్డి అనేపేరుగల వ్యక్తి ఉండేవారు. సోమిరెడ్డికి అన్నారెడ్డి, చిన్నపిచ్చిరెడ్డి, శేషిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, సుబ్బారెడ్డి అనే పేరుగల కుమారులు ఉండేవారు. సుబ్బారెడ్డి భార్య కాశమ్మ–కాశమ్మకు సుబ్బారెడ్డికి కలిగిన అపురూప వరమే కాశిరెడ్డి. ఈయన ఆ దంపతులకు కాశివిశ్వేశ్వరుని దివ్యవరప్రసాదం. కాశిరెడ్డి నాయన సంక్రాంతి పండుగలో 3వ రోజయిన కనుమరోజున జన్మించారు. 1895 జయనామ సంవత్సర పుష్య బహుళ పంచమి మంగళవారం నాడు దివ్య పురుషుని అవతరణ జరిగింది. పుట్టుకతోనే కాశిరెడ్డిని దైవీ గుణములు వెన్నంటినవి– ఆ బాలుని ముఖవర్చస్సు చుట్టుప్రక్కల వారిని ఆశ్చర్యంలో ముంచెత్తేవి. ఒకనాడు కాశమ్మ పొలంలో పనిచేస్తున్న కూలీలకు అన్నం తీసుకుపోతూ కాశిరెడ్డిని కూడా చంకలో పెట్టుకునిపోయి ఒక చెట్టుకింద పడుకోబెట్టింది. కూలీలకు అన్నం పెడుతున్నది– పగలు కావడం వలన బాలుని ముఖం మీద ఎండపడకుండా ఒక నాగుపాము పడగపట్టింది. కాశిరెడ్డికి ఏ కీడూ జరగనందుకు సంతోషించింది. కాశమ్మ జరిగిన విషయాన్ని ఊరి పెద్దలకు వివరంగా చెప్పింది. దానికి వారు ఆ పిల్లవాడు గొప్ప సిరిగలవాడు గాని లేదా గొప్పయోగైనా అవుతాడు అన్నారు. తండ్రి సుబ్బారెడ్డి కాశిరెడ్డి ముద్దు మురిపాలు చూడకుండానే కన్నుమూశాడు. కాశమ్మ పిల్లలతో పుట్టింటికి చేరింది. కాశిరెడ్డిని తల్లి తండ్రి అయిన అంబవరం బాలిరెడ్డి ఆదుకున్నాడు.

వేమూరి రామయ్యగారి వీధిబడిలో కాశిరెడ్డి ఐదేళ్ళ వయస్సులో గుణింతాలు, శతకాలు, రామాయణ భారత భాగవతాలు చదువుకున్నాడు. గోవుల నాగయ్య, మూలబక్కయ్య, కల్లూరు చిన్ననారపరెడ్డి, అంబవరం

వెంకటరెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి మొదలగువారు సహాధ్యాయులు. కాశిరెడ్డిగారి అక్క కాశమ్మకు మేనమామ అయిన అంబవరం వెంకటరెడ్డితో వివాహం అయింది. కాశిరెడ్డి స్వగ్రామమయిన బెడుసుపల్లిలోని తమ భూములను పాలివాండ్లకు అమ్మి కొత్తపల్లిలో భూమికొనుక్కుని ఇల్లుకట్టుకుని వ్యవసాయం చేశాడు. కాశిరెడ్డి నాయన గారికి చదువు ఒంటబట్టలేదు గాని ఆధ్యాత్మిక చింతన బాగా అబ్బినది. ఆయన ఆధ్యాత్మిక చింతన వయస్సుతోపాటే పెరగసాగింది. కొట్టాల అనే గ్రామ కొత్తపల్లెకు దగ్గరలో ఉంది. అక్కడ కొండా రాఘవరెడ్డిగారనే బ్రహ్మవేత్త ఉండేవారు. ఆయన దగ్గరకు కాశిరెడ్డి గారు వెళుతూ ఉండేవారు. కాశిరెడ్డికి వివాహం కాలేదు. అప్పటికి కాశిరెడ్డి గారి వయస్సు 18 సంవత్సరాలే. ఆ వయస్సులోనే అవధూతల్ని, మునుల్ని, సన్యాసుల్ని, సేవించేవారు. కాని పరమ పదసోపానానికి దారిచూపే గురు తుల్యులు మాత్రం ఆయనకు కనిపించలేదు. ఇటువంటి సమయంలో అత్తిరాచగురవయ్య అనే ఆధ్యాత్మిక గురువు కాశిరెడ్డిగారికి తటస్థించారు. కాశిరెడ్డిగారు ఈ జన్మతోనే ఆత్మ సాక్షాత్కారాన్ని పొందాలనుకున్నాడు. గురవయ్య గారి వద్దకు చేరి తన సందేహాలు తీర్చుకుని కొత్తపల్లెలో ఉన్నతన భూమిని సోదరికాశమ్మకు అప్పగించి యోగసాధన చేయడానికి బయలు దేరారు. వారి ఆధ్యాత్మిక యాత్ర ఆళ్ళగడ్డ, అహోబిలం మీదుగా నల్లమల అడవులలో ఉన్న గరుడాద్రి చేరి అక్కడ దగ్గరలో ఉన్న వేదాద్రి అనే చోట యోగం ప్రారంభించారు. కొన్ని సంవత్సరాల పాటు యోగనిష్టలో ఉన్నారు. గురవయ్యగారివద్ద నుండి పంచాక్షరి, షడక్షరీ మంత్రాలను ఉపదేశం పొందాడు. అయాచితంగా లభించినదానిని తిని మంత్రానుష్ఠానం, మౌన వ్రతం, అష్టాంగయోగం, ఖేచరీ, భూచరీ, షణ్ముఖీ, శాంభవి ముద్రలు సాధనచేసి అష్టసిద్ధులు కైవసం చేసుకున్నాడు. తీవ్రసాధనతో నిశ్చల సమాధిని పొంది భగవత్సాక్షాత్కారం పొందారు. ఆత్మసాక్షాత్కారం పొందిన ఆయన దేశాటనకు బయలుదేరాడు. సిద్దేశ్వర శివాలయం, సీతారామపురం సుగాలితండా, లింగమయ్యకోన, గని అనేక ప్రదేశాలలో దేవాలయాలను పునరుద్ధరించారు. వాటికి అనుబంధంగా అన్నదాన ఆశ్రమాలు ఏర్పాటు చేశారు.

చేతిలో చిల్లిగవ్వలేకపోయినా భగవదాదేశమయిన జీర్ణదేవాల యోద్ధరణలు, నూతనదేవాలయాల నిర్మాణం, భక్తిజ్ఞానవైరాగ్యాల ప్రచారం,

నిత్యాన్నదానకార్యక్రమాలు చేయడానికి దేశ సంచారం ప్రారంభించి భగవదాదేశాన్ని నెరవేర్చారు. ఇదంతా కూడ ఆయనకు తపోబలం వలన దయాంతఃకరణ వలన మాత్రమే సాధ్యమైనది. కొందరు ఆయనను తాత అని, ఇంకొందరు నాయన అని పిలిచేవారు. అప్పటి నుండి ఆయన కాశిరెడ్డితాత, కాశిరెడ్డి నాయన అయినారు.

ఇంటి దగ్గర బంగారు లేచిందిరా, దొంగలు లేచిపోయారురా చూడం డిరా అనేవారు,. అంటే మానవుని శరీరము ఇల్లు, మానవునిలోని కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యాలే దొంగలు అనేఅర్థం వచ్చేలా వాటిని పారద్రోలిన నాడే మనకు మోక్షం లభిస్తుంది. కాశిరెడ్డినాయనగారు శరీరం లోపల కోటిసూర్యప్రభలతో ప్రజ్వలించే నాశరహితమైన ఆత్మ అసలువస్తువు. ఆత్మ ప్రక్షాళన జరిగినపుడు ఆత్మసాక్షాత్కారాన్ని పొంది ఆది మధ్యాంత రహితుడైన పరమాత్మల సంబంధంను భావగర్భిత వ్యాఖ్యలను ఆనాడే అర్థం చేసుకున్నారు.

ఆళ్ళగడ్డ నుండి కాశిరెడ్డినాయనగారు పెద్దకందూరుకు వెళ్లారు. అక్కడ భజనకార్యక్రమాలు సత్సంగాలు నిర్వహించి చెన్నకేశవాలయం పూజారి రాయసం నరసింహాచార్యుల ఆతిథ్యం స్వీకరించాడు. ఆచార్యుల వారి ఏకైక కుమారుడు హతుడైనాడు. అంతట ఆ దంపతుల దుఃఖానికి అంతే లేదు. ఆచారిగారి భార్యకు సంతానం కలిగే వయస్సు దాటిపోయింది. కాశిరెడ్డి నాయన ఆ దంపతులను ఓదార్చి మళ్ళీ పుత్రుడు కలుగుతాడన్నారు. ఏడాదిలోగా ముట్లుడిగిన ఆమె చక్కని శిశువును కన్నది. దీనితో కాశిరెడ్డి నాయన గారి మహామహిమాన్వితుడనే కీర్తి వ్యాపించింది.

గంగనపల్లె వీరారెడ్డి కాశిరెడ్డి నాయనగారి శిష్యులలో మరో ప్రము ఖుడు- ఇతడు గురవుగారిపై అలిగి కాశికి బయలుదేరాడు. ఆ విషయం నాయనకు తెలిసి వాడెక్కడకిపోతాడు మధ్యలోనే తిరిగివస్తాడు అని అన్నారు. మామిళ్ళపల్లిలో ఆ చర్చ ఇంకా పూర్తి కాకుండానే వీరారెడ్డి తిరిగి వచ్చాడు. ఆయన చుట్టూ జనం మూగి అడిగితే తాను రైలులో పోతుండగా నాయన వచ్చి తనమూట కిందకివేసి చేయిపట్టి రైలుబండి నుండి కిందకి లాగినా దన్నారు. వీరారెడ్డి నాయనకు క్షమాపణ కోరితే నీవు కాశికిపోతే నిన్నెవరు సమాధి చేస్తారు 25 రోజులలో మరణంఉంది అన్నారు. అలాగే 19-2-1986లో వీరారెడ్డి మరణించడం నాయన ఆతనికి సమాధి

కట్టించడం జరిగింది. కాశీరెడ్డి నాయనగారు రామలింగయ్య క్షేత్రంలో గుడి కట్టించారు. అందుకుగాను వినాయకుని విగ్రహం చెక్కమని శంకవరం వాసి పోతులూరయ్యకు చెప్పగా ఆయన ఆ పని పూర్తి చేశారు. వినాయక విగ్రహం చెక్కకముందు నాయనగారిని సంతానభిక్ష కోరితే వినాయక విగ్రహం చెక్కి ఇంట్లో పెట్టుకుని పూజించమన్నాడు. అతను అలా చేస్తుంటే అన్నదమ్ములు అందరూ ఒకరి తరువాత ఒకరికి సంతానం కలుగసాగారు. ఇంతమందిని పోషించచేయని పోతులూరయ్య మళ్ళీ మొరపెట్టుకున్నారు. అపుడు ఆ విగ్రహంతెచ్చి గుడిలో పెట్టమని నాయనగారు ఆదేశించారు. అతడు ఆ విధంగా చేయగా సంతానం నిలిచిపోయింది.

ఒకనాడు చాగలమర్రి వీధిలో హుసేన్‌సాహెబ్ ముల్లా ఇంటి ముందు జనం అంతా పోగయి ఏడుస్తున్నారు. విషయం ఏమిటి అని అడిగితే ముల్లా కుమారుడు 20 ఏళ్ళ ఆసాన్ సాహెబ్ అమ్మవారు పోసి చనిపోయి నాడన్నారు. కాశిరెడ్డి నాయనగారు శవంను తాకి ఇతను చనిపోలేదు వేపాకు పరచిదానిమీద పడుకోబెట్టండి తెల్లవారేసరికి తేరుకుంటాడు అన్నారు. వారు ఆయన చెప్పినట్లుగాచేసి తెల్లవార్లు మేలుకుని వున్నారు. తెల్లవారు జామున ఆ సాన్‌సాహెబ్ శరీరంలో కదలిక వచ్చింది. సాహెబ్ అతని పరివారం నాయనకు కన్నీటి పాద్యం ఇచ్చారు.

గరుడాద్రి బావిని 196లో తవ్విస్తున్నపుడు గూడూరురమణారెడ్డి భార్య రంగనాయకమ్మ కొంతమందికి మాత్రమే వంటచేసింది. ఇంతలో అనుకో కుండా 100 అతిథులు వచ్చారు. మళ్ళీ వంట చేయడానికి బియ్యంగాని, పప్పుధాన్యాలుగాని లేవు. రంగనాయకమ్మ విషయంను నాయనగారికి చెప్పింది. నాయనగారు మనకు సూర్యుడు అక్షయపాత్ర పంపిస్తాడని అభయం ఇచ్చి వండిన వాటిలో నాలుగుమెతుకులు నోట్లో వేసుకున్నాడు. కొంతమందికి మాత్రమే చేసిన వంట అందరికీ సరిపోగా ఇంకా మిగిలినవి. ద్రౌపది పరువును శ్రీకృష్ణుడు కాపాడినట్లు రంగనాయకమ్మ పరువును కాశిరెడ్డి నాయనగారు కాపాడారు.

శ్రీరామనగరవాసి గూడూరు రమణరెడ్డిగారు రాజకీయనాయకుడు. ఈయన కాశిరెడ్డి నాయనగారి అనుగ్రహపాత్రుడు. ఒకనాడు ఆయన పెదకందుకూరు వీధిలో వెళుతుండగా శత్రువులు ఈటెలతో దాడిచేయ సాగారు. అపుడు కాశినాయన గారు అక్కడ ప్రత్యక్షమై వారిని తరిమికొట్టాడు.

రమణారెడ్డి కృతజ్ఞుడైనాడు. నాయనగారు గరుడాద్రిలో గుడులు కట్టిద్దా మనుకుంటున్నారని తెలిసి తన పొలం, ఇల్లు అమ్మి భార్య పిల్లలతో గరుడాద్రి గుళ్ళనిర్మాణం పూర్తి చేయించి అక్కడే ఇల్లు కట్టుకున్నాడు. స్వామిపటాన్ని తనపూజా మందిరంలో పెట్టుకున్నాడు. నాయనగారి శిలావిగ్రహం చేయ తలపెట్టాడు. విగ్రహం చెక్కుతుండగా ఆ మూర్తి చేయి మణికట్టు వద్ద ఒక బిళ్ళఎగిరిపోయింది. కాశినాయన అది చూసి నా చేతికేదో దెబ్బ ఉందయ్యా రమణారెడ్డి అన్నారు. పోరు మామిళ్ళ పోలీస్‌స్టేషన్ ముందు నుండి పోతుంటే పోలీస్ జవాన్ స్టేషన్‌లోకి నాయనగారిని నడవమన్నాడు. నాయనగారు నిరాకరిస్తే పోలీసులాఠీలు చేతిపైబాదాడు– మణికట్టు ఎముక చిట్లింది. కొన్నిరోజులకు గాయం నయమయినది. శిలావిగ్రహం చేతి బిళ్ళ ఎగిరి పోతేనే తనకు రాబోయే ఆపద గుర్తించిన మహాత్ముడు కాశిరెడ్డినాయనగారు. రమణారెడ్డి చనిపోతే నాయన సిద్ధేశ్వరం నుంచివచ్చి గరుడాద్రిలో అతనికి సమాధి కట్టించారు.

గని గ్రామంలో కాశినాయన భానుమండలం లక్ష్మీనారాయణ ఆల యాన్ని బాగుచేయిస్తున్నపుడు కోట్ల విజయభాస్కరరెడ్డి మొదటిసారి వచ్చారు,. ఈయన కాశినాయన గారి గొప్ప భక్తుడు అయినాడు. అపుడు నాయనగారు విజయభాస్కరరెడ్డిగారిని నీవు ఆంధ్రదేశానికి ముఖ్యమంత్రివి అవుతావని దీవించారు. ఆయన దీవెన ఫలంగానే భాస్కరరెడ్డిగారు రెండుసార్లు ముఖ్య మంత్రి అయినారు. కోట్ల విజయభాస్కరరెడ్డిగారు నాయనగారిని ఎక్కడుంటే అక్కడికి లేదా యోగానందాశ్రమమైనా లేదా హైదరాబాదు అయినా పిలిపించుకుని దర్శించేవారు. ఆశ్రమ అభివృద్ధికి తనవంతు కృషిచేశాడు.

ఈ విధంగా కాశి నాయనగారి అద్భుతాలు, చమత్కారాలు కోకొల్లలు. కాయగమనం, ఆరోహిణీ విద్య, ఒకే సమయంలో అనేక చోట్ల ఉండడం, క్రూరసత్త్వాలు సాత్త్వికం కావటం, రాబోయే ఆపదలు ముందుగానే చెప్పి హెచ్చరించటం వంటివి ఎన్నోఅనుభవాలు జరిగిన వారు ఎందరో వున్నారు.

6-12-1992లో అయోధ్య బాబ్రీ మసీదు వివాదం పత్రికలలో వచ్చి నపుడు 14 సంవత్సరాల తరువాత మళ్ళీ రామాలయం నిర్మించబడుతుందని అన్నారు.

మహిమలు ప్రదర్శించి ప్రజలచేత సత్కార్యాలు చేయించడం మహాను భావుల ముఖ్యపని. కాశినాయన చందాలు పోగేసి అనేక దేవాలయాలు

బాగుచేయించడం లేదా కొత్త ఆలయాలు కట్టించడం భక్తులు శిష్యులచేత చేయించారు.

తన శిష్యులకు భూత, భవిష్యత్, వర్తమానాలు గురించి చెప్పేవారు ఒకసారి దేశంలో జరగబోయే విషయాలను ప్రపంచ నడవడి, పోకడల గురించి కూడ చెప్పేవారు. మానవుని మేధస్సు భేదించలేని కొన్ని రహస్యాలు దైవం ఉందనే నమ్మకాన్ని కలిగిస్తాయి.

కోట్ల విజయభాస్కరరెడ్డి గారి 23ఏళ్ళ తపన తరువాత కాశినాయన గారు దర్శనం ప్రసాదించి జ్యోతి నరసింహ స్వామి ఆలయం దగ్గర భూమి లోపల ఉన్న అన్నపూర్ణ విగ్రహం వెలికితీయించమన్నారు. ఇతర స్థలాల్లో నిర్మాణాలు, జీర్ణోద్ధారాల వలన నాయనగారి పర్యటనలవలన ఆ నిర్మాణం 1995 సంవత్సరానికి పూర్తయినది. అన్నపూర్ణ వినాయక ప్రతిష్ఠల కోసం 4-12- 1995 సోమవారం మధ్యాహ్నానికి కాశినాయనగారు లింగాలకోన నుండి జీపు కారులో కొందరు భక్తులతో వచ్చారు. మంగళవారం ఉదయం 4గం॥ విగ్రహప్రతిష్ఠ అయిన తరువాత నాయనగారు వచ్చి కారులో కూర్చు న్నారు. మిగిలిన భక్తులు ఇంకా జరిగే తంతులో పాల్గొన్నారు. తెల్లవారాక భక్తులు వెళ్ళిచూస్తే నాయన ఆత్మ పరమాత్మలో కలిసిపోయిందని గుర్తిం చారు. యువనామ సంవత్సరం మార్గశిర బహుళ చతుర్దశి సోమవారం రాత్రి తెల్లవారితే మంగళవారం అనగా ఈ సంఘటన జరిగింది. ఆంగ్లతేదీ ప్రకారం చూస్తే 6-12-1995 గురువారం అవుతుంది. మార్గశిరబహుళ చతుర్దశి మంగళవారం అవుతుంది. కనుక సరయిన తేది 5-12-1995 అవుతుంది. నాయనగారు వేల భక్తుల అశ్రుధారలతో అభిషిక్తులైనారు. దూరప్రాంతాలవారు మధ్యాహ్నంవేళకు చేరారు. నాయనగారి సమాధి చేయుటలో తర్జనభర్జనలు సాగాయి. మంత్రి వేముల వీరారెడ్డిమాట ప్రకారం జ్యోతిలోనే సమాధి చేయడానికి నిశ్చయించుకున్నారు. శాస్త్రప్రకారం సాయం కాలంకు ఆయనను సమాధి చేశారు. సాయంత్రం 4 గం॥ వరకు పద్మాస నంలో కూర్చున్న ఆయన శరీరం వదులుగానే ఉందని ఆయనను సమాధి లోకి దించిన చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు. ఆ సమయంలో ఎందరో ప్రముఖులు, లక్షమంది భక్తులు స్వామి సేవచేస్తున్న రంగనాయకమ్మ, మంత్రి బద్వేలు వీరారెడ్డి, గిద్దలూరు శివగంగారెడ్డి, లింగారెడ్డి, నాయన చరిత్రరాసిన పోలు సుబ్బారెడ్డి, హైదరాబాదు చంద్రశేఖరరెడ్డి మొదలగువారు ఉన్నారు.

ఇప్పటికి ఆయన సమాధి దగ్గర రంగనాయకమ్మ సేవ చేస్తున్నది. సమాధివద్ద నిత్యార్చన, కార్తీక సోమవారాలు, నాయన ఆరాధనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఒకనాటి నర్సాపురం మండలం కాశినాయన మండలం అయినది. జ్యోతిక్షేత్రం చేరడానికి, పోరుమామిళ్ళ నుండి బస్సు సౌకర్యము కలదు. గిద్దలూరు, కడప, మైదుకూరు నుండి పోరుమామిళ్ళకు బస్సు సౌకర్యము కలదు.

యోగానందాశ్రమంలో కాశినాయన ఎక్కువ కాలం ఉండి బాగా అభివృద్ధి చేశారు. ఇది దిగువ అహోబిలానికి 2 కి.మీ దూరంలో ఉంది. ఇక్కడ యోగానంద నరసింహస్వామి ఆలయం, ఇతర ఆలయాలు, నాయన గారి శిలావిగ్రహం, సర్వకాల సర్వావస్థలు 24 గం॥ అన్నదానం చేసే సత్రాలు, విశ్రాంతిగదులు, తోటలు ఉన్నాయి. ఎప్పుడు కూడా జనంతో కిటకిటలాడుతూ ఉంటుంది. కాశి నాయనగారు ఉన్నప్పుడే అనేక మంది భక్తులు ఆయా గుళ్ళలో దేవతామూర్తులను నిలిపారు. కడుపేదరాలయిన జమ్ములమడుగులో గంగమ్మ అనే భక్తురాలు బిచ్చమెత్తి నాయనగారి గుడి నిలిపింది. నంధ్యాలలో తమలపాకుల గంగమ్మ అనే పేద భక్తురాలి ఇంట నాయనగారు ఉండేవారు. ఇపుడు అది పెద్ద గొప్ప ఆశ్రమమైనది. అక్కడ నాయనగారి పాదుకలు, బెత్తము, సంచి, మంచము ఉన్నాయి. బనగాన పల్లెలో, సీతారామపురంలో, నాయన అన్న సత్రాలున్నాయి. నాయనపటానికి ముత్యాలపాడు అలవేలు మంగమ్మగుడివద్ద వుండే ఆశ్రమాలలో పూజాది కాలు అన్నదానాలు జరుగుతాయి.

హోమియో వైద్యుడు డా॥బి. రామకృష్ణారెడ్డికి, మధురాస్వీట్స్ అధిపతి పి. చంద్రశేఖరరెడ్డి బావమరిదికి హైదరాబాదులో నాయనగారి దర్శనం అయినది.

చంద్రశేఖరరెడ్డి నాయనగారిని కర్నూలు నుండి, నంధ్యాల నుండి తీసుకువచ్చి మరల అక్కడే వదిలివచ్చేవారు. సంపన్న భక్తులు ఇచ్చే డబ్బులను గుడులు గోపురాల నిర్మాణానికి లేదా తనకి ఇష్టం ఉన్న వారికి పంచేవారు. అహోబిలం అడవులు పవిత్రమైనవి. 400 ఏళ్ళకు పూర్వం అక్కడ ఒక గ్రామముండని తన ఆశ్రమాన్ని అక్కడ నిర్మించుకున్నారు.

కాశి నాయనగారు నమ్మి కొలిచిన వారికి కొంగుబంగారం అయినారు. కాబట్టి ఈయన మహామనిషిగా ఎదిగిన మహనీయుడు. కాబట్టే కలియుగ

వైకుంఠంగా జ్యోతిక్షేత్రమైనది. మానవ రూపంలో మాధవుని మరిపించిన గొప్ప మహిమాన్వితుడు.

తిట్టినవాణ్ణి తిట్టవద్దు. కొట్టినవాణ్ణి కొట్టవద్దు, దొంగతనం చేసిన వానిపై కేసుపెట్టువద్దు. అన్నంపెట్టి లేదా గంజి, మజ్జిగ, నీళ్ళైనా ఇవ్వండి అంటే అపకారికి సైతం ఉపకారమే చేయమని సద్బోధ చేశారు. జ్యోతి క్షేత్రము అన్నమ్మవారి పల్లెకు దగ్గరలో పోరుమామిళ్ళ మండలములో ఉన్నది. **జ్యోతిక్షేత్రము 11 కి.మీ. దూరములో పోరుమామిళ్ల ఉన్నది. 23 కి.మీ. దూరములో కలాశపాడు ఉన్నది. బాలరాజుపల్లి అనుగ్రామము $1^{1/2}$ కి.మీ. దూరములో జ్యోతిక్షేత్రము ఉన్నది. అక్కడి నుండి 11 కి.మీ. దూరములో పోరుమామిళ్ల ఉన్నది. కడప, బద్వేలు, గిద్దలూరు నుండి పోరుమామిళ్లకు బస్సులు కలవు.**

కాశిరెడ్డి నాయన (జ్యోతి) క్షేత్రమునకు బస్సు మార్గములు

1. పోరుమామిళ్ళ 11 కి.మీ. దూరము
2. కలశపాడు 23 కి.మీ.
3. కడప 60 కి.మీ.
4. హైదరాబాదు 268 కి.మీ.
5. బ్రహ్మంగారి మఠం 19 కి.మీ.
6. గిద్దలూరు రైల్వేస్టేషను 47 కి.మీ.
7. నెల్లూరు రైల్వేస్టేషను 150 కి.మీ.
8. తిరుపతి ఎయిర్‌పోర్టు 188 కి.మీ.

ప్రధాన పండుగలు :

1. దత్తజయంతి
2. నిరతాన్నదానము ఎప్పుడూ జరుగుతుంది.
3. సమాధి చెందిన రోజు 6-12-1995

చిత్రంపేరు :

జగద్గురు శ్రీకాశినాయన చరిత్ర (2007)

నటులు : గుమ్మడి, సాయికిరణ్, మేధ

దర్శకత్వం : కంకణాల శివరామిరెడ్డి

నిర్మాత : జనపాల శాంతి

చూడవలసినవి :

1. కామధేనువు గోవు సమాధి
2. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయము

కాశిరెడ్డి నాయన (జ్యోతి) క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా గిద్దలూరుచేరటానికి ట్రైన్ వివరములు

(47 కి.మీ. దూరములో జ్యోతి క్షేత్రము కలదు)

1. ప్రశాంతి ఎక్స్‌ప్రెస్
2. అమరావతి ఎక్స్‌ప్రెస్
3. మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్
4. వాస్కోడిగామా - హౌరా ఎక్స్‌ప్రెస్

సమర్థ సద్గురు శ్రీకాశినాయన అష్టోత్తరశతనామావళి

ఓం మాతృదేవేభ్యోనమః ఓం పితృదేవోభ్యోనమః
ఓం ఆచార్య దేవేభ్యో నమః

శ్లో॥ గురు బ్రహ్మగురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వర ।
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః॥

శ్లో॥ మన్నాధ శ్రీ జగన్నాధో మద్గురు శ్రీ జగద్గురుః ।
మమత్మాసర్వ భూతాత్మా తస్మై శ్రీ గురువే నమః॥

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్వమస్యాదిలక్ష్యమ్ ।
ఏకం నిత్యం విమలమచలం సర్వదీసాక్షి భూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తం నమామి ॥

ఓం శ్రీం సద్గురుం తం నమామి

శ్లో॥ అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే ।
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీచ పార్వతి ॥
మాతాచ పార్వతీ దేవి పీతాదేవో మహేశ్వరః
బాన్దవాశ్శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయమ్

శ్లో॥ పూజ్యాయ సద్గురు నాథాయ సమ్యక్ జ్ఞానైక మూర్తయే
నిరతాన్నదాన నిరతాయ శ్రీ సద్గురు కాశీవిశ్వనాథాయతే నమః

ఓం సద్గురువే నమః
ఓం సదానందాయ నమః
ఓం సచ్చిదానంద విగ్రహాయనమః
ఓం కాశిరెడ్డినాయనేతి విఖ్యాతాయనమః
ఓం యోగిపుంగవాయ నమః
ఓం యోగినే నమః
ఓం యోగమార్గ ప్రవర్తకాయనమః
ఓం యోగమార్గప్రవర్తకాయనమః
ఓం ఉన్మత్తవత్ ప్రలాపాయనమః
ఓం బాలోన్మత్తపిశాచ రూపాయనమః
ఓం యోగానందస్థిరావాసాయనమః
ఓం నానాక్షేత్రప్రకల్పకాయ నమః
ఓం బ్రహ్మానందసుధాసింధుమగ్నాయనమః
ఓం సర్వపూజితాయ నమః
ఓం బ్రహ్మజ్ఞానాయ నమః
ఓం బ్రహ్మరూపిణే నమః
ఓం బ్రహ్మాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం త్రయీమూర్తయే నమః
ఓం సర్వవిద్యాపారంగాయనమః
ఓం సర్వశాస్త్రవిదే నమః

ఓం క్షేత్రోద్ధరాయ నమః
ఓం క్షేత్రపాలకాయ నమః
ఓం క్షేత్రవిధే నమః
ఓం క్షేత్రక్షేమకృతాయ నమః
ఓం అక్షరాయ నమః
ఓం గురుమూర్తయే నమః
ఓం యతిమార్గప్రవర్తకాయ నమః
ఓం సంప్రదాయప్రవర్తకాయనమః
ఓం సంప్రదాయవివర్జితాయనమః
ఓం సిద్ధిదాయ నమః
ఓం సిద్ధశ్రేష్ఠాయ నమః
ఓం ప్రణతస్సర్వదాయకాయ నమః
ఓం సిద్ధయోగినే నమః
ఓం సిద్ధయోగప్రదర్శకాయ నమః
ఓం సాధురూప ధృతాయ నమః
ఓం నృసింహప్రియభక్తాయ నమః
ఓం అహోబిలనివాసకాయ నమః
ఓం గోవిందాయ నమః
ఓం గోగణాంనేతాయ నమః
ఓం గోగణసంప్రవర్ధకాయ నమః
ఓం జీర్ణదేవాలయోద్ధార్తాయ నమః
ఓం వర్ణాశ్రమవిధాయకాయనమః
ఓం అత్యాశ్రమినే నమః
ఓం యమినాం శ్రేష్ఠాయ నమః
ఓం మునయే నమః
ఓం మౌనప్రబోధకాయ నమః
ఓం ఆజానుబాహవే నమః
ఓం ప్రాలంబాయ నమః
ఓం ఉత్తాలప్రాంశువిగ్రహాయనమః
ఓం సిద్దార్థాయ నమః
ఓం సిద్ధసంకల్పాయ నమః
ఓం ప్రణతార్తి వినాశకాయ నమః
ఓం స్వర్ణాసూత్రప్రాణదాతాయనమః
ఓం సర్వబంధవిమోచకాయ నమః
ఓం ప్రజ్వలన్నేత్రాయ నమః
ఓం గంభీరాయ నమః
ఓం నృసింహాట్టహాసాయనమః
ఓం నృసింహాస్వరూపాయ నమః
ఓం సర్వమంత్ర స్వరూపాయనమః
ఓం సర్వయంత్రప్రతిష్ఠాయ నమః
ఓం సర్వతంత్ర స్వరూపాయనమః
ఓం సర్వవిద్యాస్వరూపాయనమః
ఓం సర్వావగుణవర్జితాయనమః
ఓం గుణాయ నమః
ఓం నిర్గుణాయ నమః
ఓం స్వామినే నమః
ఓం గుణసంగవివర్జితాయనమః
ఓం అతీంద్రియాయ నమః
ఓం మహాబాహువే నమః
ఓం అహంమాన వివర్జితాయనమః
ఓం ప్రకృత్యై నమః
ఓం పురుషాయ నమః
ఓం ప్రాణాయ నమః
ఓం మహాప్రాణపరాయణాయనమః
ఓం గుణాతీతాయ నమః
ఓం కలాతీతాయ నమః
ఓం కలాకాష్ఠాది వర్జితాయనమః
ఓం గుహ్యాయ నమః
ఓం గంభీరాయ నమః
ఓం గహనాయ నమః

ఓం గుహ్యాచారపరాయణాయనమః
ఓం సర్వోత్తుంగాయ నమః
ఓం సంగహీనాయ నమః
ఓం సమానాధికావర్జితాయ నమః
ఓం భావాతీతాయ నమః
ఓం భావాంభోధితారకాయ నమః
ఓం తారకప్రియాయ నమః
ఓం నిశ్రేయసే నమః
ఓం నిరీహాయ నమః
ఓం అగ్నికల్పాయ నమః
ఓం కారుణ్యవారిధయే నమః
ఓం మందహాసలసన్ముద్ర
-ముద్రాంకిత ముఖాంబుజాయ నమః
ఓం కారణోపాత్తదేహాయ నమః

ఓం కారణాతీ విగ్రహాయ నమః
ఓం కార్యకారణ నిర్ముక్తాయ నమః
ఓం కరుణారస సేవధియే నమః
ఓం అవ్యాజ కరుణాపూర
- మానసాబ్జాయ నమః
ఓం మహాత్మనే నమః
ఓం మహోరస్కాయ నమః
ఓం మహాతేజాయ నమః
ఓం మహామహసద్యుతనే నమః
ఓం పురుషాయ నమః
ఓం ప్రకృతి స్వామినే నమః
ఓం ద్వంద్వభావ వివర్జితాయనమః
ఓం దత్తయోగ ప్రతిష్టాయ నమః
ఓం గంగమాయీచసేవితాయనమః

ఇతి బ్రహ్మీభూత సమర్థ సద్గురు సచ్చిదానంద
శ్రీశ్రీశ్రీ కాశినాయన అష్టోత్తర శతనామావళి సమాప్తమ్.

స్తోత్రము

అఖిలాండకోటి బ్రహ్మాండనాయక రాజాధిరాజ యోగిరాజా
సచ్చిదానంద పరబ్రహ్మ సకల దేవతా స్వరూపా
సకల సాధుస్వరూప సకల జీవకోటి స్వరూప
అనంత విశ్వస్వరూప అపారకరుణాసాగరా
అనంత ప్రేమమందిర అమోఘ అద్వితీయ కృపాకరా
ఆపద్బాంధవా అనాథరక్షకా శరణాగత వత్సలా
శ్రీ గురుదేవదత్తాత్రేయ స్వరూపా శ్రీ గరుడాద్రితప్పస్సమాధివాసా
శ్రీ భానుమండల లక్ష్మీనారాయణ జీర్ణోద్ధరణదేవాలయ పునరంకితనిర్మాతా
శ్రీ యోగానంద ప్రదాతా శ్రీఘటిక సిద్దేశ్వర పునఃప్రకాశానుగ్రహకారక
శ్రీకర శ్రీ వీరబ్రహ్మేంద్రా శ్రీ వీరభోగవసంతరాయ అవతారా
శ్రీ జ్యోతిక్షేత్ర నివాసా శ్రీ శ్రీ శ్రీ సద్గురు కాశీవిశ్వనాథా
శ్రీ శ్రీ శ్రీ కాశినాయనా పాహిమాం పాహిమాం రక్షమాం రక్షమాం

సద్గురు శ్రీ కాశినాయనగారి దివ్యసందేశములు

1. తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవము.
2. చదువుచెప్పిన గురువు కంటే, మంత్రోపదేశము చేసిన గురువు పదిరెట్లు, అట్టి గురునికంటె తండ్రి నూరురెట్లు, అట్టి తండ్రికంటె తల్లి వెయ్యిరెట్లు అధికము.
3. భూమండలమును ఆరు పర్యాయములు ప్రదక్షిణము చేయుటచేతను, పదివేల పర్యాయమలు కాశీ క్షేత్రమునకు పోవుటచేతను, నూరు పర్యాయములు సేతు స్నానము చేయుటచేతను, ఎంత పుణ్యము కల్గునో అంత పుణ్యము తల్లిక ఒక పర్యాయము ప్రదక్షిణముచేసి నమస్కరించిన కలుగును.
4. తల్లిదండ్రులను ఆదరణతో చూచినవారు అన్ని ధర్మములు చేయ కున్నను చేసినట్లే అగును. వారిని అనాదరణచేసినవారు, ఎన్ని ధర్మములను ఆచరించిననూ నిష్ఫలమే అగును.
5. అన్నము లేక ప్రాణము నిలువదు. కాన అన్నదానము, జలదానము లకు మించిన దానములు లేవు. నిన్ను కొట్టిన వానిని, తిట్టినవానిని, నీకు హానిచేసినవారిని కూడా పిలిచి ఆదరించి అన్నము పెట్టుము.
6. గ్రహణాది పుణ్యకాలముల యందు కోటి ఆవులు దానమిచ్చుట, పదివేలసార్లు గంగా యాత్రలు చేయుట, పదివేల కన్యలను పాదము మొదలు శిరస్సు వరకు స్వర్ణమయంబైన భూషణములతో అలంక రించి కన్యాదానముచేయుట, ఇవి అన్నియు ఆకలికి ఒకనికి పెట్టు అన్నదానములో నూటికి ఒకభాగమునకు సరిరావు.
7. ముసలితనము కష్టము. దానికంటె ధనములేని జీవనము కష్టము. పుత్రశోకము అంతకంటే అధికమైన కష్టము. కష్టములలోకెల్ల మిక్కిలి కష్టము ఆకలి బాధ.
8. ఆవులు రంగులు వేరైనాపాలు ఒక్కటే, బట్టల రంగులు వేరైనా దూది ఒక్కటే. మనుషుల జాతులు వేరైనా ఆత్మఒక్కటే. భాషలు వేరైనా భావమొక్కటే.
9. కడుపునిండిన వానికి కాదు, కడుపు కాలినవానికి పెట్టాలి.

10. రాళ్ళకు, మట్టిబొమ్మలకు ఫోటోలలో కాదు మొక్కేది నీలోనే, కనుక్కో
11. జగత్తంత ఆవగింజ కడుపులోనే ఉంది.
12. వాస్తుకాదు – బుద్ధి మార్చుకో
13. కొండలలో, గుహలలోముక్కు మూసుకొని సాధించేదికాదు సంసారములో సాధించాలి.
14. శరీరాన్ని కాదు పట్టుకొనేది "ఓం" కారాన్ని.
15. కోటి జన్మలలో ఉత్తమమైనది – మానవజన్మ
16. గరుడాద్రి కేంద్రబిందువుగా ముప్పది ఐదు కిలోమీటర్లు నల్లమల అడవి పుణ్యస్థలము.
17. గుప్త దానము ఇరువది జన్మల ఫలితము.
18. మానవ సేవయే మాధవసేవ.
19. నిదానమే ప్రదానము నీ దానమే నీకు ప్రదానము
20. విశ్వాసము, సేవ, త్యాగము – జ్ఞానము
21. అన్నిటికంటే విలువైనది, తిరిగి తీసుకొని రాలేనిది ఒక్కటే అదే కాలము. కాలమును వృధా చేయటక ఫలాపేక్ష రహితముగా సత్కర్మ ములు చేయుము.
22. అన్ని శాస్త్రధర్మముల్ చెప్పేది ఏక మాటగ "ఒకరికి ఉపకారము చేయుట పుణ్యము అపకారము చేయుట పాపము"
23. ధనమునకు ధర్మము,రాజు,అగ్ని, దొంగలు అను నలుగురు దాయా దులు కలరు. అందు మొదటిదగు ధర్మమునకు భాగమివ్వని యెడల మిగతా ముగ్గురిలో ఆ ధనమును ఎవరైనను అపహరింతురు.
24. ఓర్పే గొప్ప ప్రార్థన. సేవయే గొప్ప సాధన.మంచి మాటలే సంకీర్తన సత్కర్మలే పూజలు, మంచి భావాలే ధ్యానము.
25. చదువలేడు వ్రాయలేడు సాధుకప్పల రాజయోగి.
26. మనుషులతో కాదు మనస్సులతో మేము మాట్లాడేది.
27. భోగానంద కాదు యోగానంద.
28. కనుక్కొంటే కంటిపాప లేకుంటే గుడ్డిపాప.
29. ఎద్దుకు చెప్పొచ్చు ఏడాదికైనా ఆవుకు చెప్పొచ్చు ఆరు నెలలకైనా మొప్పెకు చెప్పలేము ముప్పదియేండ్లయినా.

సద్గురు దీక్ష

భగవత్ భక్తిని కలిగిఉండి దీక్షతో పూజాదులు ఆచరించుట ఉత్తమమైన పద్ధతి. ఐహిక సుఖములను పొందటానికి, ఆధ్యాత్మిక భావసంపదను పెంపొందించుకోవటానికి ఈ జనన మరణ రూపమైన సంసార చక్రము నుండి మోక్షాన్ని పొందటానికి దీక్షలు ఉపకరిస్తాయి.

ఒకరోజు దీక్ష మొదలు అజన్మాంత దీక్ష వరకు అన్నిదీక్షలే. కారడవు లలో కందమూలాలు తింటూ ఆచరించే తపస్సు దీక్షే. కాని ఈ లౌకిక ప్రపంచంలో కొట్టిమిట్టాడే మనసకు తపస్సుల వంటి దీక్షలను ఆచరించ టము సాధ్యముకాదు. అందుకు సూక్ష్మంలో మోక్షమునకు ఈ సద్గురు దీక్ష అవతరించినది.

ఈ సద్గురు దీక్షను కనీసము నలుబది ఒక రోజులు ఉండునట్లుగా మాలవేసుకొనవచ్చును. మాస దీక్షగా కార్తికశుద్ధ పౌర్ణమి వరకు, పక్షదీక్షగా కార్తీక బహుళ అమావాస్య మొదలు మార్గశిరశుద్ధ పౌర్ణమి వరకు ఉండు నట్లు దీక్షలు స్వీకరించవచ్చును. ఈ దీక్ష విరమణ మార్గశిర శుద్ధ పౌర్ణమి (దత్తజయంతి) కాశినాయన సమాధి పొందిన పర్వదినమున జరుగును.

నియమాలు

1. ఆకాశవర్ణముగల వస్త్రమును ధరించవలెను.
2. పాదరక్షలను ధరించరాదు.
3. క్షౌరము చేయించుకోరాదు.
4. త్రిసంధ్యలు (ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము) స్నానము చేసి శ్రీ సద్గురుపూజను ఆచరించాలి. పూజాసమయంలో కనీస పక్షము "నూటా ఎనిమిది పర్యాయములు" ఓం శ్రీం సద్గురుంతం నమామి అని జపించవలెను.
5. మాలాధారణ చేయాలి మాల లభ్యమైన యెడల స్పటిక మాల ఉత్తమ మైనది. లేనియెడల రుద్రాక్ష, తులసీమాలలు ధరించవచ్చును.
6. గంధము, విభూది, కుంకుమలు ధరించాలి.
7. వీలైనంత మౌనాన్ని పాటిస్తూ శ్రీ సద్గురు భక్తిని కలిగి ఉండాలి.

8. ఒకపూట భోజనము, నేలపై పరుండుట చేయవలెను. భోజన సమయంలో ఈ క్రింది మంత్రమును పఠించవలెను.

శ్లో॥ అన్నపూర్ణే సదాపూర్ణే శంకరః ప్రాణవల్లభే
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి పార్వతి
మాతాచ పార్వతీ దేవి పితా దేవో మహేశ్వరః
బాన్ధవాశ్శివ భక్తాశ్చ స్వదేశో భువన త్రయమ్.

9. దినములో కనీసము భిక్షచేయు సమయమునందు సకల జీవరాశులలో పరమాత్మ స్వరూపమును చూస్తు భిక్షను ఇవ్వవలెను.

10. ఎవరైన భక్తులు ఎదురైనప్పుడు "కాశిస్వామి" అని సంబోధించాలి.

మాలధారణ

1. మాలధారణ శ్రీ కాశినాయన ఆశ్రమాలందు ధరించవచ్చును. '108' పూసలు గల మాలను శుద్ధిచేసి పూజయందు ఉంచి శ్రీ స్వామివారిని ధూపదీప నైవేద్యములచే సేవించి తల్లిదండ్రులకు, కులదైవమునకు నమస్కరించి శ్రీ స్వామివారిని మనసారా స్మరించి స్వయముగా గాని లేదా అర్చకుని ద్వారాగాని ఈ క్రింది మంత్రమును ఉచ్చరిస్తూ మాలను ధరించాలి.

శ్లో॥ పూజ్యాయ సద్గురు నాథాయ సమ్యక్ జ్ఞానైక మూర్తయే
నిరతాన్నదాన నిరతాయ శ్రీ సద్గురు కాశీవిశ్వనాథాయతే నమః

దర్శించవలసిన సద్గురు క్షేత్రములు

1. **శ్రీ వెలిగండ్ల :** శ్రీ అతిరాచ గురువయ్యగారి ఆశ్రమము (శ్రీకాశి నాయన గురువుగారు) ఈ ఆశ్రమము ప్రకాశంజిల్లా కనిగిరి దగ్గరలో గల వెలిగండ్ల గ్రామంలో కలదు.

2. **బెడుసుపల్లి :** శ్రీవారి జన్మస్థల ఆశ్రమము పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం దగ్గరలో బెడుసుపల్లి గ్రామంలో కలదు.

3. **లింగాలదొన ఆశ్రమము :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయ గిరికి దగ్గరలో కలదు.

4. **సిద్దేశ్వరము :** పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా పోలంగారి పల్లెకు దగ్గరలో కలదు.

5. **లింగమయ్య కొండ :** ప్రకాశంజిల్లా గిద్దలూరు నుండి కొమరోలు మీదుగా పోరుమామిళ్ళకు పోవుదారిలో, వై.యస్.రాజశేఖరరెడ్డి (కడప) జిల్లాలో వెంటాపురం దగ్గరలో కలదు.

6. **సీతారామపురం ఆశ్రమము :** కర్నూలు జిల్లా ఔకు మండలం మంగంపేట వద్ద కలదు.

7. **కలుగొట్ల గాయత్రి ఆశ్రమము :** కర్నూలుజిల్లాలో కోవెల కుంట్లకు దగ్గరగల కలుగొట్ల గ్రామములో కలదు.

8. **గనిక్షేత్రము :** కర్నూలుజిల్లా గడివేముల మండలములో గని గ్రామములో కలదు.

9. **ఓంకారము :** కర్నూలుజిల్లా నంద్యాల దగ్గరలో గల బండి ఆత్మకూరు మండలములో కలదు.

10. **నంద్యాల :** శ్రీకాశినాయన ఆశ్రమము, కల్పనా సెంటర్‌లో కలదు.

11. **యోగానందాశ్రమము :** కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ మండలము దిగువ అహోబిలమునకు మూడు కిలోమీటర్ల దూరంలో కలదు.

జ్యోతిర్ముడి విధానము

దీక్షాకాలము అయిన తరువాత జ్యోతిర్ముడిని ధరించుట శ్రేష్టము. జ్యోతి ఇరుముడి సమర్పణతో దీక్షను పూర్తిచేయుట ఆచారములో ఉన్నది.

ఇరుముడికి కావలసిన సామగ్రి

ఆవునెయ్యి, తేనె, పంచదార, మూడు కొబ్బరికాయలు, విభూది, గంధం పొడి, కుంకుమ, బిల్వదళము, బియ్యము, అగరుబత్తీలు, కర్పూరము, పదకొండు రూపాయలు. వేకువజాముననే స్నానమాచరించి పూజాదులు

ముగించుకొని జ్యోతిర్ముడికి ఉపక్రమించవలెను. ఆకాశ వర్ణము గల సంచిని తీసుకొని అందులో పైన చెప్పిన వస్తువులన్ని వేస్తూ చివరిగా పదకొండు రూపాయలు దక్షిణను సంచిలోవుంచి 'ఓం సద్గురువేనమః' అని పదకొండు సారులు జపిస్తూ సంచిని ముడివేసి తలపై ధరించవలెను. మార్గమధ్యములో పయనించునపుడు ఈ క్రింది విధముగా భజించవలెను.

"ఓం కాశినాయన శ్రీ కాశినాయన,
జయ జయ జయ శ్రీ కాశినాయ"

మార్గమధ్యములో జ్యోతిర్ముడిని దించవలసి వచ్చినప్పుడు పరిశుద్ధమైన ప్రదేశ ములో దించవలెను. దించేటప్పుడు, మరల తలపై ఉంచుకొను నప్పుడు "ఓం శ్రీం సద్గురుం తం నమామి" అని పదకొండుసార్లు జపించ వలయును.

మార్గము

శ్రీవారిదీక్షా సమయంలో ఆళ్ళగడ్డ వద్దగల దిగువ అహోబిళమునకు చేరువలో గల యోగానందాశ్రమముచేరి భవానాశి తీర్థమందు స్నానమాచ రించి శ్రీవారిని దర్శించి భిక్షను స్వీకరించవలెను. వేకువ జాముననే లేచి నిత్య పూజాధికములు సలిపి కాలినడకన మార్గమధ్యములో గల శ్రీ ఊట్ల క్షేత్రమందు శ్రీస్వామివారిని దర్శించి గరుడాద్రిని చేరవలెను. అందు మధ్యాహ్నిక పూజాధికములు నిర్వర్తించి భిక్షను స్వీకరించవలెను. తదుపరి హన్మద్గిరిక్షేత్రం మీదుగా నాటి సాయం సమయమునకు అనగా నాయనగారి ఆరాధన రోజుకు శ్రీ జ్యోతి మహాక్షేత్రం చేరవలెను.

ఓం తత్సత్

సాధకుడు నవనారసింహక్షేత్రమైన యోగానంద వద్ద యోగములో కూర్చొన్న శ్రీ జ్యోతి క్షేత్రములో ఓడ్యాణబంధములో యుండిన శ్రీ జ్యోతి నారసింహుడు, సద్గురు కాశి నాయనగారి సమక్షములో జ్యోతి దర్శనమై, ఘటిక సిద్దేశ్వర క్షేత్రమందు కామేశ్వరి సిద్దేశ్వరుల సమక్షములో సిద్ధిప్రాప్తి కలుగును.

ఓం శ్రీం సద్గురుం తం నమామి

నాయన త్రిపుటి దివ్యక్షేత్రముల విశిష్ఠత

వేదాంతము = వేదము - అంతము - అంతము ఎక్కడ సూక్ష్మములో మోక్షము

1. యోగానంద ఆశ్రమము - యోగములో కూర్చున్నవారికి
   అహోబిల క్షేత్రము
   ఆళ్ళగడ్డ మండలము, కర్నూలుజిల్లా.

2. జ్యోతిక్షేత్రము - జ్యోతి దర్శనమై
   శ్రీ కాశినాయన సమాధి మందిరము
   శ్రీ కాశినాయన మండలము
   నరసాపురం, కడపజిల్లా.

3. ఘటిక సిద్దేశ్వరము - సిద్ధిప్రాప్తించును
   సీతారామాపురం మండలం
   పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

సమర్థ సద్గురు శ్రీకాశినాయనగారి గాయత్రీమంత్రము

శ్లో॥ యోగి రాజాయ విద్మహే
అవధూతాయ ధీమహి
తన్నో కాశినాథః ప్రచోదయాత్॥

3. మొగలిచెర్ల దత్తాత్రేయస్వామి (1944-1976)

ఉత్తమోత్తమమైనది మానవజన్మ. మానవునికి ఆలోచించగలశక్తి ఉంది. ఉచితానుచితాలు, మంచిచెడుల గురించి తెలుసుకోగల సామర్థ్యం ఉంది. అటువంటి మానవుడు తనకు తెలియని ఎన్నో విషయాలను తెలుసుకుంటూ లోకకళ్యాణం, ధర్మసంస్థాపన చేస్తూ మానవుడే మాధవుడవుతున్నాడు. కారణ జన్ములైన మహానుభావులు తమ లక్ష్యసాధనకు కొద్దిమంది అవతార రహస్యా లను తెలియజేస్తున్నారు. వీరికి కీర్తిప్రతిష్ఠలతో పనిలేదు. లక్ష్యసాధనకు ఎదురయ్యే అవరోధాలను తమకు అనుకూలంగా మార్చుకోగల శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. ఎందరో ఇట్టి మహానుభావులు లక్ష్యసాధన పూర్తి కాగానే అవతారాన్ని చాలిస్తారు. అటువంటివారిలో ఒకరు మొగలిచర్ల దత్తాత్రేయస్వామి. ఈయన శ్రీ వేణుగోపాల స్వామిగా ప్రసిద్ధి చెందారు.

కడపజిల్లా సిద్ధవటం తాలూకా ఇసుకపల్లె వాస్తవ్యులయిన తుమ్మల వేమయ్య, వెంకటసుబ్బమ్మగార్ల సంతానం. వీరు కమ్మవారు. వెంకటకృష్ణయ్య నాయుడుతోపాటు రామకృష్ణనాయుడు, రాజగోపాలనాయుడు వేణుగోపాల నాయుడు, పద్మయ్యనాయుడు కూడా వారి సంతానాలే. తారణనామ సంవత్సరం ఆషాఢశుద్ధ దశమి శనివారం (6-5-1944) నాడు వేణు గోపాలనాయుడు జన్మించారు. తండ్రి వేమయ్య నాయుడు వేణుగోపాల నాయుడు ఏడవతరగతి చదువుతుండగా మరణించాడు. అందువల్ల కుటుంబసభ్యులు అందరూ ఉదయగిరి తాలూకా తూర్పుయల్లబల్లెకు తరలివచ్చి తమ భూములను సాగుచేసుకోసాగారు. వేణుగోపాలనాయుడుకు చిన్నతనం నుండి చదువుమీద శ్రద్ధ తగ్గి సాధుసంతుల సేవ చేస్తూ ఆధ్యాత్మిక ధోరణిలో పడసాగాడు. పాఠ్యపుస్తకాలకంటే భగవద్గీత, వేదాంత గ్రంథాలను చదవడానికి ఆసక్తి చూపేవాడు. సాత్వికమైన మిత ఆహారం తీసుకుంటూ పరవిద్యకు సంబంధించిన ఆసక్తితో సన్యాసుల వెంట తిరిగేవాడు. యల్లకర్ర లక్ష్మమ్మ అనే బాలవితంతువు, ఆధ్యాత్మిక జీవి, యల్లబల్లె గ్రామవాసి గోపా లయ్యకు ఎన్నో వేదాంత విషయాలను, సాధనామార్గాలను ఉపదేశించింది. అప్పటి నుండి ఆయన ఆ గ్రామ సమీపంలో ఉన్న కొండల్లో ధ్యానం చేస్తూ కాలం గడిపేవాడు. హిమాలయాలకు ఏకాంతం కోసం వెళదామను కున్న ప్రయత్నం నెరవేరలేదు. ఆయనకు మోక్షమార్గం నిర్దేశించ డానికి కావలసిన గురువుకై తపన, ఆరాటం ఎక్కువ అయింది. సోదరులు మాత్రం

చదువు సంధ్య లేకుండా తిరుగుతున్నాడని సమయాన్ని వ్యర్థ ఆలోచనలతో వృధా చేస్తున్నాడని మెట్రిక్ పరీక్షకు కట్టిద్దామని అనుకున్నారు. మోక్షకాంక్ష కుదురును ఇవ్వక మళ్ళీ పాఠ్యపుస్తకాలు మూలపడినాయి.

వేణుగోపాలయ్య చిత్తూరు జిల్లా రేణిగుంట దగ్గర ఏర్పాటైన వ్యాసా శ్రమంలో చేరాడు. అక్కడ తనకు కావలసినవిద్య అంటే వేదాంతం, యోగం, సాధనవంటి వాటిని గురించి తెలుసుకునే పుస్తకాలను బాగా అధ్యయనం చేసి ఉపన్యాసాలు ఇవ్వడం ఆరంభించాడు. ఒకటిన్నర సంవత్సరం తర్వాత అద్భుతమైన వాక్పటిమతో అందరిని తన్మయులను చేయసాగారు. ఆశ్రమ నిర్వాహణాధికారులు ఆయనను ఇలాగే ఉపన్యాసాలు ఇచ్చే బాధ్యతను తీసుకోమని కోరారు. గురుత్వము, పదవి, ఆశ్రమ విధినియమాలు, పరువు ప్రతిష్ఠలు తన మార్గనిర్దేశనకు అవరోధనం అనుకుని తిరిగి ఇంటికి చేరు కున్నాడు.

వేణుగోపాలస్వామిని మాలకొండ ఆకర్షించింది. ఇది యల్లబల్లెకు 12మైళ్ళదూరంలో ఉంది. లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ కొలువుతీరి ఉండగా ఎందరో మహానుభావులు తపస్సుచేసి తరించిన పుణ్యస్థలం. ఇక్కడ స్వామిని శనివారం తప్ప మిగతా దినాలలో దర్శించరాదు. మహర్షులు, దేవతలు, మిగిలిన రోజులలో దర్శనానికి ఇక్కడకు వస్తారని జనాభిప్రాయం. మృగాలో, ప్రకృతి శక్తులో ఈ నియమం పాటించకపోతే హాని కలిగిస్తాయని భావిస్తారు. వేణుగోపాలయ్యకు రాత్రిపూట జనసంచారంలేని సమయంలో వెళ్ళడానికి ధైర్యంచాలలేదు అలా అని ఇంట్లోను ఉండలేకపోయాడు. మాలకొండ వద్ద సత్రంలో భోజనం ఒకపూటే తిని మధ్యాహ్నాలు కొండపైకి వెళ్ళి ధ్యానం చేయసాగాడు. అయినా ఇది అతనికి సంతృప్తిని ఇవ్వలేకపోయింది. ఇటువంటి సమయంలో బాలబ్రహ్మస్వామి చిత్తూరు జిల్లా పాపానాయుడు పేటకు చెందిన ఆయన గురువుగా మార్గనిర్దేశకుడుగా లభించాడు. బాల బ్రహ్మస్వామివారు మలయాళ స్వామివారు ఏర్పాటు చేసిన వ్యాసాశ్రమానికి సమీపానగల బుగ్గలో సమాధి చెందిన మడుగు స్వామి వారి శిష్యుడు. గురుముఖంగా ఎన్నో వేదాంత, యోగసంబంధ విషయాలువిన్నాడు. అపుడు వేణుగోపాలయ్య వారికి ప్రకృతిని జయించగలశక్తి లభ్యమయింది. తన సాధనకు మాలకొండకు ఉత్తరాన పార్వతీదేవిమఠం ఆపైన ఉన్న శివా లయం, దగ్గరలోని గుహలను ఎంచుకున్నాడు. సాధన నిరాటంకంగా

జరిగింది. విజయవాడలోని దాల్‌మిల్లు అధిపతి, కంబాల దిన్నె గ్రామ నివాసి చక్కా కేశవులు శెట్టి మాలకొండయ్య స్వామి దర్శనార్థం వస్తూ వేణుగోపాల యోగితో పరిచయం పెంచుకున్నాడు. సాధనపట్ల ఆకర్షణకల భక్తుడు అయినాడు. స్వామివారి సాధనకు ఆటంకాలుగా కనిపించే క్రిమి కీటకాలను చూసి గాడ్రేజ్ మంచం, దోమతెర, శాలువ భక్తిపూర్వకంగా కేశవులుశెట్టి సమర్పించాడు. దేవిసాక్షాత్కారం కలిగించమని కేశువులు స్వామిని కోరాడు. కేశవులు పద్మాసనంలో స్థిరంగా కళ్ళుమూసుకుని ధ్యానిస్తూ సమాధి స్థితికి చేరాడు. పదినిమిషాలకన్నా ముందే కేశవులకి విచిత్రమైన అనుభూతి కలిగింది. కళ్ళఎదురుగా ఎర్రటి వెల్లువ కనపడటంలో స్వామి స్వామి అని కేకలు వేస్తూ కళ్ళు తెరిచాడు. క్రమేణా దృశ్యం మాయమైనది. జరిగిన దానిని వివరిస్తే కొంత వెలుతురుకే భయపడితే సంపూర్ణ దర్శనాన్ని భరించ లేవని తపస్సు, యోగ సాధన శరీరానికి, మనస్సుకు స్థిరత్వం కలిగిస్తాయి. అందుకే సాధన చేయాలి. వేణుగోపాలస్వామికి కేశవులే ప్రథమ భక్తుడు. 1973లో కంబాలదిన్నె కేశవులు 3వఅమ్మాయి హైమవతి వివాహానికి విజయవాడ వచ్చి తోడల్లుడు మెంటా మస్తాన్‌రావు ఇంట్లో 15 రోజులు స్వామివారున్నారు. భోజనం,అల్పాహారం మినహా ఎప్పుడు ధ్యానంలో ఉండే వారు.

మాలకొండస్వామి ఉన్నారని జనంవస్తే వారికి కనపడకుండా మారు మూల గుహలో ధ్యానం చేసుకునేవారు. నెలకొకసారి స్వామివారి సోదరులు ఆహారపదార్థాలు తెచ్చిపెట్టేవారు. రెండు, మూడు రోజులకొకసారి పెసర పప్పు, బియ్యం వండుకు తినేవారు. భక్తులు ఏ ఫలమిచ్చినా తినేవారు. స్వామిశరీరం కృశించి తలపై జుట్టు జడలు కట్టేది. దేహాభిమానం పోయి దిగంబర యోగిగా, అపరశివునిలా దివ్యతేజస్సు కలిగి ఉండేవారు. మోక్షం కోసం సాగించిన తపో దీక్షకు అమ్మవారు ప్రత్యక్షమై కర్మశేషం తీరడానికి తపస్సు చేయమని అందుకు తగిన ప్రదేశం లభ్యమౌతుందని ఆదేశించింది.

స్వామివారిని అవధూతగా తలచిన ప్రజలు తమ కష్టాలు చెప్పుకునే వారు. శనివారం లక్ష్మీనరసింహస్వామి దర్శనంతో పాటు ఈస్వామి దర్శనం కూడా భక్తులు చేసుకునేవారు. తన తపస్సుకు భంగం కలిగించే వాతా వరణం, ఆర్భాటం స్వామికి నచ్చలేదు. చక్కా కేశవులు విజయవాడలో మందిర నిర్మాణం చేస్తాననంటే స్వామి వద్దన్నారు. తన తపస్సుకు అనువైన

స్థలం జగన్మాతే చూపిస్తుందన్నారు. రెండు వాగుల మధ్య, పడమటమిట్ట, ఈశాన్యం పల్లంగా ఉన్న స్థలమయితే బాగుండుననిపించింది. కాని ఇది ఎక్కడ లభిస్తుంది? సంకల్ప బలం గట్టిగా ఉండే కోరిన కోరికలు తీరడానికి అనువైన పరిస్థితులు అవే కల్పించబడతాయి. పవనిశ్రీధర్‌రావు, నిర్మల ప్రభావతిలకు స్వామి నచ్చిన, మెచ్చిన కోరిక తీర్చగల సామర్థ్యం ఉన్న పుణ్యదంపతులు. వీరు మొగలిచర్ల గ్రామవాసులు. స్వామివారితో వీరి పరిచయం విచిత్రంగా జరిగింది. మాలకొండకు 4 మైళ్ళ దూరంలో మొగలి చర్ల అనేగ్రామం ఉంది. పవనిశ్రీధర్‌రావు దంపతులు 30 ఏళ్ళుగా మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటూ సేవిస్తున్నారు. అరణ్య ప్రాంతం అవటంవల్ల కొండపైకి దారిలేదు. కొంతమంది కలిసి వెళ్ళేవారు. లక్ష్మీ నరసింహస్వామి గుడికి రోడ్డు వేయించే ప్రయత్నంలో శ్రీధర్‌రావు 1973లో ఈ అవధూతను చూశారు. ఈయన నిజమైన తపస్వి, దొంగ సాధువా ఆరాతీశారు. పార్వతిదేవి మఠం పూజారి వృద్ధుడు యాదవుడు గంగయ్య ద్వారా అతడు మహానుభావుడని తెలుసుకున్నాడు. స్వామిమౌనదీక్షలో ఉండటం వల్ల శ్రీధర్‌రావుగారికి కాగితం మీద కావలసిన భూమి, మందిరం వివరాలు వ్రాశారు.

తానుచూసినది అంతా కూడా భార్యకుచెప్పి స్వామిదర్శనానికి రమ్మనగా ఆమె అంగీకరించలేదు. కాని ఆమెలోని మాతృప్రేమ ముందు ఓడిపోయి 1974 సంక్రాంతి పండుగ భోగినాడు స్వామి మౌనవ్రతం పూర్తవుతుదందని దర్శనానికి రమ్మనమని భర్త అడగగానే అందుకు అంగీకరించింది. ఆమెకు ప్రథమ దర్శనంలోనే సద్భావం స్వామిపట్ల కలిగి, నాయనా అని పిలిచి అవధూతకు మాతృస్థానంలో స్థిరపడింది. స్వామి ఆమెకు మంత్రోపదేశం చేశారు. తొలిదర్శనంలోనే ఆమె పార్వతీదేవి మఠం వద్దకు పోగానే తేజో మయ వర్చస్సు, దండ కమండలాలు, జటాజూటంతో స్వామి ఎదురుగా వచ్చి చిరునవ్వుతో దంపతులను పలకరించారు.

విక్రాలశేషాచార్యుల వారి ధర్మపత్ని శ్రీదేవమ్మ ప్రభావతిని సుపుత్ర ప్రాప్తిరస్తు అని దీవించిన ఫలితమే స్వామిని బిడ్డగా స్వీకరించటం అని అనుభవంలో అర్థం అయింది. స్వామి ఒకసారి ఈదంపతులలో తమ ఇంటికివస్తానని బండిలో బయలుదేరారు. దిగంబరయోగిగా ఇంటికివస్తే

ఎలాఅనేవారి మనసులోని సందేహం తెలుసుకొని గుహలోకి వెళ్ళి చిన్న కొల్లాయి చుట్టుకు వచ్చారు. ప్రయాణలో స్వామి మీద నుండి వచ్చే గాలి దుర్గంధం తెస్తుంటే యోగి ఐనా స్నానం చేయకపోతే భరించటం ఎలా అని మనసులో అనుకున్న తక్షణం సమాధి నిష్ఠలో వారం ఉండి స్నానం చేయకపోతే దుర్గంధం రాదా అని నవ్వుతూ సమాధానం చెప్పిన మరుక్షణం ఆయనమీద నుండి వచ్చినగాలి సుగంధ పరిమళ భరితం అయినది.

శ్రీధరరావు దంపతులను కోరిన భూమి వారి ఫకీరుమాన్యం. స్వామి ఆ భూమిని చూస్తూనే ఇది మీకు ఈశ్వరసాక్షాత్కారం జరిగిన చోటు ఇదే నాకు కావాలి అన్నారు. వారి పూజామందిరంలో పూజలందుకుంటున్న శివలింగం ఆ ప్రాంతంలో లభించినదే. స్వామి ఆదేశం ప్రకారం బావికోసం తవ్వుతుండగా పెద్ద బండరాయి పడింది. అక్కడ నీరు పడదని పనివారు నిరాశచెందారు. కాని బండ చీల్చుకుని పాతాళగంగపైకి ఉబికింది. ఈ దంపతులను ఎంతో మంది ఎన్నో రకాలుగా హేళన చేస్తున్నా అకుంఠిత దీక్షతో స్వామివారి ఆదేశాలను పాటిస్తూ ధన్య జీవితం గడుపుతున్నారు.

తమ భూమినిఇస్తే స్వామివారు లౌకిక ప్రపంచ బంధాలలో చిక్కుకుంటారేమో నని సందేహం కలిగింది. స్వామికి గుహ అనుకూలంగా తలుపులు, కిటికీలు అన్ని సౌకర్యాలు అమర్చారు. స్వామి తమకు ప్రత్యేకంగా ఆ భూమే కావాలన్నారు. దేవికృపవలన ఈ దంపతులవలననే నెరవేరుతుందన్నారు. శ్రీధరరావుగారి భూమి మొగలిచర్లకు ఒకటిన్నర మైలు దూరంలో ఉంది. అక్కడ 5 ఎకరాల తనకు కావాలని స్వామి కోరారు. మన్నేరు (మార్కండేయనది) తమది పిండివాగుమధ్య ఉన్న స్థలంను ఫకీరుమాన్యం అంటారు. స్థలనిర్ధయంచేసి బావి తవ్వించమని చెప్పి మాలకొండ వెళ్ళిపోయారు. ఉదయగిరి తాలూకా గొట్టిగుండాల గ్రామవాసి బొగ్గవరపు చినమీరాశెట్టి, భార్యవెంకట సుబ్బమ్మ స్వామికి మందిరం నిర్మించారు. వాస్తు ప్రకారం ఒక చిన్నపాకస్వామివారు వేయించుకున్నారు. ఏడు నెలలలో నిర్మాణం పూర్తయింది. ఇన్ని రోజులు శ్రీధరరావుగారే ఆహారం పంపేవారు. నిర్మాణం జరిగేటప్పుడు వచ్చిన భక్తులకు వేదాంత గోష్ఠి, మంత్రోపదేశమో, పూజావిధానమో చెప్పేవారు. కొందరు వస్తే తనవద్ద మహిమలేవిలేవని పొమ్మని కసురుకునేవారు. శ్రీధరరావు గారింటికి స్వామి వస్తే వారి వారి ఆధ్యాత్మిక పరిపక్వత బట్టి సమాధానం లభించేది.

స్వామివారు మందిర ప్రవేశంను 1975 ఆగష్టు 15 శ్రావణ శుక్రవారం నాడు చేసి బయట తాళం వేయించారు. 20 రోజులకొకసారి శ్రీధర్‌రావు దంపతులను కావలసిన పదార్థాలు పంపమని కోరారు. మీరాశెట్టి దంపతులు, విజయవాడ నుండి చక్కా కేశవులు స్వామి దగ్గరకువచ్చి వేదాంత విషయాలు చెప్పించుకునేవారు. ఆయన ఎవరో అని తెలుసుకునే ప్రయత్నంలో ఎవరయినా ప్రశ్నిస్తే వేదాంత పర సమాధానాలు చెప్పేవారు. నీవెవరు? నేనే సమాధానం. నేనే అంటే కేవలం పరబ్రహ్మ స్వరూపిని. నీ నామం? స్వయంప్రకాశ నామం. నీ గోత్రం? పరబ్రహ్మ గోత్రం. నీ వంశం? ఋషివంశం. మతం? సన్మతము. పీఠం? బృహద్వాశిష్ఠపీఠం. గ్రామం? సాంఖ్యం? తాలూకా? తారకం, జిల్లా? అమనస్కం. రాజధాని? అచలం.

నిరంతర యోగాసనాల వలన స్వామి శరీరంపై గాయాలైనాయి. ఐనా లెక్కచేయలేదు. 1976 ఏప్రిల్ 30న శ్రీధరరావు దంపతులు స్వామి వారిని దర్శించి మాట్లాడి వచ్చారు. 1976 మే నెల 3వ తేదీన పాలు, దోసకాయలు పంపమని శ్రీధరరావు దంపతులకు చెప్పారు. బాలయ్య అవి ఇవ్వడానికి వెళ్ళినపుడు 3 రోజుల వరకు మందిరం వద్దకు ఎవరిని రావద్దని చెప్పమన్నారు. తపో మందిరంలో 6-5-1976న స్వామి వారు బయట పందిరికింద ఉత్తరాభిముఖంగా కూర్చుని ధ్యానంలో మునిగిపోయారు. మొగలిచర్ల వాస్తవ్యుడు గంగాడి ఎరుకలయ్య పనిమీద వెలిగండ్ల గ్రామం పోతూస్వామి వారిని ప్రహరీగోడ మీద నుండి చూస్తే ధ్యానమగ్నులై కనిపించినారు. దూరం నుండే నమస్కరించి వెళ్ళిపోయాడు. మళ్ళీ మధ్యాహ్నం 12 గంటలకు తిరిగివస్తూ అలాగే ప్రహరీగోడమీద నుండి చూస్తే ఎండకు దేహం కందిపోయినా ఆయనలో చలనం కనిపించలేదు. అతను వెంటనే మొగలిచర్లలోని శ్రీధరరావు దంపతులకు తెలియజేశాడు. ఇంతకు ముందే స్వామి తమను జీవసమాధి చేయమని ఈ దంపతులను కోరాడు. ఆ విషయం జ్ఞప్తికి రావడంతో స్వామి శివైక్యం చెందారేమోనని కొందరు గ్రామస్థులను వెంట పెట్టుకుని ప్రవేశద్వారం తాళం తీసి స్వామి వద్దకు వెళ్ళి చూశారు. శరీరానికి చలనం లేకపోయినా తేజోమయంగా ఉండి శరీరభాగాలు కదులుతున్నాయి. గ్రామస్థుల సహాయంతో స్వామిని తపో మందిరం వరండాలో ఉత్తరాభిముఖంగా పులిచర్మం మీద కూర్చోబెట్టారు. స్వామి విషయాన్ని శ్రీధర్‌రావుగారు ఆయన తల్లి, సోదరులకు మీరాశెట్టి

దంపతులకు తెలిపారు. వారు అక్కడకు రాత్రి 8 గంటలకు చేరుకున్నారు. అందరికి వసతి ఏర్పాటుచేశారు. తెల్లవారుజామున 3 గంటల నుండి స్వామివారి నాభి నుండి బ్రహ్మాండమైన నాదం ఉద్భవించింది. ఆ శబ్దం మోటారుసైకిల్ హారన్‌వలె వినపడటం వలన ప్రజలు భ్రమపడి అటుగా ఎవరు రాకపోవడం వలన ఆ శబ్దం స్వామి వారి శరీరం నుండి వస్తున్నదని గ్రహించారు. స్వామి శిరస్సు పైభాగం నుండి చీలి రక్తంచిమ్మగా ఆ ధ్వని ఆగిపోయింది. బ్రహ్మరంధ్రం ద్వారా ప్రాణం బహిష్క్రమణ అయినదని తెలుసుకున్నారు. ఒక తేజం లేత నీలిరంగు కాంతిపుంజం మందిరం పరిసరాలను ఆ సమయంలో ఆవహించింది. తమ జన్మ ధన్యమైనదని అక్కడ వున్నవారు భావించారు. **వైశాఖ శుద్ధ సప్తమి గురువారం 6-5-1976న జనం స్వామిదర్శనం కోసం తీర్థ ప్రజలలాగా వచ్చి కొబ్బరి కాయలుకొట్టి పూజలు చేశారు.** స్వామి కోరుకున్న స్థలంలోనేసమాధిచేశారు, స్వామి తన ఇష్టదైవమైన దత్తాత్రేయ స్వామిని ప్రత్యక్షం చేసుకోవడం వలన అప్పటి నుండి తనను శ్రీదత్తాత్రేయస్వామిగా పిలవమని శనివారం తప్ప మిగతావారాలలో మందిరంలో పూజలు జరపమని వ్రాశారు. సాధనలో మార్గదర్శకత్వం వహించి, ఏ ఆర్భాటాలు, ఆడంబరాలు కోరుకోక 32 ఏళ్ళ వయస్సులో సిద్ధి పొందారు.

లక్ష్మీపురం గ్రామవాసి అయిన గంధం లక్ష్మీనరసింహస్వామి సమాధిని ఎంతో అందంగా తీర్చిదిద్దారు. 26-5-1976 వేదవల్లి రామయ్య ఆధ్వర్యంలో స్వామిసమాధి వద్ద నారాయణబలిహోమం నిర్వహించారు. కలికి వాయుశ్రీమాన్ విక్రాల శేషాచార్యులు దత్తాత్రేయ అష్టోత్తర శతనామ స్తోత్రము, సహస్రనామస్తోత్రం మందిరంలో పూజలు జరుపుతున్నారు.

మొగలిచర్ల స్వామి మందిరంను దర్శించుకోవాలనుకునే భక్తుల సౌకర్యం కోసం ఆర్.టి.సి కందరుకూరునుండి వారు బస్సులు నడుపుతున్నారు. భక్తులకు, అర్చకులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారు. స్వామి బతికి ఉన్నపుడే కాక సమాధిచెందిన తరువాత కూడా తమ మహిమలు చూపసాగారు. భక్తులు విన్నవించుకున్న కష్టాలను తీర్చివారిని బాధావిముక్తులను చేస్తున్నారు. వెలిగండ్ల వాసి కొండవీటి లక్ష్మయ్యకు కలలో కనిపించి కలం ఇచ్చి కవిత్వం రాయమనగా అతడు 150 పద్యాలలో స్వామి జీవిత చరిత్రను సాధుదత్తాత్రేయ స్వప్రకాశ అనే మకుటంతో వ్రాశాడు. స్వామి

జీవిత చరిత్రతో కలిగిన ప్రేరణ వలన ప్రభావతమ్మ దత్తాత్రేయ చరిత్రను లాలిపాటగా వ్రాసింది. ఎవరిని ఏమి ఆశించకుండా చిన్న వయస్సులోనే సిద్ధిపొందిన స్వామివారు శ్రీదత్తాత్రేయస్వామి. కందుకూరు నుండి మొగిలిచర్లకు బస్సుసౌకర్యము కలదు. ఒంగోలు నుండి కందుకూరు బస్సు సౌకర్యము కలదు.

మొగిలిచర్ల దత్తాత్రేయ క్షేత్రమునకు బస్సు మార్గములు

1. లింగ సముద్రంనుండి 10 కి.మీ.దూరము
2. తిరుపతి నుండి 178 కి.మీ.
3. టెట్టురైల్వేస్టేషను నేఉండి 37 కి.మీ.
4. కావలి నుండి 39 కి.మీ.
5. నెల్లూరు నుండి 82 కి.మీ.
6. ఒంగోలు నుండి 65 కి.మీ.
7. హైదరాబాదునుండి 289 కి.మీ.
8. వలేటివారి పాలెం నుండి 13 కి.మీ. దూరము

మొగిలిచర్ల దత్తాత్రేయ క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా కావలి చేరడానికి

1. నవజీవన్ ఎక్స్‌ప్రెస్
2. హైదరాబాదు ఎక్స్‌ప్రెస్
3. చెన్నై ఎక్స్‌ప్రెస్
4. సింహపురి ఎక్స్‌ప్రెస్
5. పినాకినీ ఎక్స్‌ప్రెస్
6. నారాయణాద్రి

మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి ప్రధాన పండుగలు :

1. వైశాఖశుద్ధ సప్తమి 6-5-1976 ఆరాధన
2. ప్రతి శనివారం మాలకొండ లక్ష్మీనరసింహస్వామివారిదర్శనము. (మల్యాద్రి) మరునాడు ఆదివారం మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి దర్శనం
3. 40రోజులు మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామివారి దీక్ష ఉన్నది.

మొగిలిచర్ల దత్తాత్రేయస్వామివారి అష్టోత్తరశతనామావళి

ఓం దత్తాయ నమః
ఓం యోగేశ్వరాయ నమః
ఓం శ్రీమతే నమః
ఓం అత్రేయాయ నమః
ఓం అనసూయాసతీగర్భ సుధారధి
-సుధాకరాయ నమః
ఓం నారాయణాంశ జంజాతాయనమః
ఓం లక్ష్మీశాయ నమః
ఓం శశిసోదరాయ నమః
ఓం దూర్వాసతాపసభాలిత్రే నమః
ఓం యోగమార్గ ప్రవర్తకాయనమః
ఓం దేవర్షిగౌతమహిమ్నే నమః
ఓం విరజసే నమః
ఓం నిస్తమసే నమః
ఓం ప్రభవే నమః
ఓం విరక్తాయ నమః
ఓం భక్తవరదాయ నమః
ఓం భవసాగరతారకాయ నమః
ఓం సర్వలోకార్చితాయ నమః
ఓం స్వామినే నమః
ఓం జన్మమృత్యుజరాతిగాయ నమః
ఓం ధర్మమూర్తయే నమః
ఓం పాపహరాయ నమః
ఓం శ్రితత్రాత్రే నమః
ఓం ఖలాంతకాయ నమః
ఓం మహానుభావాయ నమః
ఓం భగవతే నమః
ఓం ప్రసన్నాత్మనే నమః
ఓం శ్రితావనాయ నమః
ఓం అజాయ నమః
ఓం స్వైరజనయే నమః
ఓం ధీయతే నమః
ఓం చేతనోద్ధార సంభవాయనమః
ఓం అరూపాయ నమః
ఓం నిర్గుణాయ నమః
ఓం గుణవత్తరాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం పుణ్యచారిత్రకీర్తనాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం సర్వగాయ నమః
ఓం స్థేయసే నమః
ఓం భవ్యాయ నమః
ఓం స్తవ్యాయ నమః
ఓం స్తుతాయ నమః
ఓం తతాయ నమః
ఓం సిద్ధాయ నమః
ఓం సిద్ధాసేవ్యాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం కందర్భమోహనాయ నమః
ఓం దేవాయ నమః
ఓం అర్ధాంగాలింగతాంగనాయనమః
ఓం దిగ్వాససే నమః
ఓం దిద్వివాససే నమః
ఓం సిద్ధాదాయ నమః

ఓం సిద్ధాసేవితాయ నమః
ఓం యోగగమ్యాయ నమః
ఓం యోగరతాయ నమః
ఓం యోగిధ్యేయాంఘ్రిపంకజాయనమః
ఓం చందనా అష్టసర్వాంగాయ నమః
ఓం భస్మోద్ధూళితవిగ్రహాయ నమః
ఓం దారిద్ర్యరంగ్వ్యధాహత్రేనమః
ఓం శాంతాయ నమః
ఓం దాంతాయ నమః
ఓం జగన్నుతాయ నమః
ఓం పరమాత్మనే నమః
ఓం శృతిజ్ఞేయాయ నమః
ఓం భుక్తిముక్తి ప్రదాయకాయనమః
ఓం ప్రావృషేణ్యాంబువాహశ్రియేనమః
ఓం కార్తవీర్య పృపూజితాయనమః
ఓం వర్షిష్ఠాయ నమః
ఓం వరిష్ఠాయ నమః
ఓం పరమేష్ట్యాడిపూజితాయనమః
ఓం తమోపహరయ నమః
ఓం జ్ఞాననిధయే నమః
ఓం యతీశాయ నమః
ఓం మహతే నమః
ఓం గురవే నమః
ఓం షడ్భుజాయ నమః
ఓం శంఖచక్రాఖ్యగదాకుండే
-త్రిశూలభృతే నమః
ఓం సర్వవంద్యాయ నమః
ఓం సర్వసుహృదే నమః
ఓం పరస్మై జ్యోతిషే నమః
ఓం పవాత్పరాయ నమః
ఓం తాపనిర్వాషణ సుధాసార
-భూతాంఘ్రిసంస్మృతియేనమః
ఓం సుగంధరేధీర్వ పుండ్ర
-త్రిపుండ్రాపముఖత్రియాయనమః
ఓం సహస్రబాహు సామ్రాజ్యదాన
-ప్రీతార్జునాంచితాయ నమః
ఓం మృతసంజీవనఖ్యాత
-పృభోవదుపాసకాయనమః
ఓం జయదాయ నమః
ఓం జాడ్యఘ్నే నమః
ఓం జిత్నే నమః
ఓం నిత్యాయ నమః
ఓం సూతగీతి మునిస్తోమశ్రిత
-మహత్త్వవైభవాయ నమః
ఓం ఆత్మవిద్యా వితర్షణ
-హర్షితాలర్క ముఖ్యకాయనమః
ఓం నిరంజనాయ నమః
ఓం నిష్కళంకాయ నమః
ఓం నిత్యతృప్తాయ నమః
ఓం నిరామయాయ నమః
ఓం చిదానందమయా నమః
ఓం సాక్షిణే నమః
ఓం శరణ్యాయ నమః
ఓం సర్వదాయకాయ నమః

4. మిట్టపాలెం నారాయణస్వామి

నెల్లూరు కనిగిరి తాలూకాలోని కోవెలంపాటి మిట్టపాలెంలో మెట్ట సేద్యంతోపాటు పాములు, తేళ్ళుకూడా ఎక్కువ. అక్కడ కొమ్మినేని మహాలక్ష్మమ్మ. వెంకటరామయ్య అనే కమ్మ దంపతులు. కూటికి పేదవారైనా సదాచారానికి సంపన్నులు. సమున్నతులు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఒకరు పెద్ద వెంగళమ్మ, చిన్నఅమ్మాయి చిన్న వెంగళమ్మలు. మూడవ కాన్పుకుప్రసవ వేదన మూడురోజులైనా ప్రసవం జరగలేదు. మూడవనాడు శంఖచక్రగదా ధారి కలలో కనబడి పుత్రుడు జన్మిస్తాడని అతని మూలంగా ఎందరో తరిస్తారనిచెప్పి అంతర్ధానమయ్యాడు. తరువాత సుఖప్రసవమైనది. పిల్ల వానికి కొండయ్య అన్న నామకరణం చేశారు. తరువాత పాపయ్య జన్మిం చాడు. అంతకుముందే పెద్ద వెంగళమ్మకు పెళ్ళైనది. చిన్న వెంగళమ్మకు బీదరికం కారణంగా పెండ్లికాలేదు. మహాలక్ష్మమ్మ దుస్థితికి విచారిస్తుంటే కొండయ్య వచ్చి మూడుదినాల్లో చిన్నక్కకు మంచి సంబంధం వస్తుంది అని ఊరడించాడు. మూడవనాడు కంభంపాడు నలబోతువారు వచ్చి పిల్లను చూసి కట్నం లేకుండా లగ్నం పెట్టుకు వెళ్ళారు. పెళ్ళైంది చిన్న వెంగళమ్మ కాపురానికిపోయింది.

కొండయ్య పెరిగిన కొద్ది చేష్టలు విలక్షణంగా ఉండేవి. ఎక్కడెక్కడో తిరిగిరాళ్ళను తెచ్చి పూజించేవాడు. తోటి బాలురు వెఱ్ఱి వెంగళప్ప అని గేలిచేసేవారు. అయినా చలించేవాడు కాదు కొండయ్య. కొండయ్య వారికి భగవద్భక్తి బోధించేవాడు. కొండయ్యను వాళ్ళు రాళ్ళతో కొడితే పాపయ్య ప్రతీకారాన్ని పూనుకుంటే వద్దని వారించేవాడు కొండయ్య. లోకమంతా కొండయ్య పిచ్చివాడని ఎప్పుడో ఒకప్పుడు అతని ఔన్నత్యాన్ని లోకం గుర్తిస్తుందని గురవయ్య అనేవాడు. కొడుకు గోసాయిలో కలిసిపోతున్నాడని వెంకటరామయ్య మనోవ్యాధితో మంచంపట్టి మరణించాడు. మహాలక్ష్మమ్మ కొండయ్యను ఏదైనా పని చెయ్యమంటే ఆ పరమేశ్వరుడే చూసుకుంటాడు అనేవాడు. భక్తిగలవాడికి భుక్తికి కరువుండదని అన్నాడు. మనకీ రెండు ముద్దలుచాలు అనేవాడు కొండయ్య. గత్యంతరం లేని పరిస్థితులలో కొండ య్యతో తీర్థయాత్రలకు బయలుదేరారు. గ్రామైకరాత్రంగా నిద్రచేస్తూ భిక్షిం చిన భిక్షతో భోజనం చేసేవాడు. పురాణ కాలక్షేపం చేసేవాడు. గ్రామీణులు ఆయనను చిన్నస్వామి అనేవారు. చివరకు కంభంపాడు చేరారు ఆ ముగ్గురు.

సోదరి చిన్నవెంగళాంబ వారికాతిథ్యమిచ్చింది. అన్న స్వామిగా పూజలందు కుంటున్నందుకు సంతసించింది. తనకు సంతాన ప్రాప్తి గురించి అడుగగా కొండయ్య సంతానప్రాప్తి ఉందని కొడుకు, కూతురు పుడతారని కూతురుని పాపయ్యకిచ్చి వివాహం చెయ్యమని ఆదేశించాడు. మరీ నీపెళ్ళాంగతో అని ప్రశ్నించగా తను సన్యాసయోగమని వివాహ ప్రసక్తే లేదని అందుకుని తమ్ముని పెళ్ళిచెయ్యమని చెప్పానని చెప్పాడు. తమ్ముని పెళ్ళి చెయ్యడం తన బాధ్యత అది నీవు శ్రీమంతురాలివై నాతమ్ముని మరవద్దని ఆమెను హెచ్చరించాడు. ఆమె సరే నన్నది. కొండయ్య పురాణాలు చెబుతూ ఎవరైనా కలిగినవారు ఇస్తే తీసుకునేవాడు. అది తల్లికిచ్చి మాతృఋణం తీరుతున్న దని, తమ్ముని పెళ్ళిచేస్తే పితృఋణం తీరుతుందని భావించే వాడు. ఒకనాడు ముగ్గురు అడవిలో పయనిస్తుండగా హఠాత్తుగా మహాలక్ష్మమ్మకు వాంతులై మరణించింది. తెల్లవారిన తరువాత కొండయ్య ఆమెకు అంత్యక్రియలు చేసి కొండయ్య తమ్ముడు పాపయ్యను పెద్ద వెంగళమ్మ గ్రామం భద్రాయ పాలెంకు తీసుకుపోయి అప్పగించినాడు. తమ్మునికి వ్యవసాయ పనులు నేర్పించి చిన్నక్క బిడ్డతో పెళ్ళి చెయ్యమని చెప్పినాడు. అతడు నార కొండలో ఆ చుట్టు పక్కల తిరుగుతుండేవాడు. అక్కడి ప్రజలు అతనికి పిచ్చి ముదిరందని అనుకున్నారు. అక్కడికి దగ్గరలో మున్నేరులో స్నానం చేసి ముష్టిపండ్లు, బొమ్మజెముడు పాలుతాగుతుండేవాడు.

కొండయ్య ఒకనాడు ఒక వృద్ధుని తీసుకుని పసువుల కాపరి వద్దకు వెళ్ళి ఇంత ముద్దపెట్టమని అతని కడుపు నిండుతుందని యాచించాడు. వారు నీకే తిండిలేదు. ఇంక అతడికేం పెడతావు అనిహేళన చేశారు. కొండయ్య ఏమి మాట్లాడకుండా వెళ్ళిపోయినాడు. మధ్యాహ్నమైంది. చెట్టుకు కట్టిన మూటలకై చూశారు. పశువుల కాపరులు. అక్కడ వారి మూటలు కనిపించలేదు. వాళ్ళు కొండయ్య కనపడితే తనకేమీ తెలియదన్నాడు. వాళ్ళను ఏమార్చడానికి మరో చెట్టు చూపి దానిపై ఉన్నాయని చెప్పాడు. ఆ చెట్టు వద్దకు పోయి చూశారు. అ క్కడ ఏమీ కనిపించలేదు. అవి మొదట కట్టినచెట్టుకే వేలాడుతున్నాయి. ఇదంతాకొండయ్య మహత్యం అనుకున్నారు. మరునాడుదయం భద్రాయపాలెం పిల్లలు మిట్టపాలెం పిల్లలు నారకొండవద్ద పశువులను మేపుకొనుచుండగా నగారామోత వినిపించింది. అటుపోయి చూస్తే ఏమీ కనిపించలేదు. ధ్వనిమాత్రం వస్తూనే ఉంది. వాళ్ళు ఆశ్చర్యంతో

దిక్కులు చూస్తుండగా ఆ పాదమస్తకం పాములు చుట్టుకుని కొండయ్య శివతాండవం చేస్తున్నాడు. వారా విషయం భద్రాయపాలెం వెళ్ళి వెంగళమ్మకు చెప్పారు. అన్నను చూడ పాపయ్య వస్తే పాములు మాయమైనాయి. అక్క బావల అనుమతితోలోపలకు రాకూడదని తమ్ముని మందలించి మరునాడు తాను కూడా పొలానికి వస్తానని సాగనంపాడు. మరునాడు గురవయ్య గొఱ్ఱెలతో పొలానికి పోయినాడు. విత్తనాలు గంపతో పాపయ్య బయలుదేరాడు. నారకొండ వద్దకు ఒక మహనీయుడు వచ్చి కొండయ్య నాల్కపై విభూతితో మంత్రోపదేశం చేసి అర్హులకు మంత్రోపదేశం చెయ్యి. నారాయణ మంత్ర జపం చెయ్యి అని అదృశ్యమైనాడు. పాపయ్య విత్తనాల గంపతో వస్తే ఎందుకు వచ్చావని అడిగాడు. అతడు నాకు యోగి కనపడి అన్నయ్య రాలేదా?అని అడిగాడు. తరువాత మాయమైనాడు. అతడొక మాంత్రికుని వలె ఉన్నాడు. భయపడి నీకేమైనా హాని కలిగిందేమోనని వచ్చానని చెప్పాడు. కొండయ్య తమ్మునితో ఇక మీకు నాకు ఏసంబంధం లేదు. తన పేరు నారాయణస్వామి అన్నారు. వచ్చే సంవత్సరం పెళ్ళి జరుగుతుంది. నేను నిన్ను కాపాడుతుంటాను. తామరాకుపై నీటిబొట్టువలె సంసారం చెయ్యి,. అత్యవసరమైతేనే ఇక్కడకు రా. అని వారిని పొమ్మన్నాడు. గురవయ్య పెద్ద వెంగళమ్మ పాపయ్యలు, కొండయ్యను స్వామిగా కొలవసాగారు.

పాపయ్య కంభంపాడు పోయి తనకు భాగీరథి నిచ్చి పెళ్ళి చెయ్యమని అడిగాడు. ఆమెనిరాకరించింది. పాపయ్య నారకొండపోయి విషయం నారాయణస్వామికి చెప్పాడు. నారాయణస్వామి తనకు తానె వారం రోజులలో పిల్ల నిస్తానంటుంది. అంగీకరించు అని చెప్పి విషయలోలుడవు కావద్దు. నీ పనులు చేసుకొమ్మని సలహానిచ్చాడు. ఐదవ రోజున చినవెంగళాంబ భద్రాయపాలెంపోయి తనకు కలలో ఒక మహానుభహావుడు కనపడి తాను హెచ్చరించిన సంగతి గుర్తుచేయగా ఆమె పశ్చాత్తాపం ప్రకటించి ముహూర్తం పెట్టించి వివాహం జరిపించింది. కొండయ్య నారాయణ స్వామిగామారి నాగభరణాలు, విభూతి ధరించి భక్తుల పూజలందుకుంటున్నాడు. సమీపగ్రామంలోని బ్రాహ్మణాగ్రహారంలో కాయపల్లె, బ్రాహ్మణుల లోకావారు, విట్టెపువారు, నారాయణస్వామిపై ధ్వజమెత్తారు. ఆ కారణద్వేషం నారాయణస్వామిపై పెరిగింది. వారు స్వామిపై మంత్రప్రయోగం చేశారు. ఫలితంగా శరీరమంతా బొబ్బలు వచ్చాయి. భద్రాయపల్లె దుగ్గిరెడ్డి సుబ్బమ్మ

స్వామికి రోజూ పాలుతెచ్చేది. ఆమె నారాయణస్వామి భక్తురాలు. పాలు స్వామిచే ఆరగింపుచేసేది. బొబ్బలతో బాధపడుతున్న నారాయణస్వామిని చూసి ఆమె ఇదేమి స్వామి అని అడుగగా గ్రామగ్రామబ్రాహ్మణుల బొబ్బలు ప్రయోగంచేశారు. ప్రమాదమేమీలేదు. రేపు మీ పల్లెకు వచ్చి ఒక చమత్కారం చేస్తాను. చూడమని స్వామివారన్నారు. మరునాడు స్వామివారు ఊతకఱ్ఱ సాయంతో ఆపల్లె వెళ్ళిలోకాకారుని ఇంటి ఎదుట అరుగుమీద కూర్చున్నారు. బ్రాహ్మణులాయనను వెళ్ళిపొమ్మంటే బ్రాహ్మణులై ఇతరులకు అపకారం చేస్తారా? అని మందలించాడు. వారు చేతికఱ్ఱనుస్వామిపై విసిరారు. ఆ కఱ్ఱ పామై వారింట్లో తిరుగాడుతుండ పిల్లలు, ఇల్లాళ్ళు భయపడిపారిపోయారు, స్వామి నాగమయ్యనీ పిలిస్తే అది బయటకు వచ్చి మామూలుగా మారింది. మాంత్రికులు అవమానంతో తలలు వంచుకున్నారు. స్వామి ధ్యానం చేస్తుంటే మాంత్రీకులు బోయలను పిలిచి స్వామిని గోనెలో కట్టి బావిలో పడవేయమని చెప్పారు. వారు స్వామిని బావిలోవేసి రాగానే వారికి రెండుమానికలు రాగులుఇచ్చి పొమ్మన్నారు. ఇది పరిసర గ్రామాలకు పాకింది. పెద వెంగళాంబ తమ్ముని గురించి విచారిస్తుండగా దుగ్గిరెడ్డి సుబ్బమ్మ వచ్చి మీ తమ్ముడు ఊరిబయట బావిలో సుఖంగా ఉన్నాడు అని చెప్పింది. వెంగళాంబ అక్కడకువెళ్ళి చూడగా స్వామి బావిలో నీటిపై పద్మాసనంవేసి జపం చేసుకుంటూ కూర్చున్నాడు. స్వామిని ఇంటికి రమ్మని తెలుపుగా ఆమె కోరికను మన్నించి ధైర్యంచెప్పి తనకపకారం ఎవ్వరు చేయలేరని చెప్పి పంపించాడు. బోయలువచ్చి క్షమాపణ అడిగితే మీరు నాకెంతో మేలుచేశారు. మీపుణ్యమా అని బొబ్బలు పోయి ఎంతో ప్రశాంతంగా ఉందని తెలిపారు. స్వామి మహిమ తెలిసిన వారు మేళతాళాలతో వారిని గ్రామంలో ఊరేగించి పూజించారు. ఇది లోకాకారికి మరింత కోపాన్ని తెప్పించింది. ఆయనను చంపడానికి ఒక పంచముని ప్రేరేపించారు. తామంతా కాపలా ఉన్నారు. స్వామి జ్వరంలో ఉన్నట్లు నటిస్తూనే తన కఱ్ఱను పంచమునికి అందించాడు. ఆ కఱ్ఱ జ్వరం వచ్చినట్లు గడగడ వణకసాగింది. పంచముడు భయపడి తననెవరు పంపినారో చెప్పాడు. పంచముడు రానందుకు ఆ బ్రాహ్మణులే అక్కడకు వచ్చారు. వారికి దశవిధ నాదాలు, తేళ్ళు, పాములు కనపడినాయి. రాళ్ళవాన కురుస్తున్నట్లు కనిపించింది. భయముతో ఆ బ్రాహ్మణులు పారిపోయినారు. నాటినుండి పంచ

ముడు స్వామిభక్తుడైనాడు. పంచమునిపై బొబ్బలు మంత్రాన్ని ప్రయోగించారు. అతడు జ్వరంతోనే సజ్జ కోసుకునేందుకు వెడుతుంటే నారాయణ స్వామి అతని చేతిలోని కొడవలి తీసుకొని కూలి గింజలు తానే తెచ్చిస్తానని వెళ్ళాడు. చేను యజమాని నువ్వు పనిచేయ్యలేవు వెళ్లిపొమ్మన్నాడు పనిచేస్తేనే కూలి ఇమ్మన్నారు స్వామి. అప్పటికే మిగిలిన కూలీలు 3వంతు మునుము కోసివేశారు. తోటికూలీలు స్వామిని వేళాకోళం చేశారు. వారు రెండో మునుముకోసేలోపు స్వామి చేనంతా కోసివేశారు. తోటి కూలీలు స్వామి కాళ్ళపైపడి క్షమాపణ కోరుకున్నారు. యజమాని నలుగరు మోసే జల్లనిండా సజ్జకంకులను కూలీగా ఇచ్చాడు. స్వామి ఆ జల్లను పంచమునికి అప్పగించాడు. స్వామిపరోపకారానికి మహిమకు అందరూ కీర్తించారు. భద్రాయపల్లె చుట్టుపక్కల గ్రామాలు కాళహస్తి జమిందారీలోనివి. ఆ ఊళ్ళో బ్రాహ్మణులు జమిందారుతో నారాయణస్వామి తిరుగుబాటుకు పురి కొలుపుతున్నాడని చాడీలు చెప్పారు. జమిందారు కోపంలో నారాయణస్వామిని తీసుకురమ్మని పంపినాడు. స్వామి వారిని పెక్కుతిప్పలుపెట్టి 15 రోజుల తరువాత వస్తానని చెప్పి పంపాడు. పదునైదు రోజుల తరువాత స్వామి వెళ్ళినా జమిందారు నానా దుర్భాషలాడినారు. నారాయణస్వామి పోతులూరి వారు చెప్పినట్లు మీ జమిందారీ త్వరలో పోతుందని అన్నారు. ప్రభువు కోపితుడై అతనిని జైలులోపెట్టారు. అక్కడ ఆయన ఎన్నోమహిమలు ప్రదర్శించారు. జమిందారు ఆయనను విడిపించిన క్షమాపణ కోరి ఏమికావాలో కోరుకొమ్మన్నారు. అప్పుడే నారాయణస్వామి లోకాకారి మాన్యంలో తన సమాధికి స్థలంతోపాటు దీపారాధనకు తూమెడు విత్తనాల నేల కోరినాడు. రాజు భూమికి పట్టాయిచ్చి పల్లకి ఇచ్చి సాగనంపాడు. సమాధికి ప్రతిన చేశారు. వెండిబెత్తం పాదుకలు, నగారా పూజాపాత్రలు దివాప్రదీపాలు కూడా ఇచ్చాడు. నారాయణస్వామి వాటిని పల్లకీలో ఉంచి కాలినడకన మజిలీలు చేస్తూ పోరుమామిళ్ళ సత్రంలో దిగి పల్లకిని బోయిలను పంపివేశాడు.

ఆనాడే పోరుమామిళ్ళ పెద్దరెడ్డి కొడుకు 16 ఏళ్ళవాడు పాము కరచి మరణించినాడు. నారాయణస్వామి విభూతి మిరియాలు మంత్రించి శవం నోట్లో వేసి మంత్రోదకం చల్లగా ఆ బాలుడు లేచి కూర్చున్నాడు. పెద్దరెడ్డితో పాటు గ్రామప్రజలు బ్రహ్మరథం పట్టారు స్వామికి. ఆయన అక్కడ కొంతకాల ముండి ప్రజలకు ప్రబోధం చేశారు. పోరుమామిళ్ళ నుండి అడవులు వాగులు

దాటి పెదకనుమల మధ్యకు వెళ్ళగా ఒకస్త్రీ ఆర్తనాదం వినిపించింది. స్వామి ఎత్తైన రాయినెక్కి ఆ ధ్వని వచ్చిన దిక్కుకు చూడగా ఒక 20 ఏళ్ళ స్త్రీకనిపించింది. ఆమెపేరే శ్రీమహాలక్ష్మి ఆమెను సమీపించి కారణమడిగాడు. తనకు చిన్నతనంలో వివాహమైందని భర్త ఉంపుడుగత్తెలకు మరిగాడని, తనని బాధపెడుతన్నాడని చెప్పింది. ఆమె భర్త దూరం నుంచి చూసి గండ్రగొడ్డలితో స్వామిని చంపటానికి వచ్చాడు. కాని కాల ప్రభావాన కిందపడి ఆగండ్రగొడ్డలి తగిలి మరణించాడు. ఆమె ప్రార్థన మేరకు అతనిని బతికించగా అతడు విరాగిగా మారి స్వామి పాదుకలను మోస్తూ తిరిగాడు. కాళహస్తి రాజదూతలు స్వామివారికి ఆయన కోరినవన్నీ ఇచ్చి వెళ్ళిపోయారు. స్వామికి వచ్చిన వస్తువులు మాంత్రిక బ్రాహ్మణులకు మరింత ద్వేషం కారణమైంది. సుబ్బమ్మ స్వామికి పాలు తెచ్చి ఇస్తుండగా యాంత్రిక బ్రాహ్మణులు వారికి రంకు అంటగట్టారు. సుబ్బమ్మను, స్వామిని చంపాలని ఆమెభర్త దుడ్డుకర్రతో వెంటపడ్డాడు. ఇరువురు నారకొండ చేరేసరికి కుండపోతవాన కురుస్తున్నది. ఏరునిండుగా ప్రవహిస్తున్నది. సుబ్బమ్మకు మోకాళ్ళ వరకు స్వామికి పాదాల వరకు వచ్చింది. ఇదంతా చెట్టు చాటు నుండి చూసిన సుబ్బమ్మ భర్త పశ్చాత్తాపంతో వెళ్ళిపోయాడు. భద్రాయపల్లె బ్రాహ్మణులు మహాలక్ష్మిని బెదిరింగా ఆమెభయపడలేదు. నారకొండ పాములకు, తేళ్ళకు విహారభూమి మూలంగా పశునష్టం, జననష్టం జరుగుతుంటే నారాయణస్వామి నాల్గునెలలు నాగయజ్ఞం చేశారు. ఆయనకు కోవిలకిపాడులో శిష్యులు దొరపాటి వేమారెడ్డి, దుగ్గిరెడ్డి సుబ్బమ్మ, షేక్ ఆరామ్, మూలం వెంకప్ప తోడ్పడ్డారు. దీన్ని సాకుగా తీసుకుని అనుములవారు, లోకావార, విట్టెపువారు, నాగయజ్ఞం మూలంగా క్షుద్రదేవతలు విజృంభిస్తాయని, కలరా, మశూచి వంటి వ్యాధులు వస్తాయని దుష్ప్రచారం చేశారు. గుండాలను పురికొల్పి యజ్ఞ కుండాలను ఆర్పడానికి ప్రయత్నిస్తే యజ్ఞ కుండాలనుండి నాగుపాములు వచ్చి వారిని భయపెట్టాయి. స్వామి కాళ్ళపై వడి వారు క్షమాపణ కోరారు. మరునాడు స్వామి ఒక స్థంభం ప్రతిష్ఠించి దానికి ప్రదక్షిణలు చేస్తే అన్ని వ్యాధులు నశిస్తాయని చెప్పారు.

తాము త్వరలో జీవసమాధి చెందుతామని చెప్పారు. శిష్యులు, భక్తుల హితం కోరి ఎప్పుడుపడితే అప్పుడు దర్శనమిచ్చి వారి కోరికలు తీరుస్తానని తనను నమ్మి యోగసాధన చేస్తే ఎప్పుడూ కాపాడుతుంటానని తెలిపారు.

తాను బోధించిన యోగంచేస్తే వచ్చేజన్మలో మోక్షం సాధిస్తారని కూడా చెప్పారు. కలికాలం త్వరలోనే వస్తుందని చెప్పారు. ఆయన ఆజ్ఞ ప్రకారం లోకావారి మాన్యంలో స్వామికోసం సమాధి నిర్మాణం చేస్తుంటే లోకావారు అడ్డు చెప్పారు. వారు ప్రభువుల పత్రం చూపించగానే ఏమనలేకపోయారు. తమ్ముడు పాపయ్య వచ్చి కాపురంసంగతి చెపితే తానా విషయాలేమి పట్టించుకోనని నాటికి పదవనాడు సజీవ సమాధి చెందుతానని నాగప్రతిష్ఠ, పోలేరమ్మ స్తంభప్రతిష్ఠకు రమ్మని ఆదేశించారు. మహాలక్ష్మమ్మ తనగతేమని అడిగితే ఆమెకు మంత్రోపదేశం చేస్తానని, సమాధివద్దకు వచ్చే వారికి ఆదివారం విభూతిని ఇవ్వవలసిందని ఆజ్ఞాపించారు. కీడుచేసిన బ్రాహ్మ ణులు భ్రష్టుపట్టిపోతారని, సమాధిని ధ్వంసం చేసేవారు. డబ్బు దుర్విని యోగం చేసేవారు చెడిపోతారని సమాధి చెందే తేదీని ప్రకటించారు. నామ సంకీర్తనలు, భజనలు జరుగుతుండగా ఆయన సమాధిలో ప్రవేశిం చారు. తరువాత శిష్యులు బండరాతితోమూసివేశారు. తీర్థప్రసాదవినియోగం జరిగింది.

పాపయ్య విషయం మరచిపోయాడు. సమాధి దగ్గరకు వచ్చి రాయితీసి చూడగా తపోభంగమైనందుకు నీవు అంధుడవై పోతావని శాపమిచ్చారు. పలువిధాలుగా ప్రార్థనచెయ్యగా 14 ఏళ్ళుసదాచారంపాటిస్తే పాపవిమోచనం అవుతుందని తెలిపారు. స్వామి సమాధికి పూజలు చేసేవాడు. పాపయ్య స్వామిని పూజించగా అతని కనుచూపు కలిగి రామకృష్ణయ్య అనే పుత్రుడు జన్మించాడు. స్వామిసర్పయాగం చేసిన తరువాత అక్కడ సర్పభయమే లేకుండా పోయింది. మిట్టపాలెం వైశ్యులు స్వామి అనుగ్రహంతో పుట్టిన నారాయణస్వామి మద్రాసులో హోటల్ పెట్టి బాగా సంపాదించాడు. స్వామి ఆయనకు స్వప్నంలో కనిపించి మిట్టపాలెంలో వ్యాపారం చేసుకొమ్మని చెప్పారు. తనకు ఒకమండపం నిర్మించమని ఆదేశించాడు. ఆయన వ్యాపారం చేస్తూ సత్రం నిర్మించాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి ఉత్సవాలు చేస్తున్నారు. శ్రీరామకృష్ణయ్య 1950లో మరణించారు. ఆయన సమాధి, మహాలక్ష్మి సమాధి చెంతనే ఉంది. అతని భార్య శాయమ్మ సమాధి కూడా పక్కనే నిర్మించారు. స్వామి వారి దాయాది కొమ్మినేని బసవయ్య స్వామి సమాధి పూజారైనాడు. తరువాత జంగారెడ్డి పూజారైనాడు. తెల్లాకుల వెంకటేశ్వర గుప్త స్వామివారి చరిత్రను బుర్రకథగా వ్రాశాడు. **పామూరు (ప్రకాశంజిల్లా) నుండి బస్సు సౌకర్యము మిట్టపాలెంనకు కలదు. కనిగిరి, కందుకూరు పట్టణము నుండి సి. యస్. పురంనకు వెళ్ళు మార్గములో మిట్టపాలెం చేరవచ్చును.**

మిట్టపాలెం నారాయణస్వామి క్షేత్రమునకు బస్సు మార్గములు

1. (సి.యస్.పురం) చంద్రశేఖరపురం నుండి 2 కి.మీ.దూరం
2. కనిగిరి నుండి 42 కి.మీ.
3. పామూరు నుండి 17 కి.మీ.
4. ఒంగోలు నుండి 117 కి.మీ.
5. నెల్లూరు నుండి 137 కి.మీ.
6. సింగారాయకొండ 87 కి.మీ.

మిట్టపాలెం నారాయణస్వామి క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా సింగరాయకొండ చేరటానికి రైలు ద్వారా చేరవచ్చును.

1. కృష్ణా ఎక్స్‌ప్రెస్
2. బిలాస్‌పూర్
3. పూరీ ఎక్స్‌ప్రెస్
4. బొకారో ఎక్స్‌ప్రెస్
5. అండమాన్
6. లక్నో ఎక్స్‌ప్రెస్
7. విజయవాడ పాసింజర్
8. బిట్రగుంట పాసింజర్
9. తిరుపతి పాసింజర్
10. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్
11. సింహపురి
12. పినాకినీ ఎక్స్‌ప్రెస్

ప్రధాన పండుగలు :

1. శివరాత్రి ఉత్సవములు
2. ప్రతి ఆదివారం ఒక ఉత్సవమే.

శ్రీ మిట్టపాలెం నారాయణ స్వామివారి అష్టోత్తరశతనామావళి

ఓం గురుదేవాయ నమః
ఓం నారకొండ నివాసినేనమః
ఓం నారాయణయతీంద్రాయనమః
ఓం బ్రహ్మనిష్ఠాయి నమః
ఓం మహాలక్ష్మీరామాయర్యగర్భ
-ముక్తఫలాయ నమః
ఓం కొమ్మినేని కులాంభోది
-పూర్ణచంద్రాయ నమః
ఓం అప్రమేయమహాయోగ
- యోనయే నమః
ఓం బ్రహ్మమూర్తయే నమః
ఓం నిత్యాయ నమః
ఓం నిరవద్యాయ నమః
ఓం నిష్కలాయ నమః
ఓం నిత్యబుద్ధస్వరూపాయనమః
ఓం విభవే నమః
ఓం నిర్గుణాయ నమః
ఓం పరాత్పరాయ నమః
ఓం మహతే నమః
ఓం పరిపూర్ణాత్మనే నమః
ఓం మిట్టపాళెనివాసాయనమః
ఓం జ్ఞానగమ్యాయ నమః
ఓం అష్టాక్షరీ మహామంత్ర
-లబ్ధనారాయణాత్మనేనమః
ఓం అనేకజన్మసంప్రాప్తకర్మ
-బంధవిదాహినే నమః
ఓం అక్షయ్యకరుణాయ నమః
ఓం చిదానందాయ నమః

ఓం తత్త్వమస్యాది వ్యాక్యార్థ
-లక్ష్యరూపాయ నమః
ఓం లక్ష్యాలక్ష్యవిధూరాయనమః
ఓం శుద్ధస్వతాయ నమః
ఓం కైవల్యవిలయాయ నమః
ఓం షడ్భావరహితాయ నమః
ఓం భక్తిముక్తిప్రదాత్రే నమః
ఓం భుజగాభరణాయ నమః
ఓం వేదాంతవేద్యాయ నమః
ఓం సాక్షిణే నమః
ఓం పరమాత్మనే నమః
ఓం దుగ్గిరెడ్డి సుబ్బమాంబాదత్తనమః
ఓం గోక్షీరపాయినే నమః
ఓం లక్ష్మాంబికాసతీపుత్ర
-ప్రాణదాత్రే నమః
ఓం అజ్ఞానతిమిరోచ్ఛేదిచండ
-భాస్కరతేజసే నమః
ఓం ఆశ్రితాఖిల భక్తౌఘజానుదఘ్న
-భవాల్దయే నమః
ఓం బ్రహ్మానంద మహారాజ్య
-సార్వభౌమాయ నమః
ఓం సర్వరోగైకభిషజే నమః
ఓం సార్వాభీష్టప్రదాయినే నమః
ఓం సర్వలోకైక్యగురవే నమః
ఓం సర్వపాపక్షయాయనమః
ఓం సర్వవిద్యాస్వరూపాయనమః
ఓం సర్వమంత్రాత్మనే నమః
ఓం సర్వయంత్రమయాయ నమః

ఓం సర్వేశాయ నమః
ఓం సర్వశక్తివిశిష్టాయ నమః
ఓం సర్వభూతాత్మనే నమః
ఓం సర్వార్థిశమనాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం సర్వేంద్రియప్రకాశాయనమః
ఓం సర్వసంగభిదే నమః
ఓం నామభేదవిదూరాయనమః
ఓం నాదబిందుకలాత్మనే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం విశుద్ధాయ నమః
ఓం జీవన్ముక్తాయ నమః
ఓం భగవతే నమః
ఓం అనంతకరుణామృతవృష్టయేనమః
ఓం ఆదిమధ్యాంత శూన్యాయనమః
ఓం జ్ఞానలింగాయ నమః
ఓం పంచకోశవిదూరాయనమః
ఓం తారకాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం సాధుగమ్యాయ నమః
ఓం సదసద హితాయ నమః
ఓం జన్మమృత్యుజరావ్యాధి
దుఃఖదోషభిదే నమః
ఓం అరిషడ్వర్గజయినే నమః
ఓం అవస్థాత్రయ సాక్షిణే నమః
ఓం భూతప్రేతపిశాచాది
-సర్వబాధానివారిణేనమః
ఓం సచ్చిదానందరూపాయనమః
ఓం షడ్మూరిరహితాయ నమః
ఓం కూటస్థాయ నమః

ఓం కూటాయ నమః
ఓం నిర్వికారాయ నమః
ఓం భక్తిశ్రద్ధాది గమ్యాయనమః
ఓం ముక్తిరూపాయ నమః
ఓం దురాచారవినాశాయనమః
ఓం దుష్టదూరాయ నమః
ఓం శమాదిగుణసంగాయనమః
ఓం విద్వైరాయ నమః
ఓం ఈశ్వరాణామధీశాయనమః
ఓం వేదాంత విభవాయ నమః
ఓం శరణాగతత్రాణాయ నమః
ఓం కలికల్మషహారిణే నమః
ఓం కాలాతీతాయ నమః
ఓం క్షమిణే నమః
ఓం దేవదేవాయ నమః
ఓం కోటిసూర్యప్రకాశాయనమః
ఓం భక్తరక్షాయ నమః
ఓం జాతిభేదవిదూరాయ నమః
ఓం సర్వధర్మమాయయ నమః
ఓం ఆర్థితార్థ ప్రదాత్రే నమః
ఓం సర్వతీర్థాత్మనే నమః
ఓం అజరామరరూపాయనమః
ఓం నిశ్చలాయ నమః
ఓం గ్రంధిత్రయవిమోక్షాయనమః
ఓం జ్ఞానరూపాయ నమః
ఓం అచింత్యచరితాయనమః
ఓం హృదయాంజలిజ్యోతిషేనమః
ఓం పర్వతత్త్వస్వరూపాయ నమః
ఓం సర్వవేదమయాయనమః
ఓం భాసువారసమాశ్లిష్టయోగ
-నిష్ఠైకమూర్తయే నమః
ఓం జగత్కార్యాణజన్మనేనమః

5. పాకాల పాటి గురువులు (1911-1970)

మన చుట్టూ ఉండే ప్రకృతి. ఇదే పరమాత్మ యొక్క మరొక రూపం. అటువంటి ఈ ప్రకృతిలో దైవాన్ని దర్శించుకునేవారు మాత్రము కొందరే. అటువంటి వారిలో ప్రముఖులు పాకాల పాటిగురువులు. ఈయన ప్రకృతి లోని గాంభీర్యాది గుణాలలో తాదాప్యం చెంది భగవాత్ సాక్షాత్కారం (ప్రకృతిని) పొందారు. పాకాలపాటి గురువుగారి గురించి 1970లో శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు తెలియజేశారు.

పాకాల పాటి గురువుగారు 11-6-1911 విరోధినామ సంవత్సరం జ్యేష్ఠ శుద్ధపౌర్ణమి ఆదివారం జ్యేష్ఠనక్షత్రంలో జన్మించారు అని భరద్వాజగారు పేర్కొన్నారు. 1966లో ఆయన కలుసుకున్నపుడు తన వయస్సు తనకే తెలియదని గురువులు ఆయనతో అన్నారు. పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు - జంగారెడ్డిగూడెం దారిలో ముండూరు అగ్రహారవాస్తవ్యులు అయిన దామ రాజు గంగరాజు, వెంకమ్మగారి సంతానము, వీరు శ్రీవత్సవ గోత్రీకులు, తిరువేలనియోగులు, గంగరాజు దంపతులకు మూడవ సంతానం ఈయన అసలు పేరు వెంకటరామయ్య, ఈయన అన్నలు సోమేశ్వరరావు, విశ్వేశ్వరరావు సోదరులు. వెంకట రామయ్యగారి 66 నెలల వయస్సులోనే తల్లిని పోగొట్టుకున్నారు. 9వ ఏట తండ్రిని పోగొట్టుకున్నారు. అందుకుగాను తన విద్యాభ్యాసంను మేనత్త రామాయమ్మగారి ఆధ్వర్యంలో స్వగ్రామంలోనే జరిగింది. ఏలూరులో మోతేవారి సత్రంలో ఉండి 8వ తరగతి చదువుకున్నారు. చిన్నవయస్సులోనే అరిషడ్వర్గాలతో కొట్టుమిట్టాడే పెద్దలను సంస్కరించే ప్రయత్నం చేసేవాడు. అపారగ్రహణధారణ శక్తి కలవాడని పండితుల మన్ననలందుకున్నాడు. కమ్మభూస్వామి గారపాటి పుల్లయ్య, వెంకట రామయ్య గారిని చేరదీశాడు. పుల్లయ్య తల్లి ఇచ్చే స్వయంపాకంతో వెంకట రామయ్యతానే వండుకుని తినేవారు. చిన్ననాటి స్నేహితుడు పలపాల సూరన్నతో తిరిగేవాడు. కులభ్రష్టుడు అయినాడని వెంకట రామయ్యను బంధువులు సాటి బ్రాహ్మణులు వెలివేశారు. బంధువుల ఆంక్షలను వెంకట రామయ్య లెక్కచేయలేదు. సూరన్న (పుల్లయ్య) వెంకటరమాయ్యను బాబు గారని పిలిచేవారు. బాబుగారనేపేరు జగత్ ప్రసిద్ధి నొంది తల్లితండ్రులు పెట్టిన వెంకటరామయ్య అనే పేరు మరుగునపడి పోయింది. బాబుగారి భూమిని అమ్మగావచ్చిన డబ్బును పెద్దమనిషి చేజిక్కించుకోగా తిరిగి దానిని

బాబుగారికి అప్పగించాడు పుల్లయ్య. దానితో బొంబాయి (ముంబాయి)లోని వింతలు విశేషాలు చూసి ఒట్టిచేతులతో తిరిగి పుల్లయ్య ఇంటికి చేరాడు.

ఒకరోజు అర్ధరాత్రి బాబుగారు వెక్కివెక్కి ఏడ్వసాగాడు. కారణం ఏమని అడగగా అనాధగా భారపుబ్రతుకు ఈడ్వడం కంటే ఆత్మహత్య చేసుకుంటాను అన్నాడు. ఆత్మహత్య చేసుకోరాదని అది మహాపాపమని ధైర్యం చెప్పి తన పక్కలో బాబుగారిని పడుకోబెట్టుకున్నాడు. తెల్లవారి చూస్తే బాబుగారు కనపడలేదు. మధ్యరాత్రి పారిపోయి వుంటాడని బాబును కలకాలం క్షేమంగా ఉంచమని దేవుడుని ప్రార్థించాడు. బతికివుంటే ఎప్పుడైనా కలుసుకోవచ్చు అనుకున్నాడు. ఇంట్లో నుండి వెళ్ళిపోయిన బాబుగారు పలపాల సూరన్నతో కలిసి ఏలూరు రైల్వేస్టేషన్ చేరుకున్నాడు. కలకత్తా మెయిల్ అనుకోకుండా అక్కడ ఆగడంతో స్నేహితునికివీడ్కోలు చెప్పి రైలెక్కేశాడు. గోదావరి బ్రిడ్జిమీద నుండి వెళుతేందేమో గోదావరిలోదూకి చనిపోదామనుకున్నాడు. నర్సీపట్నం లోనే టి.సి. వచ్చి టికెట్టులేని బాబుగారిని చెంపలు వాయించి రైల్లోనుండి దింపేశాడు. ఆనాడు బాబుగారిని టి.సి రైల్లో నుండి దింపివేయకపోయి వుంటే ఆంధ్రదేశం ఒకమహోన్నతవ్యక్తి అమూల్య మణి రత్నాన్ని పోగొట్టుకునేది. ఇందుకుగాను టి.సికి యావత్ ఆంధ్రదేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

తెగిన గాలిపటంవలె బాబుగారు నర్సీపట్నంలో రైలుదిగి, ఊళ్ళు, కొండలు, కోనలు తిరిగారు. బొబ్బిలి సమీపంలోని కలువరాయికి కొన్ని సంవత్సరాల తరువాత చేరారు. ఆ రోజుల్లో కావ్యకంఠవాసిష్ఠ గణపతిముని కలువరాయిలో ఉండేవారు. ఈయన మంత్ర, తంత్ర జపయోగసాధనాల్లో ఆరితేరిన ఆధునిక బ్రహ్మర్షి, బాబుగారు అనేక విద్యలలో ఆరితేరి గాయత్రి మంత్ర జపానుష్ఠానాలలో మంత్ర సిద్ధులు అయినది వీరి శుశ్రుషలోనే. బాబుగారి పూర్వజన్మలోని అన్ని ఆత్మవిదాయనిక్షేపాలు ఆవిష్కరింపబడినాయి. ఎదుటివారి కళ్ళజోడు అద్దాలలో కనపడే అక్షరాలను పొల్లుబోకుండా చదివేవారు. అత్యాధునిక యంత్ర పరికరమయిన కంప్యూటర్ వంటి మేధస్సు ఆయనది. ఆయన ముఖంలో బ్రహ్మవర్ఛస్సు తాండవించేది. దివ్యకాంతులు కళ్ళలో మెరిసేవి. విశాలమైన నుదురు వింతకాంతులీనేది. మానసిక, శారీరక వ్యాధిగ్రస్తులకు మందులు మాకులు, విభూతి, తీర్థాలు ఇచ్చేవారు.

బాబుగారిని వింత బాలుడని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు వచ్చి ఆయన దర్శనం చేసుకునేవారు. ఒకసారి ఉన్నట్లుండి ఆయన ఆసేతు హిమాచలం తిరగాలని కలువరాయి నుండి బయలుదేరి అరణ్యాలు, పర్వతాలు, నదీనదాలు, తీర్థప్రదేశాలు, భూములుదాటి వెళ్ళారు. త్రివిష్టపం, బర్మా, రంగూన్, సిలోన్‌లోని సుందరారణ్యాలను కూడా చూసి ప్రకృతిలో తాదాత్మ్యన్ని పొందారు. వారాల తరబడి నిద్రాహారాలుమాని ప్రకృతి అందాలనుచూసి ఎంతో పరవశులయ్యేవారు. ఈ సమయంలోనే ఆయన ఇతిహాస, వేద, పురాణ, జోతిష్య, సాహిత్య, మంత్ర, మూలికావైద్యం, పాకశాస్త్రం అన్నిటిలో ఆరితేరిన వారయినారు. రమణమహర్షి, జిడ్డు కృష్ణమూర్తి, టిబెట్‌యోగులు, కొత్తలంకయోగి, బాలయోగి, అల్లూరి శ్రీరామరాజులను కలుసుకున్నారు. బాబుగారిని తమ చెంతనే ఉంచుకోవాలని ఎందరో శ్రీమంతులు, జమిందార్లు ప్రయత్నించి విఫలులయినారు. కాని ఆయన గాలిపటం వలె తన కిష్టమయిన ప్రాంతాలను అంటే పల్లెలు, అడవులు, గిరిజనులను చూసేవారు. తాను సాధించిన దివ్యశక్తులతో ఆటవికుల బాధలు తొలగించేవారు. దీనితో ఆయన వారికి ఆరాధ్యదైవం అయినాడు. బాబుగారికి రామాయణ పారాయణం, రామపట్టాభిషేకోత్సవం చేయించడం, అర్హులయిన వారికి రామ మంత్రోపదేశం చేయడం ఇష్టమైనవి. ఆయన అస్ఖలిత బ్రహ్మచారి. భిక్షపాత్ర ధరించి అడవుల దగ్గర వున్న గ్రామంలో తిరిగేవారు.

కలువరాయి గ్రామంను విడిచి శిరిడి. పాలకొండ, టెక్కలి, సాలూరు, బొబ్బిలి, విశాఖపట్నంలో కొంతకాలం గడిపారు. కస్పా జగన్నాథపురంలో పాలకుర్తి కృష్ణమూర్తిగారి మేడకు శంకుస్థాపన చేశారు. ఒక పెద్ద శ్రీమంతుడయిన వడ్డాది మాడుగుల బాబుగారి కోసం ఒకపెద్ద ఇల్లు దానిలో 10,000రూపాయల అమూల్య గ్రంథాలు ఏర్పాటుచేశారు. కూరుమిల్లి సత్యనారాయణ మాడగుల సంస్థానానికి మేనేజరు. ఈయనకు బాబుగారంటే అమిత భక్తి. ఆ జమిందారిలో ఉన్న అన్ని అడవులలో బాబుగారు తిరిగారు. 1930-31లో నర్సీపట్నం వచ్చి లంబసింగి ఆశ్రమంలో బాబుగారు స్థిరపడ్డారు. కుసర్లపూడిలో ఒక భజనసంఘంను అలాగే లౌకికపారమార్థిక జ్ఞానంను ప్రబోధానికి మఠ్ఠినన్నమ్మ, లాలం అప్పలస్వామి, అప్పన్నపాలెం, కుసర్లపూడి, తానారిపాలెం,కటిమలగాలికొండ, భూసురకోట, కృష్ణాపురం, భీమసింగి, నిమ్మగడ్డ, కొత్తూరు, నిమ్మగడ్డ కొబ్బరితోట, వెంకట రామాపురం

లలో ఆశ్రమాలు స్థాపించారు. కిటిమల నుండి అడ్డసరం వరకు వందకుపైన గిరిజన ప్రాంతాలలో సంచరించి గిరిజనుల ఆపద్బాంధవుడు అయినాడు.

నర్సీపట్నం దగ్గరలోని పాకలపాడు గ్రామంలో శ్రీమద్భాగవత ప్రవచనంను ఒక పేరు మోసిన పండితుడు చెప్పసాగాడు. చింకిగుడ్డలు, భిక్షపాత్ర ధరించిన బాబుగారు ఆపండితుడు చెప్పిన తాత్పర్యం (పద్యభావం) సరిగా లేదని ఆపద్యంలోని విశేషాలను ఎంతోమనోహరంగా, అనర్గళంగా చెప్పారు. సభలోని ప్రముఖులు, దిగ్గజులు అందరూ కూడా బాబుగారు తపస్సంపన్నులని మహాపండితులని తగిన మర్యాదలు చేశారు. పండితుల కోరిక మీద బాబుగారు పాకలపాడులోని వారు నిర్మించిన ఆశ్రమంలోనే ఉండిపోయారు. అప్పటి నుండి ఆయన పాకలపాటి గురువుగా ప్రసిద్ధులయినారు. కొందరు పండితులుగారని, రామయోగి అని పిలిచేవారు. బాబుగారు ఈ ఆశ్రమంలో ఎన్నో నెలలు కఠోరతపస్సును నిద్రాహారాలు మానివేశారు. గాయత్రి మంత్రాన్ని నిత్యం పఠనంచేసేవారు. పాకలపాటి గురువుగారు గొప్ప తపశ్శక్తి సంపన్నులని, ఆధ్యాత్మిక జ్ఞాన ప్రకాశకులని ఆ ప్రాంతంలో కీర్తి వచ్చింది. ఆయన పాదం మోపినచోట ప్రకృతి మాత ఆనందంలో పులకరించిపోయేది. అపరఋష్యశృంగులు ఈయన. ఋష్యశృంగ మహర్షి పాదం మోపినచోట సుభిక్షంగా ఉన్నట్లు ఈయన పాదం మోపినచోట శుభిక్షంగా ఉండడమే కాక క్రూరమృగాలు సైతం వాటి సహజ క్రౌర్యాన్ని వైరాన్ని విస్మరించి ప్రశాంతంగా ఉండేవి. బాబుగారు కొండ మీద తపస్సు చేసుకునేటప్పుడు రెండు పులులు గొడుగులాగా తమ తలలను ఉంచేవి. విజయవాడలోని ఒక భక్తుడు దీన్ని కావ్యబద్ధం చేశాడు.

విక్రమదేవవర్మ తమ ఆస్థానంలో గొప్పవిద్వత్కవి సమ్మేళనంను ఏర్పాటు చేశారు. ఈ కవిసమ్మేళనానికి ఉద్దండులు అయిన తిరుపతి వెంకట కవులు, కొప్పరపు కవులు వచ్చారు. మహారాజుగారిచ్చిన జటిలసమస్యను పూరించడానికి పండితులు వ్యవధి అడుగగా బాబుగారు లేచి ఆ సమస్యను అవలీలగా పూరించారు. సభలోని వారందరూ (మహారాజుతోసహా) సాధువాదములు పలికారు. మహారాజు ఆస్థాన కవిగా బాబుగారిని ప్రకటించి సత్కరించారు. ఈ వార్త చదివి అపురూప అమూల్యరత్నాన్ని పోగొట్టుకున్నామని ముందూరి ప్రజలు తెలుసుకొన్నారు.

బాబుగారి జాడ తెలిసిన తరువాత చిన్ననాటి స్నేహితుడు గారపాటి పుల్లయ్యవచ్చి దర్శనం చేసుకుని వెళుతుండేవాడు. ఆతనిని బాబుగారు తన గురువుగా అందరికీ పరిచయం చేశారు. ముందూరు పండిత గోష్టిలో తన విద్యావైభవాన్ని విచిత్రంగా ప్రదర్శించారు. ఎవరయితే ఆయనను వెలివేశారో వారే మళ్ళీ ఆయనను భోజనానికి ఆహ్వానించారు. కాని ఆత్మాభిమానంకల మనిషికావడంవల్ల పుల్లయ్యగారి ఇంటనే ఉండిపోయారు. పుల్లయ్య, బాబుగారు కలిసి ఏలూరు వెళదామనుకున్నపుడు ఆకాశమంతా కారుమబ్బులు కమ్మడంవల్ల పుల్లయ్యగారు ప్రయాణం వద్దన్నారు. కాని బాబుగారు అందుకు ఒప్పుకోక మీమీద ఒక్కచినుకుకూడా పడదు గుర్రపు బండిలో కూర్చోండి అన్నాడు. నిజంగానే గుర్రం మీదగాని, బండిమీదగాని ఒక్కచినుకు కూడా పడకుండా వారు గమ్యం చేరుకున్నారు. అపుడు బాబు గారి సిద్ధపురుషత్వం అవగతమయినది. ఒకసారి పుల్లయ్య అడవిలోవున్న ఆశ్రమానికి ఒంటరిగా వెళుతూ వుండగా భయంకర మృగధ్వనికి భయపడి ఈయనక్కెడ చచ్చాడురా బాబూఅని ఎలాగోలా ఆశ్రమానికి చేరకున్నాడు. అక్కడ బాబుగారు ఆదరించి అన్నంపెట్టి పుల్లయ్యగారూ! నాలుగుదారుల అడవికూడలి వద్ద ఈయన ఎక్కడ చచ్చాడురాబాబు అని విసుగుతో అన్నారు కదా అన్నారు. అపుడు బాబుగారి సర్వజ్ఞత్వానికి పుల్లయ్య ఆశ్చర్యంతో ఆనందపడ్డాడు. మహాత్ములు వారు తలచుకుంటే తప్ప దర్శనం సులభసాధ్యం కాదు అనే విషయంను పుల్లయ్యకు అర్థమయ్యేటట్లు చేశారు.

పాకలపాటి గురువు ఎన్నో మంత్రసిద్ధులు, యోగాలను సిద్ధింపచేసు కున్నారు. వెంపరాల పద్మనాభం కొడుకు ఎనిమిదిఏళ్ళ వయసు వచ్చినా మాటలురాలేదు. అపుడు ఆయన తన కొడుకుతో పాకాలపాటి గురువును ఆశ్రయించగా ఆయన తేనెలో గాయత్రి మంత్రం చేయించి ఉపనయనం చేయించాడు. అతనికి మాటలు వచ్చినవి. ముందూరు నుండి బాబుగారు బంధువు ఒకామె బాబుగారు జరిపించే భాగవత సప్తాహానికి వెళ్ళింది. దారి మధ్యలో నర్సీపట్నం కరణంగారి భార్యను కూడా తోడు తీసుకువెళ్ళింది. అందరికి బాబుగారు కనపడుతున్నారు గాని కరణంగారి భార్యకు మాత్రం బాబుగారి దర్శనం లభించలేదు. దీనిని బట్టి చూస్తే ఆయన ఎవరికి దర్శనం ఇవ్వాలనుకున్నారో వారికి తప్ప ఇతరులకు ఆయనను దర్శించే భాగ్యం లభించేది కాదనమాట. పుల్లయ్యగారికి జరిగిన అనుభవంవల్ల బాబుగారిది

అక్షయ హస్తం అని విదితమవుతుంది. బాబుగారు 40 రోజులు ఆశ్రమంలో యజ్ఞం చేయగా వచ్చిన వారందరికి షడ్రషోపేతమయిన భోజనం పెట్టారు. దీని వల్ల ప్రభుత్వాధికారులు బాబుగారు బియ్యం మొదలగు సరుకులను ఆశ్రమానికి దొంగతనంగా చేరవేస్తున్నారనే అనుమానంతో కాపలాపెట్టించి ఆశ్రమం అంతా శోధించగా వారికి పిడికెడు బియ్యంకూడా దొరకలేదు. అధికారులతో బాబుగారు "40 రోజులేకాదు ఆశ్రమానికి వచ్చిన వారికి ఎప్పుడు కూడా తిండికి కొరత ఉండదు అన్నారు. అధికారులకు మతులు పోయినవి. కీకారణ్యంలో సిగరెట్లు లేక నాలుక పీక్కుపోతున్న అధికారులకు అక్షయంగా సిగరెట్లను బాబుగారు తీసి ఇచ్చారు.

పాకలపాటి గురువుగారు ఒకే కాలంలో అనేక చోట్ల కనిపించేవారు. విక్రమదేవవర్మ ఆస్థానం జయపురంలోఉంటూ విశాఖపట్నం సముద్రరేవులో స్నానం చేస్తుండేవారు. రాజుగారు ఇది నిజమని గుప్తచారుల ద్వారా రూఢి చేసుకున్నారు. జయపురం సాహిత్యగోష్ఠికి స్వస్తి చెప్పి నర్సీపట్నం అడవులలో భీమసింగిలో ఆశ్రమం ఏర్పరుచుకుని గిరిజనుల పాలిట దేవుడైనాడు. సీలేరు విద్యుత్కేంద్రం నిర్మాణమపుడు, పాయకరావుపేట, గుంటూరు కన్న బ్బాయి అనే పెద్ద కాంట్రాక్టరు చేపట్టిన పనుల ప్రారంభోత్సవానికి, గిరిజన నాయకుడు దేవూరి కొండలరావు పొలంలోనికి పులులు రాకుండా నివారించ డానికి ఒకే ముహూర్తంలో గురువులు (పాకలపాటి) కొబ్బరికాయ కొట్టినట్లు నిదర్శనాలున్నాయి.

బాబుగారు గిరిజనులవి పవిత్ర హృదయాలు, అమాయకులు, ఋషి సంతానమని భావించేవారు. ప్రత్యేకంగా కోయలను బాబుగారు దైవంగా భావించేవారు. అడవులలో ఉండే మంత్రగాళ్ళు, కట్టుబోతు విద్యలవారు, వెజ్జులు ప్రదర్శించే క్షుద్రశక్తులు బాబుగారి తపఃశ్శక్తి ముందు సూర్యుని ముందు దివిటిఅయ్యేవి. బాబుగారు గిరిజనులచేత నీళ్ళు(స్నానం) పోయించుకునేవారు. ఒకవెజ్జు వచ్చి తాను పోస్తానంటే సరేనన్నారు. అతని చేత నీళ్ళుపోయించుకున్న వారంతా దురదలు బొబ్బలువచ్చి వాటి నుండి రక్తం కారిచనిపోతారు. అతడు నీళ్ళు పోస్తుండగా అతని శరీరానికే దురదలు పుట్టిబొబ్బలు లేచినవి. అతడు పశ్చాత్తాపంతో బాబుగారి కాళ్ళపై పడి క్షమాపణ కోరుకున్నాడు. అప్పటినుండి బాబుగారిని దైవసమానులుగా భావిస్తూ భక్తి ప్రపత్తులతో వుండసాగారు. వారిని సన్మార్గంలో పెట్టడానికి

సరైనదీ వ్యవసాయంగా భావించి దానికి తగిన ప్రాంతాన్ని చూపించేవారు. ప్రతిగ్రామంలో మేకు పాతిపెట్టించి రామభజన చేయించేవారు. ఆ దీప శిఖలలో తనశక్తిని నిలిపేవారు. ఆటవికులు తమ కష్టాలను ఆ దీపంతో చెప్పుకుంటేనే తమ సమస్యలు తీరిపోయేవి. బాబుగారిచేత్తో ఏ ఆకు ఇచ్చినా ఎటువంటి రోగమైనా సమసిపోయేది. ఎక్కిరాల భరద్వాజ, చిట్టిబాబు, నర్సీపట్నం చినబాబు, కాల్‌టెక్స్ పి.ఎస్.ఎస్.వర్మ గిరిజన గ్రామాలు తిరిగి ఈ అద్భుతాలను చూశారు.

ఎక్కిరాల కృష్ణమాచార్యులు గారంటే బాబుగారికి ఎంతో అభిమానం. కృష్ణమాచార్యులగారి వలనే భరద్వాజగారు, వర్మగారు బాబుగారికి అత్యంత సన్నిహితులైనారు. భీమసింగి ఆశ్రమంలో బాబుగారు పాదసంవాహనం చేస్తుంటే లక్షలమంది జనం ఆయన వెంట కాగడాలు పట్టుకుని పర్వతం ఎక్కుతున్నట్లు వర్మగారికి దృశ్యం కనిపించింది. బాబుగారు దండకారణ్య మధ్యభాగంలో శ్రీరాముడు సంచరించిన పుణ్యభూమి అని వర్మగారికి చూపించారు. అంతః దృష్టికి మాత్రమే గోచరించే ఋష్యాశ్రమం ఉందని కూడా వర్మగారికి తెలియజేశారు. ప్రయాణపు బడలికలో అలసిన వర్మగారి నొప్పులు అన్నీ కూడ బాబుగారి స్పర్శ మాత్రం చేత తొలగిపోయినాయి. పల్లకి మోసిన గిరిజనునికి మశూచి సోకి తీవ్ర జ్వరంతో బాధపడుతూంటే దానిని తనమీదకు తీసుకున్నారు బాబుగారు. వర్మగారు ఇదేమని అడిగితే ఆమనిషి మనకు శరణాగతుడైనాడు. చూస్తూ ఎలావూరుకుంటాను అన్నారు? పరేంగిత జ్ఞానం గురువుగారిది చాలా అద్భుతమైనది. గిరిజన ప్రాంత వాసులు గురువుగారికి ఆహ్వానించగా వారు ఆ ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ ఆయనకు స్వాగతం పలుకుతూ గిరిజన మహిళలు నృత్యం చేస్తుంటే వర్మగారితోపాటు వచ్చిన మరొక వ్యక్తి మనసులో ఏదో వికారపు తలంపు కలిగినది అయితే ఆ వ్యక్తిని గురువుగారు మందలించారు. ఒక గిరిజన మహిళ, సంతానభిక్ష కోసం బాబుగారిని కోరగా ఆ మహిళపై వర్మగారితో వచ్చిన మరొక వ్యక్తి మనసు చలించింది. గురువుగారు ఆ వ్యక్తిని హాస్యం పట్టించగా అతడు సిగ్గుతో తలదించుకున్నాడు. ఎక్కిరాల భరద్వాజ గారిని వివాహానికి ఒప్పించినది కూడా బాబుగారి దివ్యశక్తే.

నర్సీపట్నం-చింతపల్లి మధ్య నడిపే ప్రవైటు బస్సు కండక్టరు బలిఘట్టం వాస్తవ్యులు సింగంపల్లి చెన్నయ్య. పాకలపాటి గురువుగారి పరమభక్తుడు.

బాబుగారికోసం బట్టలు, కిరాణసరుకులు నర్సీపట్నంనుండి తెచ్చి బాబుగారి ఆశ్రమంలో ఇచ్చేవాడు. చింతపల్లిలో ప్రతి బుధవారం జరిగే సంతవల్ల ఆ రోజురద్దీ ఎక్కువగాఉంటుంది. బస్సులోపల సంత జనం క్రిక్కిరిసి ఉంటారు. కొంతమంది బస్సుచాలక పైన టాప్‌మీద కూడ కూర్చుని ఉంటారు. ఇది ప్రభుత్వ నియమాలకు విరుద్ధం. ఒకసారి బస్సు యజమానికి బుధవారం రోజున ఆర్.టి.సి అధికారులు తనిఖీచేయడానికి వస్తున్నారని కాబట్టి నర్సీ పట్నం నుండి చింతపల్లిమధ్య అనుమతించిన దానికంటే ఎక్కువ ప్రయాణి కులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. కాని అప్పటికి బస్సునిండా టాప్‌మీద కూడా ప్రయాణీకులు ఎక్కారు. చెన్నయ్య వారిని ఎంతగానో బతిమలాడినప్పటికి ఫలితం లేకపోయింది. గత్యంతరం లేని పరిస్థితిలో గురువుగారిని వేడుకుని ఈఆపద నుండి కాపాడుమని ప్రార్థించాడు. ఇంతలో ఎక్కడినుండో గురువుగారు వచ్చి చెన్నయ్య యోగక్షేమాలు విచారించగా చెన్నయ్య తనపరిస్థితి అంతా తెలియజేశాడు. అపుడుగురువుగారు నేనుండగా నీకు ఏఆపద రాదు అని అభయంఇచ్చి డ్రైవరు పక్కన కూర్చుని బస్సు నడపమన్నారు. బస్సుబయలుదేరి కొంత దూరం వెళ్ళిన తరువాత ఆర్.టి.ఓ. జీపు ఎదురుపడింది. ఆర్.టి.ఓ. వార్తాపత్రిక చదువుతూ తనపని మరచి పోయి ఈ బస్సును గమనించలేదు. చాలాసేపటి తరువాత ఆయన చింత పల్లి బస్సును గురించి తనజీపు డ్రైవరును అడుగగా అదిఎప్పుడో వెళ్ళి పోయిందన్నాడు. ఆర్.టి.ఓ తెల్లమొహంవేశాడు. బస్సు క్షేమంగా నర్సీపట్నం చేరింది. చెన్నయ్య గురువుగారి పాదాలను కృతజ్ఞతాశ్రువులతో కడిగాడు.

పాకాలపాటి గురువుగారి వేషధారణ, అలవాట్లు చాలా విశిష్టమైనవి. తలను క్రాఫ్ చేసి, కాళ్ళకు బూట్లు, చేతిలో సిగరెట్టు, గ్లాస్కో పంచె చొక్కా, చేతికి గడియారం ధరించి ఆధునిక సంపన్న గృహస్థువలె కనపడేవారు. ఉదయమే స్నానం, జపం ముగించి ఇస్త్రీ మడతలు ధరించి తమ దర్శనం కోసంవచ్చిన వారితో కాఫీ,టిఫెన్‌తో తీసుకుంటూ పురాణాలలోని ప్రబంధా లను వినిపించి వ్యాఖ్యానించేవారు. ఎవరివద్దడబ్బులు తీసుకునేవారు కాదు. ఆయనతో ప్రయాణంచేసే వారి ఖర్చులు కూడా ఆయనే భరించేవారు. ఆశ్రమానికి వచ్చే వారికి చక్కని భోజనం తినిపించేవారు. చాకలికి, మంగలికి పుష్కలంగా డబ్బు ఇచ్చేవారు. రోజుకు 25 సిగరెట్లు కాల్చేవారు. ఎవరయినా తనఎదుట పొగతాగటానికి సిగ్గుపడితే వారికి కూడా తానే సిగరెట్లు ఇచ్చే

వారు. మనసులో ఏదయినా ఆలోచన రాంగానే దానిని వెంటనే చేసేయాలి అనేవారు. టాక్సీ డ్రైవరు డబ్బు తీసుకోకపోతే ఆ నోటు చించేసేవారు. ఒకసారి ఇలా ఎందుకు చేశారు అని వర్మగారు అడిగితే మనం ఇవ్వటానికి సంకల్పం చేసిన తరువాత ఆ డబ్బు మనది కాదు వారైనా తీసుకోవాలి లేదా పారేయాలి అన్నారు. 50,60 బిందెలతో సలసల మసిలే వేడినీళ్ళు స్నానం చేసేవారు. వందల మందికి సునాయాసంగా మంచి వంటలుచేసి వడ్డించేవారు. బాగా తిండిపుష్టి వున్నట్లు శరీరం ఉండేది కాని చాలా తక్కువ తినేవారు.

బాబుగారు తాను చేసినపనులు, చూసినదృశ్యాలు, ఆలయ ప్రతిష్ఠాపనలు, తనను కూడా చూడడానికి వచ్చిన వారి విశేషాలు అన్ని కూడా రోజు తనడైరీలో రాసుకునేవారు. 1960లో శివరాత్రి పెద్దగడ్డలో స్నానజపాలు, 1964 భూశిలకోట శివరాత్రి ఏటిస్నానం, 1969 బలిఘట్టంలోని ఉత్తరవాహిని స్నానం, 1970లో భలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామికి అభిషేకం 16మంది బ్రాహ్మణులకు ఇచ్చిన సంభావన గురించి వ్రాసుకున్నారు. ఈడైరీ ఎవరి దగ్గరుందో తెలియదు. రామాయణ, భారత, భాగవతాలు, భవభూతి, ఉత్తరరామచరిత్ర, పాండురంగ మహత్యం బాబుగారి అభిమాన గ్రంథాలు. హింది కళ్యాణ్ పత్రికలు శ్రీచక్ర పేరుతో అచ్చైన కథలు విడిగా బైండు చేయించుకుని చదువుకునేవారు. ఆయా గ్రంథాలను ఆశ్రమానికి వచ్చే వారికి వినిపించి తాదాత్మ్యం చెందేవారు. అశ్రుపూరిత కన్నులతో చదవలేక నిట్టూరుస్తూ కొండ మీదకి వెళ్ళి ఆకాశంలోకి చూసేవారు. వీరి విశిష్ఠ గుణాలు పట్టుదల, నిర్భీకత,అనుకున్న పనిపూర్తి అయ్యేవరకు నిద్రపోయేవారు కాదు. ఈయన రాత్రిపూట తిరుగుతూ ఉంటే పల్లె ప్రజలకు ఒక కాంతివంతమైన దీపం తిరుగుతున్నట్లు కనిపించేదట. అప్పుడప్పుడు 30,40 మైళ్ళ పగలనక, రాత్రనక కాలినడకన నడిచేవారు. ప్రకృతి కుమారుడుగా క్రూరమృగాలు, విషసర్పాలున్నచోట కూడా నిర్భయంగా సంచరించేవారు. మంచి ఆరోగ్యవంతులైనా 1956లో తీవ్రంగా జబ్బుపడ్డారు. మందులు ఏవి కూడా పనిచేయలేదుకాని యోగపురుషులు ఎక్కిరాల కృష్ణమాచార్యుల వారి మందు మాత్రం ఫలితం ఇచ్చింది. అందుకనే ఆయనంటే బాబుగారికి చాలా గౌరవం. అందుకనే కృష్ణమాచార్యుల వారిని ఆచారిబాబు అని పిలిచేవారు. కావ్యకంఠ గణపతిమునులు, రమణ

మహర్షి, స్వామిశివానంద మొదలైన వారు పాకలపాటి గురువుగారికి అత్యంత పూజ్యులు, పాకలపాటి గురువులు పరబ్రహ్మ అనుభవంలో మునిగి ఉండటం వలన ఏపటం లేకపోయినా స్నానంచేసి అగరువత్తి వెలిగించి నమస్కరించేవారు.

పాకలపాటి గురువుగారు ఎప్పుడు నిద్రపోయేవారు కాదు. "నిద్ర మెలకువ, స్వప్నావస్థలు మూడింటికి అతీతంగా తానుండి వాటిచేత తాకబడిన వాటిని గుర్తించగలవాడెవడో వాడే పురుషుడు, అదిలేనివాడు పురుషుడుకాదు అనేవారు. సుబ్బరాయుడుపాలెంలో గురువుగారు వర్మగారికి రాత్రి ధ్యానం చేసే విధానం బోధించారు. వర్మగారు గురువుగారితోపాటు 7 రోజులు పర్యటించినపుడు 20వేల సంవత్సరాల కాలగతి, దాని పరిణామాలు, సముద్రాల్లో మార్పులు, 60వేల సంవత్సరాల కాలపరిమితిలో ధ్రువాలు, భూమధ్యరేఖగాను, భూమధ్యరేఖధ్రువాలుగా మారటం, జీవపరిణామం, భూఖండాలలో మార్పులు, చాలావివరంగా చెప్పారు. గురువుగారు జ్ఞాని, సిద్ధుడు, భక్తుడు గురించి చక్కనివ్యాఖ్య ఇచ్చారు. జ్ఞాని డబ్బు తయారు చేస్తాడు. సిద్ధుడు దాన్ని లోకహితంకోసం వివిధ కార్యాలకు వినియోగిస్తాడు. వినియోగించగా వచ్చిన ఫలితాన్ని దైవశక్తినంతటిని రెవెన్యూ పన్నులాగ భక్తుడు కూడబెడతాడు. వీరు ముగ్గురు కూడ చేసేది దైవకార్యమే అని ఆయన అభిప్రాయం. గురువుగారు ప్రాణి, పదార్థము, పరిస్థితులకు కట్టుబడని వాడే ముక్తుడని నిర్వచించారు. దైవకృపకు, సాధనకు ఆయన దృష్టిలో తేడాలేదు. సహాయం చేయవలసిన వారికి కొంత సేవను శరీర కష్టాన్ని చేయడమే శ్రేయస్కరమని అంటారు. అదే వారిని కర్మల నుండి విముక్తులను చేస్తుంది. చెప్పకూడనిది, చెప్పదలచని విషయము మౌనం పాటించేవారు లేదా వేరే విషయాల వైపు మరల్చేవారు. అమాయకులైన పల్లెవాసులు, గిరిజనులు ఋషులని వారి భక్తి నాగరికులు చేసే పాపాలకు అధర్మానికి విరుగుడని ఇది భూభారంను సమతౌల్యం చేస్తుందని చెప్పేవారు.

మహారణ్యంలోని సర్వజీవులు, క్రూరమృగాలు, దొంగలు ఆయన ఆధీనంలో ఉండి వారి ఆజ్ఞను పాలించేవారు. హఠాత్తుగా దర్శనానికి ఎంత మంది వచ్చినా క్షణంలో అందరికి భోజనాలు పెట్టేవారు. ధరించిన దుస్తులు ఇస్త్రీ మడత నలిగిపోతే వెంటనే వేరొకటి ధరించేవారు. ఇవి ఎక్కిరాల భరద్వాజగారు పాకలపాటి వారిలో గమనించిన మూడు విశేషాలు. ఇవన్నీ

అద్భుతాలు తెలిసిన ఎక్కిరాల వారు గురువుగారి ఇల్లు సోదాచేయిస్తే ఏమీ దొరకలేదు. ఈ మహిమలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తే ఇదంతా గాయత్రి మంత్ర మహిమ అని సమాధానం చెప్పారు పాకలపాటి గురువు గారు. మంత్రానికి ఆయువు పట్టు శక్తి, బీజం, కీలకం ముద్ర అనే రహస్యం తెలిసి వినియోగించే మహాపురుషుడు.

పాకలపాటి గురువుగారు ఎప్పుడు సిద్ధిపొందేది శిష్యులకుగాని, ఆశ్రమ వాసులకు గాని తెలియజేయలేదు. ఆశ్రమం నుండి విశాఖపట్నం వచ్చి ఎక్కిరాల కృష్ణమాచార్యుల వారి ఇంట్లో ప్రసంగిస్తున్నప్పుడు తాను త్వరలో దేహం చాలించే సూచనలున్నాయని అన్నారు. సౌమ్య సంవత్సరం మాఘ బహుళ చతుర్దశి శుక్రవారం శివరాత్రి రోజున లింగోద్భవ సమయంలో ఆయన తనువు చాలించారు. నర్సీపట్నం వద్ద సుబ్బారాయుడుపాలెం శివాల యంలో రుద్రాభిషేకం చేయించి బ్రాహ్మణులకు దక్షిణ ఇచ్చి భక్తుని ఇంటికి వెళ్ళి బహిర్దేశానికి వెళ్ళి వచ్చి నీరసంగా ఉందని మంచం మీద కూచుని సిగరెట్టు కాల్చారు. ఉన్నట్టుండి నిటారుగా కూర్చుని సిగరెట్టు ఏమిటిరా? రామ రామ అనుకో అని మనసును హెచ్చరించుకుని సిద్ధాసనంలో కూర్చు న్నారు. మూడుసార్లు రామఅని అనుకుని పక్కకు ఒరిగిపోయారు. గురువు గారు దేహం చాలించారు అన్నవార్త విని శిష్యులు, భక్తులు తెలిసి అఘ మేఘాలమీద అక్కడికి చేరారు. గురువుగారి ఆదేశం ప్రకారం నర్సీపట్నం దగ్గరలోని బలిఘట్టంవద్ద వారాహినది ఉత్తరవాహినీ తీరానదహనం చేశారు. భక్తులు ఆఫైర్‌స్టేషన్ఎదురు రోడ్డు ప్రాంతంలో సమాధిమందిరం నిర్మించారు. ప్రతిఏడాది శివరాత్రికి ఘనంగా ఉత్సవాలు జరుగుతాయి. గురువుగారు తన శరీరం చాలించినా స్థూలరూపంలో దర్శనమిచ్చిన తన భక్తులకు అండగా నిలిచేవారు. ఒకనాడు ఇద్దరుభక్తులు లంబసింగిరాతిమీద గురువు గారిని చూసి భయపడిపోయారు. గురువుగారు అలవాటు ప్రకారం వారిపై చేయివేసి భీమసింగివైపు నడిచారు. వారు భయంతో వణకడం చూసి భయమెందుకురా ఇలా ఎందుకు వణుకుతారు? అని ప్రశ్నించారు. వారు మీరు సిద్ధిపొందారు కదండి అనగా మిమ్మల్ని వదిలి నేనెక్కడికిపోతానురా? నేను ఎపుడు మీదగ్గరే ఉంటాను అన్నారు. ఆశ్రమంలో గురువుగారు కాళ్ళు కడుక్కోవటానికి ఒకరు నీళ్ళు, మరొకరు తువ్వాలు తేవడానికి లోపలికి వెళ్ళేసరికి ఆయనఅంతర్ధానమయ్యారు. ఇటువంటి మరోఅనుభవం ఎక్కి

రాల భరద్వాజగారికి పి.ఎస్.ఎస్. వర్మగారికి జరిగింది. గురువుగారు గాయత్రి మంత్రసిద్ధులు, సంకల్ప సిద్ధులు, ఆటవికులకు ఆరాధ్యదైవం, కోయల పాలిట కొంగుబంగారు ప్రకృతితో తాదాత్మ్యం పొందిన పరమాత్ముని ప్రతినిధి. **బలిఘట్టమునకు 4 కి.మీ. దూరములో నర్సీపట్నం ఉన్నది. దగ్గరలో ఫైర్‌స్టేషను ఎదురురోడ్డులో ఉన్నది. నర్సీపట్నం బస్టాండు నుండి బలిఘట్టం ఆటో రిక్షాలు కలవు.**

పాకలపాటి గురువుగారి క్షేత్రమునకు బస్సు మార్గములు

1. నర్సిపట్నం నుండి 4 కి.మీ. దూరములో ఉన్నది.
2. విజయవాడనుండి 320 కి.మీ.
3. గుంటూరు నుండి 360 కి.మీ.
4. విశాఖ నుండి 77 కి.మీ.
5. నెల్లూరు నుండి 602 కి.మీ.
6. హైదరాబాదునుండి 600 కి.మీ.
7. తిరుపతి నుండి 730 కి.మీ.
8. కడప నుండి 710 కి.మీ.
9. తుని నుండి 70 కి.మీ.

పాకలపాటి గురువుగారి క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా నర్సీపట్నం స్టేషన్‌కు చేరుకోవాలి.

1. సింహాద్రి ఎక్స్‌ప్రెస్
2. రాయగడ పాసింజరు
3. గోదావరి ఎక్స్‌ప్రెస్
4. తిరుమల
5. టాటా అలెప్పి
6. మచిలీపట్నం – విశాఖ పాసింజరు
7. రాజమండ్రి – విశాఖ పాసింజరు
8. విజయవాడ – విశాఖ పాసింజరు
9. కాకినాడ– విశాఖ పాసింజరు

ప్రధాన పండుగలు :

1. శివరాత్రి ఉత్సవములు
2. నర్సీపట్నం నుండి లోయగడ్డ జంక్షన్ నుండి భీమ్‌సింగ్ఆశ్రమం
3. గురువుగారి జన్మదినం జ్యేష్ఠశుద్ధ పౌర్ణమినాడు 1911



6. పోతులూరి వీరబ్రహ్మంగారు (1608-1693)

కొందరు పుట్టుకతోనే మహాయోగులు. కొందరు యోగులు యోగసాధనతో యోగం తెలుసుకుంటే పోతులూరి వీరబ్రహ్మంగారు పుట్టుకతోనే యోగాన్ని హస్తగతం చేసుకున్నారు. సర్వయోగులు త్రికాలజ్ఞులు, వారు కొంతవరకే కాలజ్ఞానం చెపితే పోతులూరి వీరబ్రహ్మం త్రికాలజ్ఞానం చెప్పిన మహాయోగులు. వీరి జీవిత చరిత్ర ఒక అద్భుతాల పుట్ట. మహిమల గుట్ట వేమన వంటి యోగి. **వీరబ్రహ్మం వంటి గురువు సిద్ధయ్య వంటి శిష్యుడు లేడని లోకంలో ప్రసిద్ధి.**

వీరికాలంలో ఇతమిద్ధమని తెలియదు కాని, పరిపూర్ణాచార్యులు, ప్రకృతాంబల ముద్దుబిడ్డడని జనశ్రుతి. నందికొండ పాపఘ్న మఠాధిపతులు. వీరభోజాచార్య వీరపాపాంబలు వీరిని సాకారని జనశ్రుతి. నందికొండ సమీపాన ఈ పాపఘ్ని మఠాధిపతులైన వీరభోజాచార్యులు. వీరపాపంబలు ఆ శిశువును భగవత్ప్రసాదంగా స్వీకరించి వీరబొట్లయ్య అనే పేరుతో ముద్దుగా పెంచసాగారు. వీరంభొట్లయ్య 13 ఏళ్ళకే అన్నివిద్యలలో ఆరితేరాడు. వీరభోజ్యాచార్యులు మరణించాడు. వీరభొట్లయ్య తల్లినోదార్చి యోగానుభవాలు చెప్పి తన విశ్వరూపాన్ని చూపించారు. తల్లి అనుమతితో తీర్థయాత్రలు చేస్తున్న వీరబొట్లయ్య గోహత్య చేసిన అనందసింగ్ అన్న రాజకుమారుడు పశ్చాత్తాపంతో ఆనందభైరవ యోగిగా మారారు. అతడు వీరభొట్లయ్యను కలుసుకున్నాడు. ఆయన అతనికి ద్వాదశమంత్రోపదేశం చేసి శాపావసానం ప్రసాదించాడు. మరు జన్మలో ఆయన దూదేకుల సిద్దయ్యగా జన్మించి ఆయన శిష్యులలో గొప్పవాడైనాడు. ఆయన చివరకు కర్నూలు జిల్లా బనగానపల్లెలో స్థిరపడ్డాడు.

బనగానపల్లెలో గరిమిరెడ్డి అచ్చమ్మ అనేమహాజ్ఞాని దగ్గర పాలేరుగా చేరాడు. ఆమెకు గోసంపద ఎక్కువ. అపుడు ఆయన పేరు వీరయ్య రవ్వల కొండపై ఆవులను మేపి సాయంత్రం జులేరులో నీరు త్రాగించి సాయంత్రం ఆలమందను ఇంటికి చేర్చటం ఆయన నిత్యకృత్యం. వీరయ్య అడవిలో ఆవుల మందచుట్టూ గిరిగీసి రవ్వలకొండలో కూర్చుని కాలజ్ఞానాలు వ్రాశాడు. ఆతాటాకులను అచ్చమ్మ ఇంటి వద్ద పాతరలో దాచేవాడు. వీరయ్య ఆవులు గిరిదాటిపోయేవికాదు. మిగతా గోపాలురు ఆవులుబక్కచిక్కి ఉండేవి. వీరయ్య ఆవులు ఎక్కువ పాలిచ్చేవి. విషయం తెలుసుకున్న అచ్చమ్మ ఒకసారి అడవిలోకివెళ్ళింది. వీరయ్య కూర్చున్న ప్రదేశం దేదీప్యమానంగా వెలుగొందసాగింది. అతనుసాధారణ బాలకుడుకాడని గ్రహించింది. ఇంటికి తిరిగి వెళ్ళింది. సాయంత్రం ఆలమంద ఇంటికి రాగానే అచ్చమ్మ వీరయ్యను క్షమాభిక్ష వేడింది. వీరయ్య ఆమెను మరునాడు ఉదయం మాగంటీశ్వరుని వద్దకు తీసుకువెళ్ళి ఒకనిర్జన ప్రదేశంలో ఆమెకు ద్వాదశాక్షరి ఉపదేశించాడు. కలియుగం4808 నాటికాలజ్ఞానంచెప్పి ఇంటికి తీసుకువెళ్ళాడు. మామూలుగానే కాలజ్ఞానం తాటాకులను దాచినాడు. వీరయ్య గొప్పదనం గుర్తించి గోపాలురు వృత్తి మాన్పించి అతనికి తపోవనంలో మఠం కట్టించింది. ఆ సాటిమీద చింతచెట్టు మొలచింది. అది ఇప్పటికీ ఉన్నది. వీరయ్య 12 ఏళ్ళు అచ్చమ్మ దగ్గరున్నాడు.

వీరయ్య భక్తులకు బోధలు చేస్తుండగా ఒకనాడు అన్నాజయ్య అన్న బ్రాహ్మణ విద్వాంసుడురాగా అతనికి వీరయ్య కాలజ్ఞానంను బోధించాడు. వీరయ్య అన్నాజయ్యకు పంచాక్షరి నారాయణాష్టాక్షరి ఉపదేశించాడు. ఈ అన్నాజయ్య వీరయ్య కాలజ్ఞానాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చాడు. వీరయ్య అచ్చమ్మ కొడుకు బ్రహ్మానందరెడ్డికి వచ్చిన అంధత్వాన్ని పోగొట్టాడు. అది పూర్వజన్మలో చేసిన దుష్కర్మ ఫలితమేనని చెప్పాడు. క్రమక్రమంగా ఆయన కీర్తిదశదిశలవ్యాప్తి చెందసాగింది. బనగానపల్లి నవాబు ఈయనను పరీక్షింప సమకట్టినాడు. ఆయనను తన స్థానానికి ఆహ్వానించి మాంసాన్ని పళ్ళెంలో పెట్టి భక్ష్యాలుగా స్వీకరించమని ప్రార్థించినాడు. వీరయ్య వాటిని పూలుగా మార్చి అతనికి గుణపాఠం చెప్పాడు. నవాబు వీరయ్యను క్షమాపణ కోరాడు. నవాబు మఠానికి ఈశ్వరార్చనకు కొంత భూమిని దానమిచ్చాడు. వీరయ్య అచ్చమ్మ బ్రహ్మానందరెడ్డి అన్నాజయ్యలకు మఠంలో బాధ్యతలు అప్పగించి

కందిమల్లాయపాలెం చేరాడు. వీరయ్య బనగానపల్లెలో కమ్మరం, వడ్రంగం చేస్తూ తనవద్దకు వచ్చే వారికి జ్ఞానబోధ చేసేవాడు. ప్రజలందరి తలలో నాలుకైనాడు పెదకొమెర్ల గ్రామంలో శివకోటయ్య అనే విశ్వబ్రాహ్మణు డుండేవాడు. ఆయన కుమార్తె గోవిందమ్మ నారాయణుని తప్ప వేరొకరిని వివాహం చేసుకోనని చెప్పింది. వీరయ్య దేశసంచారంచేస్తూ పెదకొమెర్ల శివాలయంలో బసచేశాడు. ఒకరెడ్డి చనిపోతే అంత్య సంస్కారాలకు తీసుకు పోతుంటే వీరయ్య అతను బ్రతికే ఉన్నాడని అతనిపై విభూతిచల్లి ముట్టుకుని లేపాడు. కొందరు దుండగులు దీనిని నమ్మలేదు. వారందరు ఏకమై ఒకసారి ఒకనిపాడెపై పడుకోబెట్టి వీడు మరణించాడు. బ్రతికించండి అని ప్రార్థించాడు. అపుడు వీరయ్య అతడు చనిపోయిన కారణంగా బ్రతికే సమస్యలేదని చెప్పాడు, పాడెమీదవాడిని చూడగానే వాడు మరణించాడు. వారు వీరయ్య కాళ్ళావేళ్ళాపడి బ్రతికించమని ప్రార్థించారు. చిట్టచివరకు కరుణించి అతనిని బ్రతికించి కలియుగం 5000 వరకు కాలజ్ఞానం చెప్పాడు. ఇది ప్రత్యక్షంగా చూసిన కోటయ్య తన కూతురు గోవిందమ్మను వీరయ్యకిచ్చి వివాహం చేశాడు. ఈనూతన దంపతులు కందిమల్లాయపాలెం చేరారు. నాటి నుంచి వీరయ్యపేరు వీరబ్రహ్మేంద్రస్వామి అయింది. వీరబ్రహ్మంగారు గోవిందమ్మలు ఉత్తర భారతదేశయాత్రచేసి శ్రీశైలం మీదుగా కందిమల్లాయపాలెం చేరారు. వారికి సిద్ధలింగయ్య, గోవిందయ్య, శివరామయ్య, పోతులూరయ్య, ఓంకారయ్య అన్న ఆరుగురు కొడుకులు కలిగారు. వీరనారాయణమ్మ అన్న కూతురు కూడా ఉంది. సిద్ధలింగయ్య మాతామహుని ఇంటికి దత్తు వెళ్ళాడు. కందిమల్లాయపాలెంలో భక్తులు మఠం కట్టించారు.

కందిమల్లాయపాలానికి 8 మైళ్ళదూరంలో ముడుమాల గ్రామం ఉంది. అక్కడ సాహెబ్, ఆదుచీలనే దూదేకుల సాహెబులుండేవారు. వారికి సంతతి లేదు. బ్రహ్మేంద్రస్వాములవారి వద్దకువచ్చి కోరిక చెప్పగా బ్రహ్మేంద్రస్వామి కోరికతీర్చాడు. సిద్ధయ్య అను కొడుకు వారికి జన్మించాడు. అతడు 15 ఏళ్ళకేగొప్ప భక్తుడైనాడు. సిద్ధయ్య మఠంలో ప్రవేశించనీయకుండా గోవిందయ్య, పోతులూరయ్యలు చేశారు. వీరబ్రహ్మంగారు కొడుకులకు బుద్ధి చెప్పి వారిని శిష్యులుగా చేసుకున్నారు. బ్రహ్మంగారు అతనికి పంచముద్రలు బ్రహ్మోపదేశం చేశారు. వీరబ్రహ్మంగారు రాయలసీమ, తెలంగాణా సాగరాంధ్రాలనుచుట్టి విశ్వబ్రాహ్మణులందరిని సమావేశపరచి లక్ష్యత్రయాన్ని బోధించారు. హైదరాబాదు నవావుబుగారి దర్బారులో మంచినీటితో దీపం వెలిగించి మహత్యం ప్రదర్శించారు. హైదరాబాద్ సంస్థానపు భవిష్యత్తు చెప్పారు. వీరబ్రహ్మంగారు సిద్ధయ్యపై ప్రేమానురాగాలు చూపిస్తున్న కారణంగా మిగిలిన వారిలో ఈర్ష్యాసూయలు బయలుదేరాయి. వీరబ్రహ్మం వారికి సిద్ధయ్య గురుభక్తి చూపదలచాడు. ఒక చచ్చిన కుక్క కనిపించింది బ్రహ్మంగారు దానిని తినమని సిద్ధయ్యను ఆదేశించాడు. సిద్ధయ్య దానిని తినివేశాడు. మిగిలినవారికి గర్వభంగమైంది. సిద్ధయ్య గురుభక్తికి వారు ప్రసన్నులైరి. పుష్పగిరి వస్తుండగా దారిలో ఒకబ్రాహ్మణ దంపతులను విచారిస్తుండగా కారణం తెలుసుకుని బ్రాహ్మణుని కుష్టువ్యాధి విముక్తునిచేసి మహామంత్రోపదేశం చేసిపంపాడు.

వీరబ్రహ్మేంద్రులు శిష్యులతో కలిసి అల్లాటపల్లెలో వీరభద్రస్వామిని సందర్శించి కందిమల్లాయపాలెం చేరారు. సిద్ధయ్యకు పునర్జన్మ రాహిత్యం గురించి చెప్పారు. ముస్లింను హిందువుగా మార్చినందుకు నవాబు నుండి తాఖీదువచ్చింది. సిద్ధయ్య కడపవెళ్ళి నవాబుకు అద్వైతబోధ చేశారు. నమస్కరించని కారణంగా నవాబు కోపగించుకోగా సిద్ధయ్య ఒకపెద్ద నల్లరాతికి నమస్కరించాడు. అంతపెద్ద గుండురాయి ముక్కలు ముక్కలైంది. సిద్ధయ్య తనసమస్కారాన్ని, గురువుగారే భరించగలరనిచెప్పి గురువులవద్దకువచ్చాడు. గురువుగారు సిద్ధయ్యకు షట్చక్ర నిరూపణ చేస్తుండగా మాదిగ కక్కయ్య భార్యనుచంపి చీల్చి చూసినాడు. కక్కయ్య నెత్తినోరు బాదుకుంటూ బ్రహ్మంగారి దగ్గరకువచ్చి తానుచేసిన అకృత్యాన్ని గురించి చెప్పాడు. వీరబ్రహ్మంగారు కక్కయ్య ఇంటికివచ్చి షట్చక్రనిరూపణచేసి అతని భార్యను బ్రతికించినాడు. వీరబ్రహ్మంగారు దిగువమెట్ట గ్రామంలో దాహంవేసి ఒక లోహకారుని వద్దకు వెళ్ళారు. అతడికి కష్టం కలిగించినందుకు కరుగుతున్న లోహాగ్ని ఇచ్చాడు. వీరబ్రహ్మంగారు గడగడ దానిని తాగి తన దాహాన్ని తగ్గించుకున్నారు. విశ్వబ్రాహ్మణునకు గర్వభంగమై పాదాలపైపడి క్షమించమని వేడుకోగా అతనికి తత్త్వోపదేశం చేశాడు. స్వామివారు అహోబిలం పోతూ ఒక రాక్షసుని పిశాచరూపాన్ని శిక్షించి అవసానం చెప్పారు. కడప నవాబుకు మగశిశువు జన్మిస్తాడనిచెప్పి అతని లక్షణాలుచెప్పి అతనిచే సన్మానాన్ని పొందారు. మార్గమధ్యంలో దొంగలను శిక్షించి వారికి కాలజ్ఞానాన్ని బోధించాడు. పుష్పగిరి వీధులలో పోతుండగా కొందరు శిష్యులు వేదం వేదాంతం

చెప్పుకుంటూ పోగా బ్రాహ్మణుడు అధిక్షేపించాడు. వీరబ్రహ్మంగారు వేదం చదివేందుకు అందరికి అర్హత ఉందని చెప్పి అధికారమున్నట్లు నిరూపించారు. బ్రాహ్మణుడు వినకపోగా ఆతరువాత అగ్రహారం మంటలలో తగలబడుతుంటే బ్రాహ్మణులు పశ్చాత్తాపులైరి. వీరబ్రహ్మంగారు వారికి కాలజ్ఞానం బోధించారు.

ఒకసారి దొంగలు మఠానికి కన్నంవేసి లోపలకు ప్రవేశించారు. లోపలకు వెళ్ళగానే గుడ్డివారైనారు. తెల్లవారుసరికి బ్రహ్మంగారు వారికి జ్ఞానబోధ చేసి పంపించారు. సమాధికాబోయే ముందు వీరబ్రహ్మంగారు, భార్య కుమారులకు సంసార స్వరూపం తెలిపారు. గోవిందాచారికి మఠభారం అప్పగించారు. హంసపురుషలక్షణం, ఛాయా పురుషలక్షణం బోధించారు. సిద్ధయ్యకు అనంతావతారాలు, కాలజ్ఞానం చెప్పారు. పోలేరమ్మకు పొంగలి ఆరగింపచేశారు. నవాబువస్తే కాలజ్ఞానం చెప్పారు. సిద్ధయ్యను అడవికి పుష్పాలకై పంపారు. సిద్ధయ్య రాకముందే కాలజ్ఞానం బోధించారు. గోవిందాచారికి పంచవీరమాత పుడతారని ఈశ్వరమ్మ ఈశ్వరావతారమేనని సమాధిలోకి ప్రవేశించారు. సిద్ధయ్యలేని సమయం చూసి గురువుగారు సమాధి చెందారని విలపించాడు. ఆత్మహత్యకు పూనుకోగా గురువుగారు సిద్ధయ్యకు పరిపూర్ణజ్ఞానం బోధించారు. వీరిశిష్యులలో కరణం గోవిందయ్య, పూదోట రామన్న, చిత్తూరు నరసింహదాసు, కాలువకోటయ్య, కోమళ్ళూరి వీరరాఘవులు, తాడిచెర్ల చెలమయ్య, శేషయ్య, వాసరయ్య అహోబిలదాసు, సున్నపుగుంట రాఘవులు, అగువపల్లె మహమ్మద్‌హుస్సేన్ తరిగొండభ్రమరాంబ, నరహరి, జక్కులేటి కంబగిరి ఘంటయ్యలు, చెంచురాజు శిష్యులలో అగ్రగణ్యులు....

వీరబ్రహ్మంగారి కాలజ్ఞానంలో తెల్లదొరల పాలకం, వర్ణాశ్రమ సాంకర్యం, నవీననాగరికత ధూమశకటం మోటారురైళ్ళు ప్రయాణసాధనాలు, విద్యుద్దీపాలు, గాంధీనాయకత్వం, రాట్నప్రాశస్త్యం, వితంతువివాహాలు, విడాకులు, అగ్రవర్ణాల అధోగతి, నిమ్నవర్ణాల ఉన్నతి, బూటకపు సన్యాసులు, తాగుబోతులు, గుండాల స్వేచ్ఛావిహారం, ఆర్థికసామాజిక రంగాల బేధాలుని సర్వసమానత్వం కొన్ని, ఇవి దాదాపు అన్ని వాస్తవరూపం దాలుస్తున్నవే.

శ్రీముఖ నామసంవత్సర వైశాఖశుద్ధ దశమి శుక్రవారం 5-5-1693 లో సమాధిలోకి వెళ్ళిపోయారు. వైశాఖ శుద్ధదశమి నుండి 4 రోజులపాటు

ఆరాధనోత్సవాలు జరుగుతాయి. బ్రహ్మంగారి మఠం పక్కనే ఈశ్వరమ్మగారి మఠం ఉంది గ్రామానికి తూర్పున మాదిగ కక్కయ్య మఠం వున్నది. అచ్చటనే పోలేరమ్మ గుడి, బ్రహంగారు నివసించిన గృహము, తెలుగుగంగ ప్రాజెక్టు చూడదగినవి. **కందిమల్లాయ పల్లె కడప పట్టణమునకు 60 కి.మీ. దూరములో ఉన్నది. మైదకూరుకు 37 కి.మీ. దూరములో ఉన్నది. బద్వేలుకు 35 కి.మీ. దూరములో ఉన్నది.**

స్థలపురాణం : నల్లమల కీకరాణ్యంలో ప్రశాంత వాతావరణంలో కందిమల్లయ్యపల్లెలో నెలకొన్న మఠం శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి మఠం. క్రీ.శ. 1693లో వైశాఖ శుద్ధదశమినాడు వీరబ్రహ్మంగారు ఇక్కడ జీవసమాధి పొందారు. నాటినుండి వారి శిష్యులు భక్తాదులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఈ మఠాన్ని అభివృద్ధిచేశారు. రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖవారి అధీనంలోకి వచ్చాక ఈ మఠం మరింతగా అభివృద్ధి చెందినది. అవతార పురుషుడు, సంఘ సంస్కర్త, యోగీశ్వరేశ్వరుడు అయిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి తత్త్వాలు తెలియనివారుండరు. స్వామివారి మహిమలు, కాలజ్ఞాన తత్త్వాలు సుమధురాలు, ఆ మహనీయుని స్మరించిన మానవులు కల్మషదూరులై జీవన్ముక్తులవుతారు. వీరబ్రహ్మంగారి మహిమలకు కడప, కర్నూలు నవాబులే గాక అనేకమంది విస్మయంచెంది ఆయన పాదాక్రాంతులయ్యారు. గోవింద వాక్యాలు, కాళికాంబా సప్తశతి, వీరకాళికాంబా శతకము, సిద్ధగురు బోధవంటి పద్యరచనలుచేసి వీరబ్రహ్మం స్వామివారు జనాదరణ పొందారు. నాలుగు శతాబ్దాల చరిత్రగల వీరబ్రహ్మేంద్రస్వామివారి మఠంను దర్శించి, స్వామివారిని సేవించినవారికి సకల అభీష్టాలు తీరుటయేగాక మోక్షప్రాప్తి పొందుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం

జీవసమాధిసేవల రేట్లు

1.	గ్రామోత్సవము	రూ. 2000/-
2.	గుడి ఉత్సవము	రూ. 1800/-
3.	మహానివేదన	రూ. 100/-

4.	చక్కెరపొంగలి	రూ. 90/-
5.	పులిహోర	రూ. 90/-
6.	వివాహము	రూ. 100/-
7.	ఉపనయనము	రూ. 75/-
8.	కుంకుమార్చన (అష్టోత్తరము)	రూ.50/-
9.	ఆకుపూజ	రూ. 50/-
10.	నామకరణము	రూ. 75/-
11.	వాహనపూజ ఎ6 చక్రములు	రూ.50/-
	బి4 చక్రములు	రూ. 30/-
	సి2, 3 చక్రములు	రూ.20/-
12.	పంచామృతాభిషేకము	రూ.75/-
13.	అభిషేకము	రూ. 40/-
14.	అక్షరాభ్యాసం	రూ. 40/-
15.	అన్నప్రాశన	రూ. 20/-
16.	అష్టోత్తరశతనామార్చన	రూ. 20/-
17.	కర్ణవేధ	రూ.20/-
18.	గండదీపం	రూ. 20/-

శాశ్వత నిత్య అన్నదాన పథకము (దానములోకెల్ల గొప్పది)

అన్నదాన పథకమునకు రూ. 1116/-లు అంతకుమించి ఎంతైనా చెల్లించవచ్చును. దాతలు అన్నదాము స్వయముగా గాని పరోక్షముగా గాని వారు కోరిన రోజు ప్రతి సంవత్సరము జరిపించుకొనవచ్చును. చెల్లించ వలసిన సొమ్మును మఠాధిపతులు, శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం, కందిమల్లాయపల్లె-516 503. బ్రహ్మంగారి మఠం మండలం, కడపజిల్లాపేరు మీద డి.డి.ద్వారాగిని, చెక్కుద్వారాగాని, నగదు రూపమునగాని చెల్లించి, మఠం కార్యాలయము నుండి అచ్చు రశీదు పొందగలరు. అన్నదము రోజున వారిపేరు మీద పూజచేయించి ప్రసాదము పంపబడును.

గమనిక : దాతలు ధాన్యరూపమున అనగా బియ్యము, కందిబేడలు, చింతపండు, నూనె వగైరాలు సమర్పించువారు మఠం ఆఫీసునందు చెల్లించి రశీదు పొందవలయును. వారిపేరున కూడా అన్నదానము జరుపబడును.

యాత్రికులు బ్రహ్మంగారిమఠంలోచూడవలసిన ప్రదేశములు

1. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి సజీవసమాధి
2. శ్రీ వీరబ్రహ్మేంద స్వాములవారు నివసించు గృహం
3. శ్రీ ఈశ్వరిదేవి మఠం
4. శ్రీ పోలేరమ్మ గుడి
5. శ్రీ కక్కయ్య మఠం
6. శ్రీ రామాలయం (భజనమందిరం)
7. శ్రీ వీరబ్రహ్మేంద్రాశ్రమం
8. శ్రీ బ్రహ్మంగారు పోలేరమ్మ చేత నిప్పుతెప్పించిన రచ్చబండ
9. శ్రీ ఈశ్వరిదేవి గుహ (4కి.మీ)
10. శ్రీ ముడుమాలలో శ్రీసిద్ధయ్య గారి మఠం 15కి.మీ.

పోతులూరి వీరబ్రహ్మంగారి క్షేత్రమునకు బస్సు మార్గములు

1. కడపకు 60 కి.మీ. దూరములో ఉన్నది.
2. మైదుకూరుకు 37 కి.మీ.
3. బద్వేలు నుండి 35 కి.మీ.
4. మల్లెపల్లి నుండి 8 కి.మీ.
5. గిద్దలూరు నుండి 110 కి.మీ.
6. గుంటూరు నుండి 334 కి.మీ.
7. విజయవాడ నుండి 314 కి.మీ.

పోతులూరి వీరబ్రహ్మంగారి క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా కడప స్టేషన్‌కు చేరుకోవాలి.

1. కాచిగూడ-ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్
2. వేంకటాద్రి ఎక్స్‌ప్రెస్
3. రాయలసీమ ఎక్స్‌ప్రెస్
4. హరిప్రియ ఎక్స్‌ప్రెస్
5. బాలాజీ ఎక్స్‌ప్రెస్
6. తిరుపతి-హుబ్లీ ఇంటర్‌సిటి
7. రామేశ్వరం -ఓకా ఎక్స్‌ప్రెస్
8. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్

ప్రధాన పండుగలు :

1. వైశాఖశుద్ధ దశమి 5-5-1693
2. బ్రహ్మంగారి ఆరాధన, బ్రహ్మంగారి జయంతి
3. ఈశ్వరమ్మగారి జయంతి, ఆరాధన
4. ఆలయ సందర్శన వేళలు : ఉదయం 6 గంIIల నుండి రాత్రి 9 గంIIల వరకు; మధ్యాహ్నం 1 గంII నుండి 3 గంII వరకు ఆలయము తెరువబడును.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అష్టోత్తరశతనామావళిః

ఓం వీరబ్రహ్మయోగీంద్రాయనమః
ఓం స్వప్రకాశాయ నమః
ఓం శివశంకరాయ నమః
ఓం అంతర్ముఖసమారాధ్యాయనమః
ఓం శ్రీమతే నమః
ఓం వీరనారాయణాయనమః
ఓం అభేధ్యాయ నమః
ఓం త్రయీమార్గప్రవరకాయ నమః
ఓం సూర్యమండలమధ్యస్థాయనమః
ఓం సర్వయోగీశ్వరేశ్వరాయ నమః
ఓం ప్రసన్నవదనాంభోజాయనమః
ఓం సర్వాతీతాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం అజ్ఞానతిమిరాదిత్యాయనమః
ఓం ప్రజ్ఞానాయ నమః
ఓం ప్రకృతేః పరాయ నమః
ఓం అనాధయే నమః
ఓం అద్వయాయ నమః
ఓం అచింత్యాయ నమః
ఓం సునాదాతీతవిగ్రహాయనమః
ఓం అనిలాయ నమః
ఓం నిస్పృహాయ నమః

ఓం అఖండాయ నమః
ఓం సుసంవేద్యాయ నమః
ఓం స్వయంప్రభవే నమః
ఓం అష్టపాశవినిర్ముక్తాయనమః
ఓం శిష్టాభీష్టప్రదాయకాయనమః
ఓం అతీంద్రియజ్ఞాననిధయేనమః
ఓం సర్వతంత్రస్వతంత్రకాయనమః
ఓం చిద్రూపాయ నమః
ఓం చిన్మయాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం సంసారార్ణవతారాకాయనమః
ఓం చిదానందాయ నమః
ఓం మహాతేజాయ నమః
ఓం సాక్షాద్విష్ణుస్వరూపధృతేనమః
ఓం జితేంద్రియాయ నమః
ఓం తతాయ నమః
ఓం స్థాణవే నమః
ఓం మహాపాతకనాశనాయ నమః
ఓం చిన్ముద్రాఞ్చితహస్తాజ్ఞాయనమః
ఓం నిర్విద్రాయోగరూపకాయనమః
ఓం నిర్నిద్రాయోగరూపకాయనమః
ఓం నాదబిందకళాతీతాయనమః

ఓం సర్వతీర్థకరాయనమః
ఓం అద్భుతాయ నమః
ఓం నిర్వికల్పాయ నమః
ఓం నిరాకారాయ నమః
ఓం నిరపేక్షాయ నమః
ఓం నిరాశ్రయాయ నమః
ఓం నిరామయాయ నమః
ఓం నిరాలంబాయ నమః
ఓం సర్వసారాయ నమః
ఓం సదాశుచయే నమః
ఓం నిష్కమాయ నమః
ఓం సద్ఘనాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం నిష్కళంఒకాయ నమః
ఓం నిరీంద్రియాయ నమః
ఓం నిర్మలాయ నమః
ఓం నిగమాభేద్యాయ నమః
ఓం నిర్మయాయ నమః
ఓం నిస్సమాధికాయ నమః
ఓం నిశ్చలాయ నమః
ఓం నిష్క్రియాకారాయ నమః
ఓం నిరసూయాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం పరేశాయ నమః
ఓం పరమానందాయ నమః
ఓం పరమార్ధప్రకాశకాయ నమః
ఓం పరత్త్వయ నమః
ఓం సురారాధ్యాయ నమః
ఓం పరంజ్యోతిషే నమః
ఓం పరాత్పరాయ నమః
ఓం భగవతే నమః
ఓం సర్వారూపాయ నమః

ఓం సునిశ్చితాయ నమః
ఓం మహామూర్తయే నమః
ఓం మహాదీప్తయే నమః
ఓం మహాలక్ష్మివరప్రదాయ నమః
ఓం విశ్వాతీతాయ నమః
ఓం సువిఖ్యాతాయ నమః
ఓం ప్రత్యగాత్మనే నమః
ఓం నిరాధ్వపుష్ఠే నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం సత్ప్రకాశాయ నమః
ఓం షడూర్మిరహితాయ నమః
ఓం అచలాయ నమః
ఓం యమాద్యష్టాంగనిష్ఠాతాయ నమః
ఓం శమాదిగుణవిగ్రహాయ నమః
ఓం సర్వగాయ నమః
ఓం సచ్చిదానందాయ నమః
ఓం సజాతీయాది వర్జితాయ నమః
ఓం వేదాంత వేద్యాయ నమః
ఓం శ్రీవీరాయ నమః
ఓం శిష్యహృత్తాపహారకాయనమః
ఓం స్వానుభూతిరసావేశాయనమః
ఓం సర్వభూతదయాపరాయ నమః
ఓం అప్రమేయాయ నమః
ఓం చిదాకాశాయ నమః
ఓం పునరావృత్తినాశకాయనమః
ఓం నిర్గుణాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం అద్వైతాయ నమః
ఓం అవాఙ్మానసగోచరాయనమః
ఓం కైవల్యకారణాతీతాయ నమః
ఓం దివ్యజ్ఞాన నిదర్శనాయ నమః

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం

కడపజిల్లాలలోన కడప పట్టణానికి ఆగ్నేయంగా 48 మైళ్ళ దూరంలోని కందిమల్లయ్యపల్లె గ్రామంలో కాలజ్ఞాన తత్త్వవేత్త పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి సమాధి పొందిన బ్రహ్మంగారి మఠం నెలకొని వున్నది. భూత భవిష్యత్ వర్తమాన కాలాల గురించి అనితర సాధ్యమైన రీతిలో ప్రబోధించిన కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్యపల్లె గ్రామంలో క్రీ.శ. 1594లో జీవసమాధి పొందారు. అందువల్ల ఇక్కడ బ్రహ్మంగారి మఠం ఏర్పడింది. కాలజ్ఞాన బోధనలో బ్రహ్మంగారితో పోల్చదగిన తత్వవేత్త లేనట్టే, కాలజ్ఞానం వంటి మరొక గ్రంథం కనిపించదు. వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన తత్వాలు, ఆయన మహిమలు, మంత్రోపదేశాలు జగద్వితాలు. ఆయన కాలజ్ఞాన తత్వాలు చిరస్మరణీయాలు. నల్లమల కొండల్లోని చిన్న పల్లెటూరు కందిమల్లయ్యపల్లె బ్రహ్మంగారి మఠనిర్మాణంతో ఈనాడు జగత్ ప్రసిద్ధిమైన క్షేత్రంగా భాసిల్లుతోంది. ఇక్కడ చూడదగిన ప్రదేశాలు అనేకం వున్నాయి. బ్రహ్మంగారు నివసించిన గృహం, ఈశ్వరమ్మ మఠం. ఈశ్వరమ్మ తపస్సు చేసిన గృహం, కక్కయ్య సమాధి, పోలేరమ్మ గుడి, సిద్ధయమఠం, అల్లాదు పల్లెలోని వీరభద్రస్వామి ఆలయం చూడదగినవి. ఏటేటా శివరాత్రి పర్వదినాన ఇక్కడ వైభవంగా రథోత్సవం జరుగుతుంది. ఆయా రోజులు ప్రజలు ఇక్కడికి తండోపతండాలుగా తరిలివస్తారు.

ప్రయాణ సౌకర్యం : విజయవాడ, గుంతకల్ రైలు మార్గంలో విను కొండలో రైలుదిగి బస్సులో బద్వేలు మీదుగా బ్రహ్మంగారి మఠానికి వెళ్ళ వచ్చు. కడప నుండి బ్రహ్మంగారి మఠానికి విరివిగా బస్సులు వెళుతుం టాయి. ఎగువమెట్ట స్టేషను కలుపుతూ వేసిన వంతెనల రైలుమార్గం అద్భుతంగా వుంటుంది.

కందిమల్లయపల్లె ఈశ్వరమ్మ (1703-1803)

మహాయోగి వీరబ్రహ్మేంద్రస్వామి రెండవకొడుకు, గోవిందయ్య సంతానంలో పెద్దదైన ఈశ్వరమ్మ గొప్పయోగిని. తాతకు తగిన మనుమ రాలు. తాతగారి సమాధినిసేవిస్తూ భక్తి, జ్ఞాన, సముపార్జన గావించు కొన్నది. ఆమె తండ్రియే ఆమెకు గురువై, రాజయోగ రహస్యాలు బోధించి నాడు.

రాజంపేట నగరపాదు వాసియైన జగ్గరాజు, జగ్గమ్మ క్షత్రియ దంపతు లకు బ్రహ్మంగారి వరప్రసాదంగా జన్మించిన రంగరాజు గోవిందయ్య ఇంటికి వెళ్ళి, బ్రహ్మంగారి ఆజ్ఞమేరకు తనకు ఈశ్వరమ్మనిచ్చి వివాహము జరిపించవలసినదని కోరినాడు. కుటుంబ సభ్యులు కులాంతర వివాహ మునకు సమ్మతించలేదు. ఈ సమస్యకు పరిష్కారరీతిగా బ్రహ్మంగారి కాలజ్ఞాన (తాటాకు) గ్రంథం చదివి, అందులోని దేవరహస్యలను తనకు తోచిన రీతిగా అర్థంచేసుకొని రంగరాజు తన స్వగ్రామానికి వెళ్ళి తండ్రి అనుమతితో అగ్నికి ఆహుతి అయినాడు. ఈనాటికి నగరిపాదు సమీపాన రంగరాజు, ఈశ్వరమ్మ ఆలయాలు యాత్రాస్థలాలు. ఈ విషయం తెలిసిన ఈశ్వరమ్మ తాను జీవితాంతం బ్రహ్మచారిణిగా ఉండి తపస్సుచేసుకొను టకు నిశ్చయించుకున్నది.

ఒకసారి ఈశ్వరమ్మను ఆమె మేనమామ బలాత్కరించబోగా, ఆమె శాపముతో అతనికి కుష్టురోగం వచ్చినది. అలానే ఒకనాడు ఈశ్వరమ్మ నగలు, చీరలు దొంగలు ఎత్తుకువెళ్ళగా, వారి ఇళ్ళలో నగలు, చీరలు కాలిపోయినవి. వారు ఇది ఆమె మహిమగా గుర్తించిన దొంగలు ఆమె నగలు, చీరెలు తిరిగితెచ్చి మఠ ఆవరణలో ఉంచి వెళ్ళినారు.

ఒకసారి ఈశ్వరమ్మ దేశసంచారం చేస్తుండగా పొదిలి తాలూకా కదిరికట్ల గ్రామమునకు వెళ్ళగా అక్కడ ఎవరు కదపజాలని మంత్రపీఠ మును ఎడమచేతి బొటనవ్రేలితో జరిపినది. దానికి అందరూ ఆమెకు పాదాక్రాంతులైరి. తరువాత వారు సమారాధన ఏర్పాటుచేయగా భోజన సమయానికి నేయిరాలేదు. ఈశ్వరమ్మ సమారాధనచేయువారితో ఊరి చెరువుకు పోయి తనమాటగా గంగమ్మ తల్లినడిగి కావళ్ళతో నీళ్ళు తెమ్మ న్నది. గంగతీర్థం తీసుకురాగానే నేయిగా మారినది. వడ్డన జరిగినది,

అందరు భోంచేసిన తదుపరి నేయి వచ్చినది. ఈశ్వరమ్మ దానిని గంగమ్మకు నైవేద్యంగా సమర్పించి రమ్మన్నది, వారట్లే చేసినారు.

పెద్దగా గోళ్ళుపెంచిన గోళ్ళబాబాజీ అనే మాంత్రికుడు స్వామీజీ వేషంలో గ్రామాలు తిరుగుతూ, బ్రహ్మంగారి మఠానికి వచ్చాడు. అక్కడ ఈశ్వరమ్మ తన శిష్యులకు దేహపు నశ్వరత్వం గురించి బోధిస్తుండగా విని ఆమె వాదాన్ని ఖండించి, దీర్ఘాయువు గురించి చాటినాడు. తరువాత ఈశ్వరమ్మ గొప్పతనం గ్రహించి, ఆ కాళ్ళపై పడినాడు. వెంటనే ఆమె అతనిని ఎగువ రామాపురం వెళ్ళమని ఆజ్ఞాపించినది. గోళ్ళ బాబాజీ ఎగువ రామాపురంవెళ్ళి, ఈశ్వరమ్మ ఆజ్ఞప్రకారం సమాధి అవుతున్నాని చాటి, జీవ సమాధి అయినాడు. అతని సమాధి అచట ఇప్పటికీ పూజలందుకొను చున్నది.

ఈశ్వరమ్మ తాను సమాధి చెందే సమయం ముందుగానే తెలిపినది. ఆమె దాదాపు నూరేళ్ళ వయస్సులో సమాధి చెందినారు. రెండు రోజులు ముందుగానే ఆమె భక్తులు, శిష్యులు ఎన్నో ప్రాంతాల నుండి ఆమె 7-12-1803 నాడు మఠం బాధ్యతలు శిష్యుడైన సుబ్బయ్య కప్పగించి, సమాధి ప్రవేశించినది.

ఈశ్వరి నిన్నే నమ్మితి అనేగేయం బాగా ప్రచారం పొందినది. శ్రీ వీర బ్రహ్మేంద్రులవారి సమాధితోపాటు ఈశ్వరమ్మ సమాధిని కూడా భక్తులు సేవిస్తూ తరిస్తారు.

7. ఆదోని తిక్కల లక్ష్మమ్మ (1815-1993)

ఆంధ్రదేశంలో యోగులకు కొదవలేదు. ఆంధ్ర కర్ణాటక దేశాల ప్రజల కాశ్రిత జన కల్పవల్లిగా ప్రజల ప్రశంసలందుతున్న ఆదోని తిక్క లక్ష్మమ్మ చరిత్ర మనమిపుడు చదువుకుందాం. ఆదోని కర్నూలు జిల్లాలో ఒక చిన్న పట్టణం. ఇపుడు యాత్రాస్థలం. ఆదోనికి 7 మైళ్ళదూరంలో మూసానుపల్లెలో మాదిగ మంగమ్మ, బండెప్పలనే పుణ్యదంపతులుండేవారు. నిరాడంబరులు. కష్టజీవులు. పెద్దలను గౌరవిస్తూ పిన్నలను ఆదరిస్తూ ఎవరేం చెప్పిన విసుగు కొనక చేసిపెడుతూ కులవృత్తిలో ఆదాయం సంపాదిస్తూ మనుగడ సాగిస్తు న్నారు. అది వారికి దేవుడిచ్చినవరం. వారికి ముగ్గురు కొడుకులు ముగ్గురు కుమార్తెలు. వారిలో పెద్దమ్మాయే లక్ష్మి. బండెప్ప ఏపనిచేస్తున్నా మనసు మాత్రం ఆత్మ నాత్మ విచారంలో ఉండేది. నాలుకతత్త్వాలు పాడుతూ ఉండేది. లక్ష్మమ్మకు ఆపాటలు భ్రమరకీటకన్యాయమైనాయి. అన్నలతోను చెల్లెళ్ళతోను ఆటపాటలు ఆడుతూ పాడుతూ ఉండడం ఆవిడకు ఇష్టంకాదు. ఏకాంతంగా కూర్చునిరాగాలుతీస్తూ ఇష్టంవచ్చినట్లు తిరుగుతూ, తనలోతాను గొణు క్కుంటూ తిండిపై ఆసక్తిలేక తిరుగుతుండేది. తల్లి తండ్రులు ఇది చూసి కుమిలిపోయేవారు.

పెళ్ళితో మారుతుందని భావించినవారు దగ్గరలోని శిరుగుప్పి గ్రామంలో తగిన సంబంధం చూసి వివాహం చేశారు. తనకు పుట్టినిల్లు మెట్టినిల్లు సమానమేనని అత్తమామలు భర్త సంసారం వదిలి ఏకాంతంగా గంటలు తరబడి కూర్చునేది. తనలో తాను గొణుక్కుంటుండేది.అత్తమామలు ఆమెను భూతవైద్యుని వద్దకు తీసుకువెళ్ళారు. హనుమంతునికి దేవతలకు పూజాది కాలు నిర్వర్తించారు. పనిచేసినా, ఏం చేసినా మౌనంగా ఉండేది. ఏమైనా పెడితే తినేది. లేకపోతే ఊరుకునేది. పెట్టమని అడిగేది కాదు. సుఖ దుః ఖాలు, ఆశాపాశాలు, కోపతాపాలు, ఆవేశకావేశాలకు ద్వంద్వా తీతురా లైంది. విసిగిన అత్తమామలు భర్త తమ ప్రయత్నాలు మానుకుని తరువాత వదిలి వేశారు. నిరాదరణే లక్ష్మమ్మ పాలిట వరప్రసాదమైనది. రోగి పాలే కోరాడు వైద్యుడు పాలే ఇమ్మన్నాడు. ఇంకా కావలసిన దేముంది. లక్ష్మమ్మకు స్వేచ్ఛ వచ్చింది. బండప్పకు ఈ వార్త తెలిసి కుమార్తె సంసారం నిలిపేందుకు ప్రయత్నించాడు. ఫలితం లేకపోయింది. దిగులు కూడా పోయింది. అటు

పుట్టిల్లు ఇటు మెట్టినిల్లు కాక ఆదోని వచ్చి చేరింది. అప్పటికి ఆమె వయస్సు 20 ఏళ్ళే.

లక్ష్మమ్మకు ఊరు కొత్త అయినా భయపడలేదు. ఆమె నడిగేవారేలేరు. సందుల్లో గొందుల్లో చెత్తకుప్పల్లో పాడుబడ్డ బావులదగ్గర ఏదో వెదుకుతున్నట్లు, తనలో తాను గొణుక్కుంటూ గంటల తరబడి కూర్చునేది. ఎవరైనా ఏమైనా పెడితే తినేది, నిద్రాహారాలు, ఎండ, వాన, దేహాభిమానం వదిలి తిరుగుతుండేది. కొంటె పిల్లలు రాళ్ళురప్పలు విసిరితేభరించేది. ఏమనేది కాదు. క్రిమికీటకాదులు కుడుతున్నా వాటిని తీసివేసేదికాదు. నిర్వికార చిత్త మనసు నిస్పృహ, దేహాభిమానం విడిచి విశాల ప్రపంచం తనదేనన్న భావంతో ఆకాశమే పందిరి, సూర్యచంద్ర తారకలు చిరుదివ్వెలు. ఈ విధంగా గడుపుతున్న ఆమెకు ఒకదివ్యపురుషుడు దర్శనమిచ్చి చెట్టు నీడన కూర్చుండబెట్టుకుని హస్తమస్తక సంయోగంచేసి చెవిలో ఏదోచెప్పాడు. వెంటనే ఆమెకు సమాధి స్థితి వచ్చింది. ఇంతకాలం ఆమె వెదుకుతున్నదేదో దొరికింది. రాముని సన్నిధి సుఖమా అన్నట్లు రోజుల తరబడి సమాధిస్థితిలో ఉండిపోయేది. ఏదో ఎటోచూస్తూ పొగాకుకాడ నములుతూ ఉండేది. కసువు తొట్టెలవద్ద కూర్చోవడంవల్ల కసమలక్ష్మమ్మ అని పిలిచేవారు. ఏమేమిటో అర్థం పర్థంలేని మాటలు మాట్లాడటం. ఆమెకు తిక్క లక్ష్మమ్మ పేరు సార్థకం చేశారు. ఆమెపై కొందరు ప్రేమాభిమానాలు ఒలకపోసేవారు సైతం లేకపోలేదు. ప్రేమతోను, భక్తితోను ఆమెకు అన్నంపెట్టేవారు. ఆమె ఎంతో ఆప్యాయంగా అన్నంతినేది, ఆమె మహాయోగి అని, త్రికాలజ్ఞానురాలని నిగ్రహానుగ్రహ సమర్థురాలని గ్రహించారు. ఆమె మహిమలు తెలిపే సంఘటనలు కొన్ని జరిగాయి.

ఒకనాడొక వేశ్య మేళానికి వెడుతుంటే లక్ష్మమ్మ ఆమెను పట్టుకుని ఆమెజాకెట్టు చింపేసింది. ఇంటికిపొమ్మని గెంటింది. తెలియనివారు ఆమె పిచ్చిదనితిట్టారు. తెలిసిన వారు ఏదోకీడు అని శంకించారు. వేశ్య ఆడినా పాడినా ఏకభర్తృక. ఇది జరిగిన కొద్దిసేపటికి ఆమె భర్త మరణించాడని వార్త వచ్చింది. ఒక సంపన్నుడి భార్య బయటకు వచ్చింది. లక్ష్మమ్మ ఆమెను పట్టుకుని గోళ్ళతోగీరి మెడలోని హారాలు తెంచి వేసింది. భయపడిన ఆమె లోపలకువెళ్ళి భర్తకు చెప్పింది. ఆ యజమాని ఆమెకు తగినశాస్తి చేయమన్నాడు. ఆ నౌకరు ఆమె జుట్టు పట్టుకుని ఈడ్చి ఆమెను కూలద్రోసినాడు.

అపుడు లక్ష్మమ్మ ముఖం నుండి రక్తం కారింది. ఆమె కోపంతో చురచుర చూస్తూ నీకొంపకూల అంది. అంతేవాడు ఇంటికి చేరేసరికి ఇంటిలోని భార్యాపిల్లలు ఎక్కడికో పారిపోయారు. సంపన్నురాలి భర్తపోయినాడు. ఆమె పసుపు కుంకుమలు నిండుకున్నాయి.

ఒకసారి ఆవూరిలో కుండపోతగా వర్షంకురిసింది. ఒకనీటి కాలువలో ఆమె కూరుకుపోయింది. ఆమెకోసం ఎదురుచూసే భక్తులు ఆమెకోసం ఎదురుచూసి అన్నిచోట్ల వెదికి వెదికి వేసారిపోయారు. మూడవనాడు కాలువలో శవంలా ఉన్నఆమెను బయటకు తీసి మరణించిందని ఏడవసాగారు. చుట్టుచూసి ఆమె పకపకా నవ్వింది. మూడుదినాలు కాలువలో కూరుకుపోయి సమాధిస్థితిలో ఉందని గ్రహించి ఆశ్చర్యపోయి ఆమె ఎంత శక్తివంతురాలో గ్రహించారు. ఇపుడున్న మఠానికి ఎడమవైపున కసుమ దొడ్డి మాత్రం ఉంది. అక్కడే లక్ష్మమ్మ ఎప్పుడు కూర్చునేది– మరోసారి గస్తీ తిరిగే సబ్ ఇన్‌స్పెక్టర్ అక్కడకు వచ్చి అమ్మ శరీరం కాళ్ళు చేతులు మొండెం విడివిడిగా ఉండడం చూసిభయపడి స్టేషన్‌లో కూర్చుని జరిగినదానికి చింతిస్తూ హత్య చేశారని భావిస్తూ సిబ్బందికి ఆదేశించాడు. అపుడు అక్కడకు వచ్చిన వారికి అమ్మ మామూలుగానే కసువుదొడ్డి వద్ద కూర్చున్నది వారాశ్చర్యపోయి తమ సబ్ఇన్‌స్పెక్టర్ గారికి చెప్పారు. ఆయన పరుగు పరుగున వచ్చి ఆమెకు నమస్కరించాడు.అమ్మ ఖండయోగం చేసిందని అతనికి త్వరలో ఉన్నత పదవివస్తుందని తెలిపింది.

ఆమె మహత్యం ఆదోని నగరం అంతా వ్యాపించింది. చుట్టు పక్కలకు కూడ వ్యాపించింది. ఎంతో మంది జనులు తమ బాధలు తగ్గించుకునేందుకు ఆమెదగ్గరకు రాసాగారు. ఎవరెటువంటివారో చెప్పేది దుష్టులను దూరంగా తరిమేసేది. కొన్ని సందర్భాలలో చావగొట్టేది. దీనులు,హీనులు, నిరపరాధులు ఆమెకు పూలమాలలువేసి హారతులిచ్చి అలంకారాలు చేసేవారు. వారి వారి కర్మానుసారం వాటిని స్వీకరించేది. కొన్నిటిని తిరస్కరించేది– ఆమె చేతులతో తీసుకుంటే వారికెంతో మేలు జరిగేది. తిరస్కరించిందో ఎన్నో బాధలు కలిగేవి. ఆమెకు కొన్నిదినాలలో బాధించినవారు కలరాపాలైనారు. కొందరు మరణించారు. అందరూ ఊరు విడిచినా ఆమె విడువలేదు. ఆ కసువు తొట్టె దగ్గర తిన్నెపై కూర్చునేది. అనావృష్టి ఏర్పడితే రైతులు అమ్మకు అలంకరించి వైభవంగా ఊరేగింపు జరిపితే బ్రహ్మాండంగా వాన

కురిసేది. ఆమెకు దూరదృష్టి, పరచిత్తజ్ఞానం, దూరశ్రవణం ఉండేవి. వీటన్నిటితోపాటు భవిష్యత్ జ్ఞానము ఉండేది. వచ్చేపోయే వారిని చూస్తూ వారి భవిష్యత్తును వారు వినేట్లుచెప్పేది. కోర్టుకు పోయేవారిని ఇపుడే పోనీ వెంటవస్తుంది. అనేది దానితో కోర్టుతీర్పు అనుకూలంగావచ్చేది ప్రతికూలమైతే తలమరోవైపుకు తిప్పిచెప్పేది. ఒకవ్యక్తి భార్య ఎవరెన్ని చెప్పినా వినక పుట్టింటికి పోయింది. అమ్మ ఆ విధంగా చెప్పగానే అతడు అత్త వారింటికి వెళ్ళాడు-అతని భార్య అతనితోపాటు అత్తవారింటికి వచ్చింది. దొంగ చాటుగా పోయే విటులను అదీసందు పొండి అంటూ అరిచేది. ఆ విటులూ సిగ్గుతో తలవంచుకుని వెళ్ళిపోయేవారు. పెండ్లివిషయమై అమ్మను అడిగేవారు. ఒకానొక సందర్భంలో పిల్లఏడుస్తుందిరా అంది. పెళ్ళయిన ఐదునెలలకే వైధవ్యం ప్రాప్తించింది. అశుభాలు చెప్పాల్సి వచ్చినపుడు తలమరోవైపు తిప్పి నర్మ గర్భంగా చెప్పేది. అవి అందరికీ అర్థమయ్యేవి కాదు. ఎవరైనా మృష్టాన్నాలు తెస్తే కొందరివే గ్రహించేది- ఆగ్రహించినవారికి భుక్తశేషాన్ని ప్రసాదంగా ఇచ్చేది. ఆమె పడుకున్నచోట వర్షం పడేది కాదు. ఒక్కోసారి ఆమె నిర్వికల్ప సమాధిలోకి వెళ్ళిపోయేది- చీకటిగా వున్నపుడు ఆమె జోలపాటలు, కోలాటం పాటలు, తత్వాలు ఎంతో మధురంగా పాడుతూ తన్మయురాలయ్యేది- హనుమక్క, పాపమ్మ అనుఇద్దరు ఎప్పుడు సేవచేస్తూ ఉండేవారు-రాబోటి వీరణ్ణ, తుంబళం, గుత్తిలక్ష్మయ్య, బళెకల్లు నరసప్ప మొదలైనవారు ఆమెకు సదా సేవ చేస్తూ ఇహపరాలు పొందారు. వీరేకాక కుండి మున్నిరాసింగ్, అరికేరి శివణ్ణ, చాకలి పాపణ్ణ అనే ముఖ్యశిష్యులు కలరు.

శాలివాహన శకం 1833 శ్రీముఖ నామ సంవత్సరం వైశాఖ బహుళ సప్తమి మంగళవారం ఉదయం 7-8 గంటల మధ్య అమ్మ తన దేహం చాలించారు. కొంత మంది సమాధికి అడ్డుచెప్పగా లక్ష్మమ్మ వారి అందరిని నోటమాట రానీక వారిచే తన పనులు చేయించుకున్న మహనీయురాలు. సమాధి ఆదోని పట్టణములోని ఒక ప్రాంతంలో ఒక మందిరం నిర్మించారు. ప్రతి శుక్రవారం విశేష పూజలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు రథం ఊరేగింపు జరుగుతుంది. రాదోటి రామయ్య ధర్మకర్తృత్వంలో ప్రతి ఏట ఉత్సవాలు జరుగుతున్నాయి. **కర్నూలు పట్టణము నుండి ఆదోనికి బస్సు సౌకర్యము కలదు.** అమ్మకు 500 కె.జి.ల

వెండితో రథము, ఊరేగింపు కొరకు చేయించినారు. సుమారు 35 లక్షల ఖర్చుతో కూడినది. అమ్మ విగ్రహము 30 కె.జీల వెండితోను, 1 కె.జీ.తో బంగారములో కిరీటము భక్తులు చేయించినారు. కేవలం మే నెలలో జరుగు అమ్మ ఆరాధనకు సుమారు 1 లక్షరూపాయలు గురు దక్షిణగా భక్తులు సమర్పిస్తారు. సంవత్సరము మొత్తము కేవలం 50,000 ఆదాయము ఉన్నది.

ఆదోని తిక్కలక్ష్మమ్మ క్షేత్రమునకు బస్సు మార్గములు

1. కర్నూలు నుండి 103 కి.మీ. దూరములో ఉన్నది.
2. విశాఖ నుండి 804 కి.మీ.
3. కడప నుండి 303 కి.మీ.
4. విజయవాడ నుండి 423 కి.మీ.
5. గుంటూరు నుండి 390 కి.మీ.
6. కాకినాడ నుండి 650 కి.మీ.
7. హైదరాబాదు నుండి 313 కి.మీ.

ఆదోని లక్ష్మమ్మ క్షేత్రమునకు రైలు మార్గములు

ముందుగా ఆదోని స్టేషన్‌కు చేరుకోవాలి.

1. రాయలసీమ ఎక్స్‌ప్రెస్
2. నాగర్ కోయల్
3. కన్యాకుమారి
4. లోకమాన్యతిలక్
5. కర్నాటక
6. ఉద్యాన్
7. చెన్నై ఎక్స్‌ప్రెస్
8. ముంబాయి
9. నాంధేడ్
10. రాయచూరు ప్యాసింజర్
11. గుంతకల్లు పాసింజర్
12. గుల్బర్గా పాసింజర్

ప్రధాన పండుగలు :

1. ఆదోని పట్టణమునుండి ఒకగంటలో మంత్రాలయంచేరవచ్చును.
2. ఆదోనిలోని జుమ్మామసీదును శుక్రవారం దర్శించగలరు.
3. ప్రతి శుక్రవారం అమ్మవారికి వైభవముగా పూజలు నిర్వహించబడును
4. అమ్మవారి ఆరాధన 1833 శ్రీ ముఖనామ సంవత్సరము వైశాఖ బ. సప్తమి మంగళవారం ఉ॥ 7 గం॥ నుండి 8 గం॥ మధ్యలోజరిగినది.

8. సొరకాయలస్వామి (1700-1902)

నారాయణవనం తొండమాన్ చక్రవర్తుల రాజధాని. శ్రీనివాసుని వివాహం జరిగినప్రదేశం. మామగారి కోరికమేరకు అక్కడ కళ్యాణ వెంకటేశ్వరుడుగా పద్మావతీసహితుడై వెలుగొందుతున్నాడు. ఈ నారాయణవనం సిద్ధులకు యోగులకు నివాసస్థానం. ఆ వనంలో తపస్సుచేసి 1902లో సిద్ధిపొందిన సొరకాయలస్వామి ఎక్కడివాడో ఎక్కడ పుట్టారో ఎవరికి తెలియదు. 1902లో సొరకాయలస్వామి మద్రాసు వచ్చినపుడు వియతిరాజు నాయుడు ఇంట్లో బసచేశారు. ఆయన అక్క సుబ్బరామమ్మ వయస్సు అడిగితే 500 ఏళ్ళని చెప్పాడు. మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళై పుత్తూరులో 12వ శతాబ్దము మధ్యభాగంలో కట్టించిన సత్రంలో స్వామివారి ప్రస్థావన ఉన్నట్లు కథనం. దీనినిబట్టి ఈయన 1700లో జన్మించినట్లు చారిత్రకనిర్ణయం. ఆయన తిరుపతి సమీపంలో ఒకనిరుపేద గొల్లకుటుంబంలోపుట్టి దారుస్వామి పేరుతో గొర్రెలు మేకలు మేపేవాడు అపుడు ఒక యోగి ఆయనకు మంత్రోపదేశం చేశాడు. అపుడు ఇహలోకబంధాలు విడివడి నాయనిజనశృతి. పరిసరగ్రామాలలో సంచరించేడివారు. ఎక్కువగా అడవులలో ఉండి గ్రామాలలోనే భిక్షమెత్తుకునేందుకు వచ్చేవాడు. సమకాలీనులు పిచ్చివాడన్నారు. భుజాన గుడ్డలమూట, నెత్తిన పెద్దతలపాగా, మోకాళ్ళవరకు కట్టిన చిరుగులపంచపీలికలతో, రెండు కుక్కలు, భుజాన కావడి (ఒకవైపు మలమూత్ర కుండ, రెండవవైపు సొరకాయ బుఱ్ఱలు) గంగిరెద్దు వేషంలో తిరుగుతుంటే మామూలువారు పిచ్చివాడన్నారు. మహిమలు ప్రకటితమవుతూ ఉంటే సొరకాయస్వామి అన్నారు. ఉన్నచోట తప్పని సరిగా అగ్ని హోత్రం వెలిగిస్తుండేవారు.

సొరకాయలస్వామిది పొట్టి విగ్రహం, జడలు కట్టినజుట్టు, పొడవాటి గడ్డం చివరచూడ చిక్కని కనుబొమ్మలు, వజ్రాలవలె మెరిసే కన్నులు, గంభీరముతో మునిగిన ముఖం, చింపిరి వేషంలో ఉన్నా బ్రహ్మవర్చస్సు కురుపించే కనులు మానవాతీత శక్తిని ప్రసరించే మాటలు నర్మగర్భమై ఎవరికి అర్ధమయ్యేవికాదు. ఎక్కువకాలం ఏకాంత వాసంలో ఉండేవాడు. అప్పుడప్పుడు బాధితులగోడువిని ప్రేమచూపేవాడు. సాధ్యంకాని రోగ బాధితులకు మెంతులుగాని, ఆకులు, అలములనిచ్చి బాగుచేసేవారు.

భవిష్యత్తులో ముప్పువచ్చేటట్లయితే ముందుగా హెచ్చరించేవారు. వారికి గుండె ధైర్యం కలిగించేవాడు. బలీయమైతే కన్నీరుకార్చేవారు.

ఆయన సంప్రదాయమేదో తెలియదుకాని నిత్యం ధుని వెలుగుండేది. వారివారి సంప్రదాయన్ని అనుసరించి ఆయన నొసట బొట్టుపెట్టేవారు. ఆయన నీతులు ఉపదేశించేవారు. మానవులకేకాక పశుపక్ష్యాదులపై దయా దాక్షిణ్యాలు చూపేవాడు. అందరినీ ఒకేమాదిరిగా చూసేవాడు. భక్తులు తెచ్చిన ప్రసాదాలు అందరికి పంచేవాడు. యోగవిద్యారహస్యాలను యోగ్యులకే బోధించేవాడు. కలుపుగోలుతనం, గాంభీర్యం, మూర్తీభవించిన మూర్తి త్రికాలవేది. ఒక్కొక్కప్పుడు కోపతాపాలు ప్రదర్శించేవాడు. అపుడే ప్రశాంత చిత్తుడయ్యేవాడు. ఎంతదూరమైనాకాని నడచివెళ్ళేవాడు. జీవితంలో ఎక్కువభాగం నాగులాపురం, నారాయణవనం మధ్యనే తిరిగేవాడు. చివరలో చెన్నపట్టణానికి నాలుగుసార్లు వెళ్ళారు. భక్తులు శిష్యులు ఆయనను స్వామి అని సంబోధించేవారు. మిగతావారు సొరకాయలతాత అని పిలిచేవారు. యోగులు,సిద్ధులను, లోకులకు పిచ్చివారనిపిస్తారు. ప్రాజ్ఞులు వారిని గుర్తించి లోకానికి తెలియజేయటంలో వారి గొప్పతనం తెలుస్తుంది. సొరకాయలస్వామి గొప్పసిద్ధపురుషులని లోకానికి చాటింది. ఉద్యోగరీత్యా నారాయణవనంలోవున్న ఎన్.రత్నసభాపతిపిళ్ళై అనే ఇంజనీర్ స్నేహితులు, నారాయణ స్వామినాయుడు, చెంగల్వరాయ మొదలియార్, సుందరసుబ్బారాయుడు మొదలియార్ ద్వారా వారికి స్వామి పరిచయమైనాడు. నాటి నుండి వారు స్వామిభక్తులైనారు. చెంగల్వరాయ మొదలియార్ చివరిదాకా ఆయనను సేవించిన అనన్యభక్తుడు. ఒకనాడు మొదలియార్ స్వామిని వెన్నంటి ఒక అడవికి చేరాడు. అక్కడొకలింగానికి స్వామి ప్రదక్షిణ చేస్తూ స్వామి తాము పట్టుకున్న కుక్కలతాడు మొదలియార్ చేతికిచ్చాడు. తాడుకట్టిన కుక్క తన సమీపాన రెండుసార్లు కనిపించి అప్పుడే చాలదూరాన కనిపించడంతో ఆయన ఆశ్చర్యపోయినారు. నేను తూర్పుకు పోతాను మీరు పడమరకుపోండి అన్నారు స్వామివారికి వెంటనే అర్థంకాలేదు. రెండు దినాలలో వారికి చిత్తూరు బదిలీ అయింది.

సొరకాయల స్వామి ప్రదర్శించిన లీలలు మహిమాన్వితమైనవి. అవి దయకు నిదర్శనములు, ఆయన అన్నిప్రాణులను ఒకేమాదిరిగా చూసేవారు. ఎవరైనా పశువులను కొడుతుంటే బిగ్గరగాఅరచి దగ్గరున్న వారిని పరిగెత్తించి

హింసను ఆపించేవారు. ఆ జంతువుల పూర్వకథలు చెప్పేవారు. ఒక కుక్కనుచూపి ఇతడు ఒకగొల్లవాడు నాతోపాటు పశువులు మేపేవాడు. ఇద్దరం సహపశుకాపరులం పాపం ఇతడిట్లా అయినాడు అని బాధపడ్డారు. ఒకసారి సమీపారణ్యంలో తిరుగుతూఉంటే ఒక మేకపిల్ల కుంటుతూ ఉంటే దానికి కట్టుకట్టి బాగయ్యేదాకా తనదగ్గరే ఉంచుకున్నారు. మరోసారి కాలు విరిగి గాయపడ్డ గాడిదకు కట్టు కట్టి నెలరోజులు తన వద్దే ఉంచుకున్నారు. ఒకసారి వాడు తిండిలేక మాడిపోతున్నాడు అని చెంగల్వరాయ మొదలియార్‌తో వాడికి ఏదైనా పెడదాం అని బయలుదేరి వెళ్ళాడు. ఒక వాకిలి ముందు ఆగారు స్వామివారు. ఒక ఎద్దునుచూసి దానికోసమే వచ్చానని చెప్పి ఇంటియజమానిని లేపి అతడు వచ్చి కొన్నిదినాలనుండి ఆ ఎద్దు గడ్డితినడంలేదని చెప్పాడు. స్వామి ఎద్దుచుట్టూ తిరిగి గడ్డితినమని ఆజ్ఞాపించాడు. వెంటనే అది గడ్డి తిని నీరు త్రాగింది. స్వామి అనాథలను, దీనులను, హీనులను, రోగులను ఆకట్టుకొన్న సంఘటనలు ఎన్నో, ఒకసారి చీము నెత్తురుకారుతూ దుర్వాసనతో ఉన్న స్త్రీరోగికి స్వామి ఆమెపుళ్ళకు నువ్వుల నూనెరాచి తనకు తినడానికిచ్చిన మంచి ఖాద్యపదార్థాలనుఇచ్చి ఆమెను స్వస్థురాలిని చేశాడు. మద్రాసు ముల్లాసాహెబ్ వీధిలో మాణిక్యమ్మాళ్ అను భక్తురాలు భయంకర వ్యాధితో బాధపడుతుండగా ఆమె నారాయణవనంలో స్వామి వద్ద కొన్ని రోజులున్నది. ఒకనాడు స్వామి ఆమెకు పిడికెడు అన్నం పెట్టారు. వారంరోజుల్లో రోగం నయమైంది. 1876-77లో వచ్చిన కరువు సమయాన ఆయనచుట్టూ 15-20 మంది పిల్లలుండేవారు. ఆయన వారికి తినిపించి తరువాత ఆయన తినేవారు. ఒక వేసవినాడు మిట్టమధ్యాహ్నం ఒకవృద్ధస్త్రీ తన మనమరాలిని వెంటబెట్టుకు వచ్చింది. ఆమెకు తీవ్ర జ్వరం, గొప్పవైద్యులు సైతం పెదవి విరిచారు. స్వామి పిల్లపై జాలితలచి తాము కూర్చున్నచోటునుండి ఇంత మట్టితినిపించారు. అంతే రెండు నెలల్లో రోగం రూపుమాపి సంపూర్ణారోగ్యం కుదిరింది.

స్వామివారికి పంచభూతాలపై కూడా అధికారం ఉండేది. అవసరమైనపుడు అధికారం చేసేవారు. ఒకసారి మద్రాసు నుండి పార్థసారధి నాయుడు అనేభక్తుడువచ్చి వేరొక గ్రామంలో సొరకాయ స్వామిని దర్శించి నారాయణ వనం తీసుకువెళ్ళేందుకు బండి కట్టించాడు. బండి బయలుదేరే సమయానికి వర్షంవచ్చే సూచనలు కనిపించాయి. బిడ్డలొస్తున్నారు తడవనీయకమ్మా

అన్న మాటలు వినపడ్డాయి. స్వామితో భక్తులిద్దరు బండిలో కూర్చున్నారు. మొదలియార్ బండి వెనుక నడుస్తున్నాడు. కొంతదూరం పోయిన తరువాత చుట్టు కుండపోతగా వానకురుస్తున్నా మొదలియార్ పైన ఒక్క చుక్కవాన కూడా పడలేదు. చిత్రం వారు నారాయణవనం చేరే దాకా నీరొక్కచుక్కైనా పడలేదు. ఒకరోజు మొదలియార్ నారాయణవనంలో పడుకుంటే దోమలు కుట్టి నిద్రపట్టలేదు. స్వామి"ఏమిటి"అనిప్రశ్నించారు. దోమలు కడుతున్నాయని మొదలియార్ సమాధానం చెప్పాడు. స్వామివారు కాలిపైకాలుపెట్టి కుడిచేతిని అటుఇటు తిప్పి ఒక వృత్తాకారంలో చుట్టారు. ఆ తరువాత ఒక్కదోమైనా కుడితే ఒట్టు మొదలియార్ హాయిగా నిద్రపోయినాడు. మద్రాసు నుండి ఒకపెద్ద మనిషి నారాయణవనంవచ్చి పేదలకు అన్నదానం చేయ సమకట్టి వంటలు చేయించసాగాడు. చెట్టి భార్య ఉన్నట్లుండి చనిపోయింది. మైల పడిందని స్వామికి దాత మొరపెట్టుకున్నాడు. అప్పుడు స్వామి మరణించలేదు చూసిరమ్మన్నాడు ఆమె మరణించలేదు. అరగంటైన తరువాత వంటలన్నీ చేయించి స్వామి చెంతకు తరలించగానే ఆమె మరణించింది. స్వామి వారికి ప్రకృతిపై అధికారముందని తెలిసిపోయింది. మద్రాస్ స్మాల్‌కాజస్ కోర్టుబెంచ్ క్లర్కు వి.యతిరాజులు నాయుడు తండ్రి మేనమామలు స్వామివారి ప్రియభక్తులు. ఒకసారి వారు తమ తోటలో తిరుగుతుండగా నాగుపాము కరచింది. నాయుడుగారు స్వామిని ప్రార్థించసాగారు. స్వామి వారు కనిపించి వీపుపై తట్టినారు. విషం మందులు, మంత్రాలు లేకుండానే తగ్గిపోయింది.

స్వామివారు తమ శక్తులను పరోపకారానికుపయోగించారు. ఒకసారి కీలనగరంలో మొదలియార్‌తోపాటు ఒక ఇంటి ముందు ఆగి ఇంత అన్నం పెట్టమన్నారు. కామాక్షి అన్నం పెట్టు అన్నారు. ఆమె చింపిరి జుట్టుతో బయటకు వస్తే అన్నం పెట్టమన్నారు. అన్నం లేదు పొమ్మన్నది.కూరైనా పెట్టమన్నారు? కూరలేదు? గీరలేదు పొమ్మన్నది. స్వామి వారు నవ్వుతూ నువ్వు మంచి కూర వండుకుని మాకులేదని చెపుతావా? అని పలుకగానే అతని సర్వజ్ఞత్వానికి ఆశ్చర్యపోయి ఇంతకూరపెట్టి క్షమాపణ వేడింది. పాపయ్య చెట్టి ఇంటికి భిక్షకుపోతే ఒక మినపరొట్టె తెచ్చిపెట్టాడు. స్వామి 18 రొట్టెలుంచుకుని నాకు ఒక్కటే పెడతావా అని గద్దించాడు. చెట్టి లోపలకు వెళ్ళి లెక్కపెట్టగా18ఉన్నాయి. ఆశ్చర్యపోవడం చెట్టిగారి వంతైంది. నారా

యణవనంలో మొదలియార్‌తో స్నానం చేస్తూ ఒక్కసారిగా చెలికాడుపోయాడే ఏం చేసేది అని వగచాడు. మొదలియార్‌కు ఏమి అర్థం కాలేదు. తరువాత మద్రాస్‌కు 70 మైళ్ళ దూరంలో తోభాస్వామి శిష్యుడు మరణించాడు అని తెలిసింది. ఈమహాత్ముని సమాధి ఆయన శిష్యుడు కన్నుకుట్టి స్వామి సమాధులు తిరువత్తియార్ లోదు స్థితిలో ఉన్నాయి. సొరకాయల స్వామి కుప్పంలో తిరుగుతుండగా నారాయణస్వామి మొదలియార్, తోక నారాయణ స్వామినాయుడు వెళ్ళిదర్శించారు. వారికాగ్రామంలో ఎక్కడ పాత్ర దొరక లేదు. ఇదిచూసి స్వామి ఆఇంట్లోకి వెళ్ళి పాత్రఅడగండి. ఆమె లేదన్నా మరల అడగండి మీరే చూసుకోండి అంటుంది. అటకమీద వున్న పాత్ర సంగతి ఆమెకు తెలియదు. ఆ ముసలమ్మను ప్రాధేయపడి అడిగితే మీరే చూసుకొండన్నది. ఇంటిలో అటకపైకివెళ్ళి ఆపాత్ర తీసుకువచ్చి వండు కున్నారు. ముసలమ్మ ఆశ్చర్యపోయింది. ఒకసారి కళ్యాణ వెంకటేశ్వరస్వామి రథం బాగుచేయడానికి పెద్ద కొయ్య కావలసి వచ్చింది. అడవిలో వారెంత వెదికినా దొరకలేదు. స్వామి అడగగానే ఇంకో స్థలం గుర్తు చెప్పి అక్కడ వెదకమన్నాడు. అక్కడంతా వారిదివరకు వెదికినదే.

ఆశ్చర్యం వారికక్కడ కావలసిన చెట్టు దొరికింది. అది స్వామివారి మహిమే అంటూ పొగిడారు. ఆ సమీప గ్రామంలో మంగమ్మ, ఆమెతల్లి స్వామివారివద్దకు వచ్చారు. మంగమ్మ స్వామికి ఎంతో ప్రియతమ భక్తురాలు. తల్లికి చివరిఘడియలలో స్వామివద్ద మరణిద్దామన్న కోరిక. ఆ కోరికతో ఆమెఅక్కడకు వచ్చింది. స్వామి అక్కడలేరు. తల్లికి స్పృహ తప్పింది. మంగమ్మ స్వామిని ప్రార్థించింది. స్వామి ఆమె క్షణంలో తీర్థమిచ్చారు. సంతృప్తితో ఆమె మరణించింది అందరూ అదిచూసి ఆశ్చర్యపోయారు.

దయ్యాలు, భూతాలు పీడించిన వారిని కూడా స్వామియోగ శక్తితో స్వస్థపరిచారు. స్వామిదర్శనంతో గ్రహపడీలు,దయ్యాలు,భూతాలు వదలి పోయేవి. బ్రహ్మరాక్షసులు పారిపోయేవి. ఒకరోజు చుట్ట కాల్చుకుంటున్న స్వామి వద్దకు ఐదుగురు వ్యక్తులు ఒకయువతిని తీసుకువచ్చారు. ఎంతో కాలంనుండి దయ్యం పీడిస్తున్నది. ఆమె ఎందుకు వచ్చిందో మొదలియార్‌ని అడగమన్నారు. మొదలియార్ అడగగానే స్వామి పిలిస్తేగదా వచ్చింది అని గద్దించింది. చుట్టుజనంమూగారు స్వామి లేచి విడిచి పోతావా లేదా అని గర్జిస్తే కాళ్ళబేరానికి వచ్చింది. స్వామి విభూతిఇచ్చారు. ఆ యువతి మన

స్పృహలోకి వచ్చింది. మరొకసారి బ్రహ్మరాక్షసి పట్టిన యువతిని రక్షించారు. మొదట్లో ఆ యువతి స్వామిని తూలనాడింది. స్వామి పట్టించుకోలేదు. ధునిలో కట్టెలు వేయసాగాడు. మంటలు పెరిగిన కొద్ది ఆమె ఆర్భాటం తగ్గింది. కొన్నిదినాలు ఆ విధంగా సాగిన తరువాత సొరకాయల స్వామి నన్ను కాల్చి చంపుతున్నాడు వెళ్ళిపోతాను నేను వెళ్ళిపోతాను అంది. ఆమె మూర్ఛపోయింది. మద్రాసులో స్వామి ఐస్‌హౌస్‌లో వీధిలో బసచేసి ఉండగా ఒక స్త్రీ అర్థంపర్థంలేని మాటలతో 80-90 పౌన్ల బరువుగల రాతిని మోస్తూ తిరుగుతుండేది. ఒకరోజు పెద్దదుంగ తీసుకుని స్వామి వద్దకు వచ్చింది. స్వామి తింటున్న ముద్దపెట్టి తమ పాత్రలోని నీళ్ళు పోసినారు. ఆమె స్పృహతప్పిపడిపోయింది. 15 నిమిషాల తరువాత లేచింది. దయ్యం పారి పోయింది. రామరపాకం అనే ఊరిలో నల్లత్తూర్‌మును స్వామి శాస్త్రి అన్న మంత్రవేత్త ఉండేవాడు. ఆయనకు వ్యతిరేకంగా ఏమైనాచేస్తే ఇంతే సంగ తులు. స్వామి చుట్ట ముట్టించుకోవడానికై అగ్గి పుల్లగీస్తే ఆరిపోయింది. ఇంకొకటి గీశాడు. అది ఆరిపోయింది. స్వామి అటుఇటు చూశాడు. మును స్వామి శాస్త్రికనిపించాడు. పరిస్థితి గ్రహించాడు. అంతట స్వామి ఛీ! కుక్కా! అక్కడే ఉండు అంటూ శాసించి మరోపుల్లతో చుట్టముట్టించుకుని వెళ్ళి పోయాడు. శాస్త్రి అలాగే నిలబడిపోయాడు. అన్నం నీళ్ళు లేవు. నడివీధిలో నిలబడిపోయాడు. ఆయన బంధుమిత్రులు స్వామి వద్దకు వెళ్ళి క్షమాభిక్ష వేడుకున్నారు. స్వామి అనుగ్రహంతో తిరగగలిగాడు. మంత్రశక్తులు మంట గలిశాయి.కార్వేటినగరి టి.వి.సుబ్రహ్మణ్య అయ్యర్ ఒకసారి 1833లో కార్వేటి నగర మహారాజుల ఆజ్ఞల మేరకు మేడం బ్లారెట్స్కీ కర్నల్ ఆల్కాట్ల అను ఆమెను స్వామి వద్దకు తీసుకువెళ్ళారు. స్వామి వారిని చూసి ధార్మికరంగంలో ఇంతవరకు నల్లకాకులే సేవ చేస్తుండేవి. ఇపుడు తెల్లకాకులు సహకరిస్తున్నాయి అన్నారు. పనిమీద ఎదురింటికి పోయిన అయ్యర్‌ను తేలుకుట్టింది. అయ్యర్ బాధతో స్వామిని వేడుకున్నాడు. ఇంత అవుపేడ రాయగా తక్షణం తగ్గింది. పాశ్చాత్యులు స్వామి మహిమకు ఆశ్చర్యపోయారు. ఏ మందులు తిన్నా నయం కాని రోగంతో బాధపడుతున్న అయ్యరు స్వామిని ఆశ్రయించగా స్వామి తన చేతిలో ఆకువక్క తినిపించగా రోగం పూర్తిగా నయమయింది.

1893దాకా స్వామి నారాయణవనం దాటిపోలేదు. 1893లో రత్న సభాపతి పిళ్ళైకూతురు పెళ్ళికి మద్రాసు వెళ్ళారు. అది వేసవికాలం పెళ్ళికొడుకు టి.భక్తవత్సలం 09-08-1802లో తన మామగారి ఆదేశంతో స్వామి సమాధి చెందిన తరువాత భక్తుల అనుభవాలను సేకరించి 1911లో 'ది సేజ్ ఆఫ్ నారాయణవనం' అన్న గ్రంథాన్ని ప్రచురించారు. స్వామివారు 1892-1902 మధ్య నాలుగుసార్లు మద్రాసువెళ్ళి వచ్చారు. స్వామివారిని దర్శించడానికి పోలీసు బందోబస్తు కావలసి వచ్చిందంటే ఆయన శక్తి ఎటువంటిదో గ్రహించవచ్చు. మొదటి ప్రయాణంలో మాతమ్ముడు వస్తు న్నాడు. అనిపెద్ద కేకపెట్టినాడు, కొన్ని నిమిషాల తరువాత కన్ను కుట్టి స్వామి అనే మరోమహాత్ముడు స్వామిని దర్శించి వెళ్ళాడు. రెండవసారి ముస్లిం మహాత్ముడు ఎదురైనాడు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా మాట్లాడు కున్నారు. నవాబుల వారసుడని గ్రహించి స్వామి ఆయనను అభినందించి పూలు,పళ్ళు సమర్పించారు. మద్రాసు నగరంలో స్వామి చూపిన మహిమలు అన్ని ఇన్ని కాదు. ఒకసారి అరకముదనాయుడు వీపులో రాచపుండు లేచి బాధపెడుతుంటే డాక్టర్లు శస్త్రచికిత్స చేయాలన్నారు. ఆయన స్వామికి మొక్కు కుంటే ఎదురుగా వున్న మొక్కచూపి రావిపసరు పూయమన్నారు. అంతే ఆ పసరు పూయగానే పుండు తగ్గిపోయింది. డాక్టర్లు ఆయన మహత్యాన్ని కొనియాడారు. దివాన్ బహదూర్ రాజరత్న మొదలియార్ కూతురు తీవ్రంగా జబ్బుపడింది. డాక్టర్లు ఆశవదులుకోమన్నారు. స్వామి వద్దకు తీసుకురాగా ఆమె బ్రతుకదని చెప్పారు. రెండు దినాలకే మరణించింది. ఒక పేదరాలు దూరానగల చెరువులోపడి మరణిద్దామనుకుంటే స్వామి ఆ అమ్మాయిని కాపాడారు. 1901లో వేణుగోపాలనాయుడు సోదరుడు రాజగోపాల నాయుడు తీవ్రమేహవాతంతో మూడు నెలలుగా మంచంలో ఉన్నాడు. వారంలో యూనివర్సిటి పరిక్షలు, డాక్టర్లు పరీక్ష వ్రాయలేడన్నారు. స్వామి తానే రోగి ఇంటికి వెళ్ళి అతని కాళ్ళు పట్టుకుని వేపాకునూరి కట్టమన్నాడు. మూడవనాటికి నొప్పులు తగ్గి ఏడవనాడు పరీక్ష వ్రాసినాడు. సాధారణ పదార్థాలతో అసాధారణ రోగాలను కుదిర్చేవారు. అది ఆయన మహిమ.

ఆయనకు తన కార్యం అయిపోయిందని తెలుసు. రత్నసభాపతి భార్య నాలుగుమాసాలకు ముందే మరల మీ దర్శనం ఎప్పుడు అంటే స్వామి ఛాయాచిత్రం ఇచ్చారు. ఆమె మనస్సు చివుక్కుమంది. తన సమాధి స్థలాన్ని

చాలాకాలము ముందే ఎన్నుకున్నాడు. చివరిసారి మద్రాసువచ్చి వారం రోజులుండి తనను సేవిస్తున్న పురుషోత్తమనాయుడితో ఒకక్షణం కూడా ఇక్కడ ఉండొద్దు.... వద్దు వద్దు అంటూ నారాయణవనం చేరారు. మద్రాసు భక్తులెవరిని రావద్దని శాసించారు. భక్తులు సాగనంపుతుంటే రైల్వే అధికారులు హేళన చేశారు. మెయిల్ 6గంIIలకు బయలుదేరాలి. స్వామిపెట్టెలో ఎక్కి కర్రను నిలువగా పుచ్చుకుని కూర్చున్నారు. ఎంతసేపటికి బండి కదలలేదు. కొత్త ఇంజన్ వేశారు. అదీఅంతే, స్వామికనులలో కొంటెతనం తొంగి చూసింది. కర్రనేలమీద పెట్టారు. రైలు కదిలింది. అసలు కారణం తెలుసుకున్న స్టేషన్ అధికారులు స్వామివారిని క్షమాపణలు వేడుకున్నారు.

స్వామిపుత్తూరులోదిగి రాత్రికి అక్కడ విశ్రమించి మరునాడు నారాయణ వనం బయలుదేరారు. నారాయణవనంచేరి పురుషోత్తం నాయుడు, పాపయ్య చెట్టిని పిలిచి ఎల్లుండి మాదేశం వెళ్ళిపోతున్నాను అని చెప్పారు. రాత్రికి దాహంగా ఉన్నదంటూ 150 బిందెల చన్నీళ్ళు స్నానం చేశారు. రాత్రి12 గంటలకు ఉత్తరముఖంగా కూర్చుని కొబ్బరికాయ, హారతి కావాలన్నాడు. స్వామి మాటల కర్థం గ్రహించిన నాయుడు చెట్టికి చెబితే కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చారు. మరునాడు 12 గంటలకు వెళ్ళిపోతానని చెప్పారు. ఆఇద్దరు భక్తులు ఏడుస్తుంటే చివరి హారతి అందుకుని **శ్రావణ శుద్ధ గరుడ పంచమి శనివారం హస్తా నక్షత్రం 9-8-1902 పగలు 12 గంటలకు నాయుడుగారి మీద ఒరిగి పంచభౌతిక శరీరాన్ని వదిలాడు. ఆయన ఎంపిక చేసుకున్న స్థలంలో మద్రాసు భక్తులు అందరు సమాధి చేశారు.**

మొదటి సంవత్సరం శంకుస్థాపన జరిగి సమాధి మందిరం దశాబ్దంలో పూర్తయింది. రత్నసభాపతి పిళ్ళై 1913 దాకా అధ్యక్షులుగా ఉన్నారు. రత్నసభాపతి ముని మనుమలు, స్వామివారి చరిత్ర రచయిత భక్తవత్సలంగారి దౌహిత్రులు. పొII వి.ఎ. దేవసేనాపతి కైంకర్యసమాజాన్ని 1994 వరకు అధ్యక్షులుగాను, శ్రీ ఎం. రామచంద్రన్ గారు ప్రధాన కార్యదర్శిగా ప్రతి ఏటా స్వామి వారి ఆరాధనోత్సవాలు చేస్తున్నారు. ఆయన వద్ద దీక్ష పొందిన మాటలమ్మమడుగుస్వామి, ముంతపరదేశి, చట్టి పరదేశి, కుమార కుప్పంస్వామి, మంగమ్మ ననువారు ఆయన శిష్యులలో ముఖ్యులు. ఎంతో మంది మహనీయులు ఆయనను దర్శించుకున్నారు.

సొరకాయలస్వామి సమాధి మందిరము కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానము నారాయణవనం ఎదురుగా కుడిచేతి వైపుగా ఉన్నది. తిరుపతి బస్టాండ్ నుండి నారాయణవనంకు బస్సులు కలవు.

సొరకాయల స్వామి క్షేత్రమునకు బస్సు మార్గములు

1. తిరుపతి నుండి 40 కి.మీ. దూరంములో ఉన్నది.
2. చెన్నై నుండి 95 కి.మీ.
